
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:241 హైదరాబాద్, శుక్రవారం, 25 ఏప్రిల్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఇంగ్లీష్‌లోనూ మోదీ హెచ్చరిక..
## ప్రపంచ దేశాలకు సూటి సందేశం



ప్రధాని నరేంద్ర మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. అంతర్జాతీయ వేదికలపైనా ఇదే భాషలో భారత వైఖరిని స్పష్టం చేస్తుంటారు. కానీ, నేడు బిహార్‌లో నిర్వహించిన ఓ సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. పహల్గాం ఉగ్రదాడిని ) ప్రస్తావిస్తూ.. ఇంగ్లీష్‌లోనూ హెచ్చరించడం గమనార్హం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు తెలుస్తోంది.

'ఇండియా విల్ ఐడెంటిఫై, ట్రాక్ అండ్ పనిష్ ఎవ్రీ టెర్రరిస్ట్ అండ్ దేర్ బ్యాకర్స్' (ప్రతి ఒక్క ఉగ్రవాదిని, వారికి మద్దతుగా నిలిచేవారిని భారత్ గుర్తించి, వెంటాడి, శిక్షిస్తుంది) అంటూ ప్రధాని మోదీ ఆంగ్లంలో స్పష్టం చేశారు. "ఈ రోజు బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం. ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. ఉగ్రవాదాన్ని శిక్షించకుండా వదిలిపెట్టబోం. బాధితులకు న్యాయం చేకూరేలా అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది" అంటూ ప్రధాని మోదీ ఇంగ్లీష్‌లో పేర్కొన్నారు.

పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడ్డారు. సైనిక దుస్తుల్లో వచ్చి.. పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.



## ఉగ్రవాదంపై కఠిన చర్యలు..
## అఖిలపక్షల భేటీలో కేంద్రం హామీ

ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి )పై నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. "జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారు" అని కిరణ్ రిజిజు తెలిపారు.

పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు.

పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకైనా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చాం. – రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాం. – మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు

ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశాం. – సుదీప్ బందోపాధ్యాయ, టీఎంసీ

## హైబ్రిడ్ టెర్రరిస్టులతో.. పాకిస్తాన్ ఘాతుకం
## డిజిటల్ ఎవిడెన్స్ సేకరించిన ఎన్ ఐఏ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25,

పహల్గామ్‌లో పర్యాటకుల ఊచకోత వెనుక హైబ్రిడ్ టెర్రర్ హస్తం బయటపడింది. పాక్‌లో నక్కిన టెర్రరిస్టు గురువుల ఆదేశాలతో ఈ దాడికి పాల్పడినట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ మధ్యే పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ నుంచి ముష్కరమూకకు ఎప్పటికప్పుడు ఆదేశాలు అందుతున్నట్టు పహల్గామ్ దాడి జరిగిన ప్రదేశం నుంచి ఔఎం డిజిటెల్ ఎవిడెన్స్‌ను సంపాదించింది. కశ్మీర్ పండిట్ల ఊచకోత వెనుక కూడా హైబ్రిడ్ టెర్రరిస్టుల హస్తమే బయటపడింది. అందుకే దాడికి పాల్పడ్డ వాళ్లతో పాటు స్కెచ్ గీసిన వాళ్లను కూడా కఠినంగా శిక్షించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదన్నారు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్. హైబ్రిడ్ టెర్రరిజాన్ని కూడా ఉక్కుపాదంతో అణచివేయాలని కేంద్రం నిర్ణయించింది.కశ్మీర్ పాక్‌కి జీవనాడి అంటూనే.. 13లక్షల సైన్యం ఉన్న భారత్ తమనేం చేయలేదన్నారు. ఎన్నో త్యాగాల తర్వాత పాకిస్తాన్ ఏర్పడిందని.. దాన్ని ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసన్నారు.ఉగ్ర దాడి వెనుక కీలక సూత్రధారి లష్కరే తోయిబా టాప్ కమాండర్ సైపుల్లా కసూరి అలియాస్ ఖలీద్ ఉన్నాడని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ముసాతో పాటు రావల్‌కోటకు చెందిన మరో లష్కరే ఉగ్రవాది కోసం భద్రతా బలగాలు గాలిస్తున్నాయి. ఐదు రోజుల క్రితం ఓ సమావేశంలో.. జిహాద్ కొనసాగుతుంది.. తుపాకులు ఎక్కుపెట్టి ఉన్నాయని ప్రకటించాడు ముసా. అటు పాక్ ఆర్మీ చీఫ్.. ఇటు మునీర్ ప్రకటన చేసిన రోజుల వ్యవధిలోనే.. బైసరన్‌లో నరమేధం సృష్టించారు ఉగ్రవాదులు.పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ ప్రమేయం స్పష్టంగా బయటపడింది. అమాయక పౌరులను కాల్చి చంపింది పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులే.. అంతేకాదు వాళ్లకు ఆదేశాలు కూడా పాకిస్తాన్ నుంచే వచ్చాయి.. హైబ్రిడ్ టెర్రరిస్టులతో పాకిస్తాన్ ఈ ఘాతుకానికి పాల్పడింది. లష్కర్ స్లీపర్‌సెల్ పహల్గామ్‌లో నరమేథం సృష్టించింది. 2024లో ఆర్మీ క్యాంప్‌పై దాడి చేసిన ఉగ్రవాదుల బ్యాచే పహల్గామ్‌లో టూరిస్టులను ఊచకోత కోసింది. ఆ దాడి తరువాత సైలెంట్ గా ఉన్న ముష్కర మూక పహల్గామ్‌లో పంజా విసిరింది.వాళ్లకు టెర్రరిజం వృత్తి.. కానీ ముసుగులో మరో ఉద్యోగాలు చేస్తుంటారు. ఒకసారి అటాక్‌లో పాల్గొంటే మళ్లీ ఎప్పటికో దాడుల్లో పాల్గొంటారు. ఈ గ్యాప్‌లో సామాన్యుల్లా అమాయకుల్లా, రోజువారీ జీతగాళ్లలా బిల్డప్‌లు ఇస్తుంటారు. పహల్గావ్ ఉగ్రదాడి నిందితులు కూడా 2018లో పూంచ్ ఎటాక్ తర్వాత సైలెన్స్ అయ్యారు. –రెగ్యులర్ యాక్టివిటీస్ లేకపోవడంతో ట్రేసింగ్ కూడా సవాలే అని చెప్పుకోవాలి. ముసుగేసిన లష్కర్ ఇ తోయిబానే..టీఆర్ ఎఫ్ గా మారింది. విరుగుడుగా బలగాల ద్విముఖ వ్యూహంతో ముందుకెళ్తున్నాయి. ఇక కశ్మీర్ లోపలంతా ఏరివేత.. బోర్డర్‌లో ఉగ్రవేట కొనసాగుతోంది.హైబ్రిడ్ టెర్రర్ బ్యాచ్‌లో సభ్యులపై నిఘా వర్గాల దగ్గర కచ్చితమైన సమాచారం లేదు. టార్గెట్‌ను ఫినిష్ చేసిన తరువాత ఈ బ్యాచ్ చాలా కాలం సైలెంట్‌గా ఉంటుంది. టీవ్ సభ్యులు విడిపోయి మళ్లీ కలుస్తారు.. ఉగ్రవాద కార్యకలాపాలకు దూరంగా ఉంటారు.. తరువాత పాకిస్తాన్ నుంచి ఆదేశాలు రాగానే మళ్లీ దాడులు మొదలుపెడుతారు.పహల్గామ్‌లో ఇదే జరిగింది. పూంచ్‌లో దాడికి పాల్పడ్డ గ్రూపుకు పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్ ఆసిఫ్ లీడ్ చేశాడు. ఈ గ్యాంగ్‌కు పాకిస్తాన్‌లో ఉన్న లష్కరే డిప్యూటీ చీఫ్‌గా వ్యవహరిస్తున్న సైఫుల్లా నుంచి ఎప్పటికప్పుడు ఆదేశాలు వస్తున్నాయి. పహల్గావ్ దాడి కోసం కరాచీ, ముజఫరాబాద్‌లో వార్ రూమ్‌ను ఏర్పాటు చేశాడు సైఫుల్లా..పాకిస్తాన్ నుంచి ముష్కరమూకకు ఎప్పటికప్పుడు ఆదేశాలు అందుతున్నట్టు పహల్గామ్ దాడి జరిగిన ప్రదేశం నుంచి ఔఎం డిజిటెల్ ఎవిడెన్స్‌ను సంపాదించింది. కశ్మీర్ పండిట్ల ఊచకోత వెనుక కూడా హైబ్రిడ్ టెర్రరిస్టుల హస్తమే బయటపడింది. అందుకే దాడికి పాల్పడ్డ వాళ్లతో పాటు స్కెచ్ గీసిన వాళ్లను కూడా కఠినంగా శిక్షించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదన్నారు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్. హైబ్రిడ్ టెర్రరిజాన్ని కూడా ఉక్కుపాదంతో అణచివేయాలని కేంద్రం నిర్ణయించింది.

================

## తెలంగాణ - చత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో
## భారీ ఎన్ కౌంటర్
## ఐదు మంది మావోయిస్టుల మృతి

ములుగు తెలంగాణ చత్తీస్ ఘడ్ సరిహద్దు ఆడవుల్లో భారీ ఎదురు కాల్పులు జరిగాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర పోరు జరిగింది. ఘటనలో ఐదు మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. పోలీసులు భీమారంపాడు గ్రామస్తులు ఎవరు బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేసారు. ములుగు అటవీ ప్రాంతంలో ఒక వైపు భద్రతా బలగాలు, మరోవైపు మావోయిస్టులు భారీగా మోహరించారు. కర్రెగుట్ట అడవుల్లో భారీ ఎన్కౌంటర్ చోటు చేసుకునే అవకాశం వుందని సమాచారం . అటవీ ప్రాంతం చుట్టూ హెలికాప్టర్లతో సెర్చ్ ఆపరేషన్ జరగుతోంది. భద్రతాదళాలకు హెలికాప్టర్ల ద్వారా ఆహార పదార్థాలు అందిస్తున్నారు. కర్రగుట్ట అడవులను పోలీసులు చుట్టుముట్టారు. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ హిడ్మా కర్ర గుట్టలో ఉన్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. భద్రతా బలగాలు, పోలీసులు మావోయిస్టులను అష్టదిగ్బంధనం చేసారు. భారీ సంఖ్యలో మావోయిస్టులు కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో ఉన్నట్లు నిఘా వర్గాలకు సమాచారం. రెండు రోజులుగా కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ ఆపరేషన్ జరుగుతోంది.

## పహల్గాం ఉగ్రదాడి.. రాష్ట్రపతితో
## అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ

%దిల్లీ: పహల్గాం ఉగ్రదాడి( ఘటన నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో



26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు.

కీలక దేశాల దౌత్యవేత్తలతో భేటీ.. లపహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

## హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్: భట్టి విక్రమార్క

హైదరాబాద్: భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. రేపటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టుబడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

'ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని మంత్రి తెలిపారు.



# ఏపీ బీజేపీ చీఫ్ కోసం పోటీ..

విజయవాడ , ఏప్రిల్ 24,

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్ష పదవికి భారీ స్థాయిలో పోటీ నెలకొంది. కూటమి అధికారంలో ఉంది. కేంద్ర ప్రభుత్వంలోనూ ఏపీ ఇంపార్టెన్స్ పెరిగింది. అమరావతి, పోలవరం నిర్మాణాలకు ప్రాధాన్యత దక్కుతోంది. ఈ కారణాలతో ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి గతంలో కంటే ప్రాముఖ్యమైందిగా మారిపోయింది. అందుకే ఈసారి ఎన్నడూ లేనంతగా ఆ పదవి కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రంలో ,కేంద్రంలో తమకున్న పలుకుబడి దృష్ట్యా ఎవరికీ వారు తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు.ఇప్పటికే రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికే మరోసారి ఆ బాధ్యతలు అప్పగించే ఆలోచనలో బీజేపీ అధిష్ఠానం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. కేంద్రంలో కీలక పదవికి ఆమెను తీసుకు వెళ్లాలని భావించినా 2024 ఎన్నికల సమయంలో కీలకంగా ఆమె వ్యవహరించడం ఎన్టీఆర్ కుమార్తె అనే సెంటిమెంట్ ప్రజల్లో ఉండడం టిడిపి నేతలు, జన సైనికులు కూడా ఆమెతో గౌరవంగా ఉండడం పార్టీకి కలిసి వస్తుందని కేంద్ర స్థాయి నేతలు భావిస్తున్నారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేని పనితీరు మరోసారి కలిసి వచ్చే ఛాన్స్ ఉంది. ఇటీవలే ఆమె కుటుంబంతో నారా కుటుంబం కూడా కలిసిపోయిన పరిస్థితులు బేరీజు వేసుకుని పురందేశ్వరికే మరికొంత కాలం పార్టీ బాధ్యతలు అప్పజెప్పాలని కేంద్ర బీజేపీలోని ఒక వర్గం భావిస్తోంది.ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తుల్లో విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సత్యనారాయణ చౌదరి అలియాస్ సుజనాచౌదరి ఒకరు. 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి తర్వాత తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీలో చేరిన ఆయన అప్పటి నుంచి పార్టీకి నమ్మకంగా పని చేస్తూ వస్తున్నారు. ఆర్థికంగా సామాజికంగా బలమైన వ్యక్తి కావడంతోపాటు కేంద్ర స్థాయిలో పలుకుబడి కూడా గట్టిగానే ఉంది. 2024 ఎన్నికల్లో చాలా కీలకంగా వ్యవహరించిన ఆయనకు టిడిపి హైకమాండ్‌తో కూడా దగ్గర పరిచయాలు ఉన్నాయి. అంతేకాకుండా ఇటీవల వైసీపీలో నుంచి బయటికి వచ్చిన ఒక కీలక నేత ఆ నిర్ణయం తీసుకునేలా చక్రం తిప్పింది సుజనా చౌదరే అని త్వరలోనే ఆ వ్యక్తి బిజెపిలో చేరతారని ఏపీ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఈ ప్రచారంలో వాస్తవం ఎంత ఉన్నా సుజనా చౌదరికి బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పజెప్పినట్లయితే పార్టీని బలోపేతం చేసేలా కీలక వ్యక్తులను ప్రముఖులను పార్టీ వైపు ఆకర్షించేలా చేయగల సమర్థత సుజనా చౌదరికి ఉందని ఆయన వర్గం చెబుతూ వస్తోంది. సుజనా చౌదరి కూడా ఆ దిశగా తన ప్రయత్నాలు ముమ్మరం చేశారన్న సంకేతాలు అందుతున్నాయిబిజెపి ఈసారి రాయలసీమనేతకు రాష్ట్ర అధ్యక్ష పదవి కట్ట పెట్టాలంటే అది దక్కేది విష్ణువర్ధన్ రెడ్డికే. ఇప్పటికే ఆ దిశగా తన ప్రయత్నాలు తీవ్రతరం చేశారాయన. యువనేత కావడం ప్రత్యర్థులకు సీరియస్‌గా సమాధానం చెప్పడం పార్టీకి విధేయుడుగా ఉండడం ఇవన్నీ ఆయనకి కలిసి వచ్చే అంశాలు కాగా.. కాస్త దూకుడు స్వభావం చిక్కులు తెచ్చి పెడుతూ ఉంటుంది. కానీ ఎలాగైనా బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తన వంతు ప్రయత్నం ఆయన ముమ్మరంగా చేస్తున్నారు బీజేపీ కేంద్ర నాయకత్వం వద్ద అత్యంత పలుకుబడి గల వ్యక్తి. కేంద్ర విధానాలపైన రాష్ట్ర సమస్యలపైన లోతైన అవగాహన ఉన్న వ్యక్తి ఈయనే. 2024 ఎన్నికలకు ముందే ఏపీకి షిఫ్ట్ అయిన జీవీఎల్ నరసింహరావు కొంతకాలం పాటు వైజాగ్‌కు మాత్రమే పరిమితం అయిపోయారు. ఇప్పుడు మారిన పరిణామాల దృష్ట్యా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించాలని భావిస్తున్నారు. పైపెచ్చు మొదటి నుంచి బిజెపీతోనూ సంఘ్ పరివార్‌తోనూ లోతైన సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తిగా జివిఎల్ బిజెపి కేంద్ర నాయకత్వం దృష్టిలో గుడ్ లుక్స్‌లో ఉన్నారు. బిజెపి రాష్ట్రంలో కష్టకాలంలో ఉన్న సమయంలోనూ నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిగా మాధవ్‌కు గుర్తింపు ఉంది. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై మాట్లాడిన అనుభవం ఉంది. వివాదరహితుడు కావడంతోపాటు ఉత్తరాంధ్రకు చెందిన నాయకుడిగా ఉన్న పేరు అందరితో కలిసిపోయే మనస్తత్వం మాధవ్‌కు ప్లస్ పాయింట్స్. మంచివాడు సమర్థుడు అనే పేరు ఉన్నా మిగిలిన వారితో పోలిస్తే కేంద్ర నాయకత్వం దగ్గర రాష్ట్ర అధ్యక్షుడు పదవి కోసం ఆ స్థాయిలో లాబీయింగ్ చేయగలడా అనే దానిపై పదవి దక్కుతుందా లేదా అనేది ఆధారపడి ఉంటుంది.ప్రధానంగా ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వ్యక్తులు వీరే. వీళ్ళే కాకుండా క్షత్రియ సామాజిక వర్గం నుంచి విష్ణుకుమార్ రాజు లాంటివాళ్ళు లైన్‌లోనే ఉన్నా ఇప్పటికే ఆ సామాజిక వర్గానికి కేంద్రమంత్రి పదవి ఇచ్చారు. కాబట్టి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తారా లేదా అనేది డౌటే. ఏదైనప్పటికీ గతంలో ఎన్నడూ లేనంతగా ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం తీవ్రమైన పోటీ అయితే నెలకొని ఉంది. పైన చెప్పిన పేర్లలో ఒకరిని కేంద్ర అధినాయకత్వం గుర్తిస్తుందా లేక మరొక అనూహ్యమైన పేరును తెరపైకి తెస్తుందా అనేది చూడాలి.

## భారత్ యాక్షన్ షురూ..

కశ్మీర్ లోని పెహల్ గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కశ్మీర్ లోని పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్ర దాడి వెనుక దాయాదీ దేశం పాకిస్తాన్ హస్తం ఉందని నిర్ధారించిన భారత్? పాక్ తో సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం జరిగిన భద్రతపై కేబినెట్ కమిటీ భేటీలో కేంద్రం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ నిర్ణయంతో పాక్ తో భారత్ సంబంధాలు పూర్తిగా రద్దు అవుతాయి. పాక్ పౌరులను ఏ రకంగానూ భారత్ లోకి అనుమతించరు. అంతేకాకుండా పాక్ తో దౌత్యపరమైన సంబంధాలు కూడా పూర్తిగా నిలిచిపోనున్నాయి. భద్రతపై కేబినెట్ కమిటీ భేటీ ముగిసిన వెంటనే కేంద్రం తీసుకున్న నిర్ణయాలను భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ప్రస్తుతం భారత్ లో ఉన్న పాక్ పర్యాటకులతో పాటు ఇతరత్రా పనుల నిమిత్తం భారత్ వచ్చిన ఆ దేశ పౌరులు భారత్ ను వీడేందుకు కేవలం 48 గంటల వ్యవధిని ఇస్తున్నట్లు మిస్రీ తేల్చి చెప్పారు. అంటే.. గురు, శుక్రవారా ల్లోగా పాక్ పౌరులు భారత్ ను వీడాల్సి ఉంటుంది. ఇకపై భారత్ లోకి పాక్ పర్యాటకులను గానీ, ఇతరత్రా ఏ కారణాలతో అయినా గానీ ఆ దేశ పౌరులను అనుమతించేది లేదని కూడా తేల్చి చెప్పారు. అంతేకాకుండా భారత్ లోని పాక్ హై కమిషనర్ ను దేశం వదిలి వెళ్లిపోవాల్సింది ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. పాక్ ఇప్పటిదాకా కొనసాగుతున్న భారత సంబంధాలు పూర్తిగా స్తంభించనున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న అటారీ-వాఘా సరిహద్దును తక్షణమే మూసివేస్తున్నట్లుగా మిస్రీ వెల్లడించారు. అంతేకాకుండా ఇరు దేశాల మధ్య అమలు అవుతున్న సింధూ జలాల ఒప్పందాన్ని కూడా తక్షణమే నిలిపివేస్తున్నట్లుగా కూడా కేంద్రం నిర్ణయం తీసుకుందని ఆయన ప్రకటించారు. జమ్మూకశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి వెనుక పాకిస్తాన్ ఉందని భారత్ నిర్ధారణకు వచ్చింది. ఆదేశంపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉగ్రదాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందన్న దానికి తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. 1960లో ఒప్పందం చేసుకున్న సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇస్లామాబాద్‌లోని భారతీయ హైకమిషన్‌ను మూసివేయాలని నిర్ణయించారు, అలాగే పాకిస్తాన్ నుంచి భారత దౌత్యవేత్తలను వెనక్కి రప్పించాలని నిర్ణయించారు. భారత్‌లో ఉన్న పాకిస్తాన్ సైనిక సలహాదారులను ''పర్సోనా నాన్ గ్రాటా'' గా ప్రకటించారు, వారిని దేశం విడిచి వెళ్లమని ఆదేశించారు.పాకిస్తాన్‌తో అన్ని నయతంత్ర సంబంధాలను తెంచుకునే దిశగా పరిశీలన చేస్తున్నారు. పాక్ హైకమిషనర్‌ను ఇండియా నుంచి పంపించేయాలని నిర్ణయించారు. పెహల్ గాం ఉగ్ర దాడి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల మార్గదర్శకత్వంలోనే జరిగిందని, దాడికి పాకిస్తాన్ సైన్యాధిపతి నుంచి కూడా పూర్తిగా సహకారం అందిందన్న ఆధారాలు కూడా లభ్యమయ్యాయి. దీంతోనే ఈ దాడిని ఈజీగా తీసుకోరాదన్న నేపథ్యంలో కేంద్రం కఠిన నిర్ణయాన్ని తీసుకుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.పహల్గామ్‌లో జరిగిన దారుణ ఉగ్రదాడి వెనుక ఉన్నది తామేనంటూ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకోవడంతో, ఈ సంస్థ మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఈ దాడిలో 25 మందికి పైగా పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనతో 'టీఆర్ఎఫ్' గురించి మరోసారి చర్చ మొదలైంది. అసలు ఈ టీఆర్ఎఫ్ ఎవరు? దీని వెనుక ఎలాంటి శక్తులు పనిచేస్తున్నాయి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.2019 ఆగస్టులో కేంద్రం ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత పాక్ ప్రోత్సహంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ, పాకిస్థాన్ ఉగ్రసంస్థ లష్కరే తోయిబాకు అనుబంధంగా పనిచేస్తున్నట్టు గుర్తించారు. ఏర్పడిన తక్కువ సమయంలోనే ఈ సంస్థ కశ్మీర్ లో తన ఉనికిని చాటుకుంది. హిజ్బుల్ ముజాహిదీన్, జైషే మహ్మద్ లాంటి ఉగ్ర సంస్థల సభ్యులను టీఆర్ఎఫ్‌లో చేర్చుకుని, దాడులకు సరికొత్త వ్యూహాలను రచించింది. భారత హోంమంత్రిత్వ శాఖ 2023 జనవరిలో ఈ సంస్థను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ప్రకారం నిషేధించిందిఈ సంస్థకు షేక్ సజ్జాద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, బాసిత్ అహ్మద్ దార్ ఆపరేషనల్ చీఫ్‌గా వ్యవహరించారు. ట్రెండింగ్ సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని, ఈ సంస్థ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన హింసను రెచ్చగొడుతోంది. కాశ్మీరీ పండిట్లు, స్థానిక పోలీసులు, కార్మికులు, పర్యాటకులు, వ్యాపారస్తులు వంటి సాఫ్ట్ టార్గెట్లను ఎంచుకుని హింసకు పాల్పడుతోంది. తాజాగా పహల్గామ్‌లో జరిగిన దాడి ఈ వ్యూహానికే ఉదాహరణగా చెబుతున్నారు.2018లో ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్‌లో పెట్టడంతో, లష్కరే తోయిబా తరఫున పాక్ గూఢచార సంస్థ (ఐఎస్ఐ) ఈ టీఆర్ఎఫ్‌ను సృష్టించిందని విశ్లేషకులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా దృష్టి మరల్చేందుకే కొత్త పేరుతో పాత ఉగ్ర సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి పాక్ ఈ వ్యూహానికి తెరతీసింది. ఈ సంస్థ గతంలో గందర్‌బల్‌లో ఓ వైద్యుడితో పాటు కార్మికులు సహా ఏడుగురిని పొట్టనబెట్టుకుంది. అంతేకాకుండా 2020లో కుప్వారా సెక్టార్‌లో జరిగిన పోరులో ఐదుగురు భారత జవాన్లు వీరమరణం పొందడం కూడా ఇదే సంస్థ పనే.ప్రస్తుతం అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో ఈ సంస్థ కార్యకలాపాలపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ప్రత్యేక దృష్టి పెట్టాయి. పహల్గామ్ ఘటన తర్వాత ఈ సంస్థపై మరింత నిఘా పెంచారు. మొత్తం మీద టీఆర్ఎఫ్ సంస్థ కశ్మీర్ లో మరోసారి నెత్తుటి మరకలు చల్లేందుకు సిద్ధపడుతోందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

# పెరుగుతున్న బంగారం ధరతో... స్వర్ణకారుల అవస్థలు

రాజమండ్రి , ఏప్రిల్ 24,

బంగారం ధర లక్ష రూపాయలు దాటేసింది. పది గ్రాముల పసిడి త్వరలో లక్షా పాతికకు వెళ్తుందని అంచనా. బంగారం ధర ఆకాశాన్నంటుండటంతో మధ్యతరగతి ప్రజలు బంగారు వైపు చూసేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా బంగారు వస్తువులు చేయించుకోవడానికి గోల్డ్ స్మిత్ వర్కర్స్ దగ్గరికి రావడం మానేశారు. దీంతో ఉన్న వ్యాపారం పోయి గోల్డ్ స్మిత్ వర్కర్లు డీలాపడ్డారు. ప్రస్తుతం తమ పరిస్థితి దయనీయంగా ఉందంటున్నారు స్వర్ణకారులు.స్వర్ణకారులు సాధారణంగా బంగారం, వెండి తోపాటు ప్లాటినం వంటి లోహాలను ఉపయోగించి ఆభరణాలు, ఇతర అలంకరణ వస్తువులను డిజైన్ చేయడం, క్రాఫ్టింగ్ చేయడం, మరమ్మతు చేయడం, సవరించడం వంటి పనులను చేపడతారు. ఒక బంగారు వస్తువు తయారు చేయాలన్నా.. వస్తువు రీప్లేస్‌మెంట్ చేయాలన్న చాలా నిశిత దృష్టి అవసరం. అలాంటి స్వర్ణకారుడు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మెయిన్ రోడ్ లో 700కి పైగా బంగారు షాపులు ఉన్నాయి. ఇందులో వందలాది మంది స్వర్ణకారులు పనులు చేసుకుంటున్నారు.తాజాగా పెరిగిన బంగారం ధరలతో బంగారం కొనుగోలు చేయలేక మధ్యతరగతి వారు కూడా కనీసం షాపులకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే మమ్మలను ఆదుకోవాలని కోరుతున్నారు. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలు బంగారు ఆభరణాలు తయారు చేయడానికి తమ వద్దకు రాక పనులు లేక స్వర్ణకారులు షాపులు వెలవెలబోతున్నాయి. స్వర్ణకారుల షాపుల వద్ద పనులు లేక కొన్ని షాపులు మూసేస్తే మరికొన్ని షాపుల వద్ద ఖాళీగా పనిలేక నిరాశతో ఉన్నారు.బంగారు ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుంటే ప్రజలు మునుపటి కంటే తక్కువ బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారు. తత్ఫలితంగా, స్వర్ణకారులు ప్రతికూలంగా ప్రభావితమవుతున్నాయి అంటున్నారు. చాలా మంది చేతి వృత్తులవారి జీవితాలు ఇబ్బందుల్లో పడ్డాయని, ఎన్నో ఏళ్ల అనుభవం ఉన్న సీనియర్ స్వర్ణకారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో స్వర్ణకారులకు లోన్లు రాక.. ఇటు పనులు లేక కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని వాపోతున్నారు. బంగారం ధర పెరుగుదలతోపాటు.. పెద్ద పెద్ద లగ్జరీష్ బంగారం షాపులు వచ్చేయడంతో పనులు బాగా తగ్గిపోయిని వాపోతున్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని ఏదైనా భృతి ప్రకటించాలని కోరుతున్నారు రాజమండ్రి స్వర్ణకారులు.తూర్పుగోదావరి జిల్లాలో ఒక రాజమండ్రిలోనే వెయ్యి మందికి పైగా స్వర్ణకారులు ఈ సాంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. ఇక చుట్టుపక్కల స్వర్ణకారులైతే మరొక 3,000 నుంచి 4,000 మంది వరకు ఉంటారు. పూర్వపు ఉమ్మడి గోదావరి జిల్లాలో దాదాపు వేలాది మంది స్వర్ణకారులు పరిస్థితి ఇలాగే ఉందని అంటున్నారు. ఆభరణాల తయారీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రావడంతో ఈ వృత్తికి ప్రాధాన్యత తగ్గడం.. మరోవైపు బంగారు ఆభరణాలు రేటు అధికమవడం.. వెరసి సామాన్య స్వర్ణకారుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు.

## విడదల రజిని మరిది అరెస్టు

మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని మరిది గోపీ అరెస్టు అయ్యారు. హైదరాబాద్లో అతడిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. క్రషర్ యజమానిని బెదిరించారని గోపీపై ఆరోపణలు రావడంతో అరెస్టు చేశారు. ఈ కేసులో అతడు ఏ3గా ఉన్నారు. కాగా.. గోపీని ఏపీ తరలించనున్నట్లు సమాచారం.

## జనసేన పార్టీ మౌన దీక్ష

మంగళగిరి

పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, ఈ దుశ్చర్యలో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా జనసేన పార్టీ మౌన దీక్ష చేపట్టింది. ఇందులో భాగంగా ఈ రోజు ఉదయం నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మృతులకు నివాళులు అర్పించి మౌన దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎం.ఎస్.ఐ.డి.సి. చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ నేతలు కళ్యాణం శివ శ్రీనివాస్, మండలి రాజేష్, బేతపూడి విజయ శేఖర్, గంజి చిరంజీవి, రావి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకే షీ టీంలు.

కమాన్ పూర్ (పాలకుర్తి )

మహిళల రక్షణకే షీ టీంలు పనిచేస్తున్నాయని ఎస్సై లావణ్య అన్నారు. గురువారంరామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో పాలకుర్తి లోని వంద రోజుల పని చేసే మహిళలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు సీనియర్ మెట్ కనుకయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 28న విశాఖ మేయర్ ఎన్నిక

విశాఖపట్టణం, ఏప్రిల్ 24,

ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అధికారం కోల్పోయిన తర్వాత పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు వైసీపీని వీడుతున్న సంగతి తెలిసిందే. వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి జంప్ అవుతూ ఉండటంతో ఇప్పటికే పలు కార్పొరేషన్లను, మున్సిపాలిటీలను వైసీపీ కోల్పోయింది. తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీ వైసీపీ చేజారింది. కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నిసాపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో కదిరి మున్సిపాలిటీని కూడా వైసీపీ కోల్పోయింది. కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి 25మంది కౌన్సిలర్లు హాజరు కాగా.. ఛైర్ పర్సన్‌తో పాటు వైసీపీ 11మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. కోరం ఉండటం... హాజరైన మొత్తం 25మంది అవిశ్వాసానికి మద్దతివ్వడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో కదిరి మున్సిపల్ ఆఫీసు వద్ద పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు.మరోవైపు కదిరి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం నెగ్గటంతో టీడీపీ శ్రేణులు టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్.. ప్రజాస్వామ్యయుతంగానే అవిశ్వాసం జరిగిందన్నారు. కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్ నజీమున్నిసా అవినీతికి పాల్పడ్డారని.. కదిరిలో అభివృద్ధి లేదని ఆరోపించారు. అందుకే వైసీపీ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారన్న కందికుంట వెంకటప్రసాద్.. కదిరి అభివృద్ధి కోసమే అవిశ్వాసం పెట్టినట్లు తెలిపారు. త్వరలో అందరికీ ఆమోదకరంగా ఉండేలా మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటామని వెల్లడించారు.మరోవైపు విశాఖపట్నం మేయర్ పీఠం వైసీపీ చేజారిన సంగతి తెలిసిందే. విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఇటీవల నెగ్గింది. దీంతో హరి వెంకట కుమారిని మేయర్ పదవి నుంచి తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఈ ఆదేశాలు అమలులోకి వస్తాయని అందులో పేర్కొంది. విశాఖ మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి 2/3 వంతు సభ్యులు అనుకూలంగా ఓటు వేయటంతో తీర్మానం నెగ్గింది. 110 మంది సభ్యుల్లో 74 మంది తీర్మానానికి మద్దతుగా ఓటేశారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గగా.. విశాఖ మేయర్ పదవి నుంచి హరి వెంకట కుమారిని తొలగిస్తూ ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మరోవైపు విశాఖ మేయర్ పదవికి ఏప్రిల్ 28న ఎన్నిక నిర్వహించనున్నారు.

===================

# అలా అయితే ఎలా..తమ్ముళ్ల ఆవేదన

విజయవాడ, ఏప్రిల్ 24,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై పార్టీ నేతలతో పాటు క్యాడర్ కూడా ఒకింత అసహనంతో ఉన్నారు. కూటమి ద్వారా అధికారంలోకి వచ్చినప్పటికీ రాజ్యసభ స్థానాల విషయంలో తలవొగ్గి ఉండటం ఎందుకన్న ప్రశ్న తలెత్తుతుంది. రాజ్యసభకు టీడీపీలో తక్కువ స్థానాలు ఉన్నప్పటికీ ఖాళీ అయ్యే ప్రతి స్థానం కమలం ఖాతాలో పడిపోతే ఇక మనకు వచ్చేది ఎప్పుడంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ క్యాడర్ ఇదే రకమైన ప్రశ్నలు వేస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమి ఏర్పాటయినందున అనేక మంది తమ స్థానాలను త్యాగం చేశారు. అదేసమయంలో చాలా మంది సీనియర్లను పోటీకి దూరంగా పెట్టారు. అయితే వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పడంతో ఎక్కువ మంది రాజ్యసభ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. టీడీపీలో చాలా మంది సీనియర్ నేతలు గత ఎన్నికల్లో టిక్కెట్లు దక్కకపోయినా కూటమి విజయం కోసం పనిచేశారు. తమకు సుదీర్ఘకాలంగా ఉన్న పరిచయాలను కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రయత్నించారు. అంతే కాదు.. నియోజకవర్గంలో తమ పట్టు కోల్పోతామని తెలిసినా పార్టీ కోసం వారు కష్టపడి పనిచేశారు. అనేక మంది కొత్త వారికి, యువకులకు అవకాశం ఇవ్వడంతో సీనియర్ నేతలకు టిక్కెట్లు దొరక్కుండా పోయాయి. అయినా అసంతృప్తి లోపల ఉన్నా ఎక్కడా బయటపడకుండా క్యాడర్ కు సర్దిచెప్పి ఎన్నికల్లో విజయం కోసం పాటుపడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే తమకు నామినేటెడ్ పదవులు వస్తాయని వారు నమ్మకం పెట్టుకున్నారు. అందుకే గత ఎన్నికల్లో కష్టపడి పనిచేశారు. గతంలో వైసీపీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేసినా అందులో రెండింటిలో మాత్రమే టీడీపీ నిలబెట్టింది. రెండింటిలోనూ ఒకటి రాజీనామా చేసి వచ్చిన బీద రవిచంద్ర యాదవ్ కు తిరిగి పదవి ఇచ్చింది. అలాగే మరో రాజ్యసభ పదవి యువకుడైన సానా సతీష్ కు ఇచ్చారు. దీంతో నాడు కూడా సీనియర్ నేతలు పెట్టుకున్న ఆశలు అడియాసలు అయ్యాయి. పార్టీ అధికారంలో లేనప్పుడు తాము కష్టించి పనిచేసినా తమ కష్టాన్ని పార్టీ నాయకత్వం గుర్తించలేదన్న అసహనం కొందరు వ్యక్తంచేశారు. పెద్దల సభలో పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన సమయంలో ఇలా ఒత్తిడులకు తలొగ్గి బీజేపీకి అన్నిస్థానాలను కట్టబెట్టడమేంటన్న ప్రశ్న తలెత్తుతుంది. కేవలం అమరావతి, పోలవరం నిర్మాణం కోసం పదవులను పణంగా పెట్టడం ఎంత వరకూ సబబని కొందరు సూటిగానే ప్రశ్నిస్తున్నారు. బీజేపీకి ఏపీలో ఉన్న బలం తక్కువేనని తెలిసినా అది అడిగిన వెంటనే ఒప్పుకుని సొంత పార్టీ నేతలను రాజకీయంగా దూరం పెట్టేందుకు పార్టీ అగ్రనాయకత్వం చేస్తున్న పనిని పలువురు తప్పుపడుతున్నారు. ఏపీనుంచి కాకుండా తమిళనాడుకు చెందినవారికి రాజ్యసభ పదవి ఇస్తే ఏ రకమైన సంకేతాలు వెళతాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మన అవసరం వాళ్లకు ఉందని, దానిని ఆలోచించి పదవుల విషయంలో త్యాగరాజులు కావద్దన్నసూచనలు వెలువడుతున్నాయి.

# జాబ్ మేళాలో 16 మంది ఎంపిక

కమాన్ పూర్

కమాన్ పూర్ ( గుండారం) ప్రభుత్వ జూనియర్ కళ శాల లో ఎం ఎస్ ఎన్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళా లో 16మంది విద్యార్థులు ఉద్యోగాని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కాశి మల్ల సుధాకర్ తెలిపారు. ఇందులో కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు 6 రౌండ్లలో పలు అంశాలపై పరిజ్ఞానాన్ని పరీక్షించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉద్యోగానికి ఎంపిక చేశారు. ఎంపికపై వారికి నెలకు రూ.15వేల వేతనం తో పాటు వసతి (టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సర్వీసెస్)లో డిగ్రీ చదివే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ తెలిపారు. విద్యార్థులు లెర్నింగ్ అండ్ ఎర్నింగ్ పద్ధతిలో చదువుతూ తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా నిలువాలని జాబ్ మేళా నిర్వహించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ కళాశాల నుంచి ప్రముఖ ఫార్మా కంపెనీ లో ఉద్యోగాలు సాధించడం విశేషమని చెప్పారు. గుండారం కళాశాలలో ప్రవేశాలు తీసుకున్న విద్యార్థులకు ఉత్తమ భోధనతో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కంపెనీ ప్రతినిధి సుబ్రహ్మణ్యం తో కలిసి విద్యార్థులకు ఉద్యోగ ఆఫర్ లెటర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాలిగం రమేష్, తిక్క రమేష్, సంజీవ్, బాబురావు, వంశీ రూప, వసిమా, తదితరులు పాల్గొన్నారు.

# పాలన లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగం పై వర్క్ షాప్

అమరావతి

'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్షాప్ నిర్వహించారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు వర్క్షాప్కు హాజరై, ప్రారంభోపన్యాసం చేసారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేసారు. వర్క్షాప్కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు. వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్తో సహా పలువురు నిపుణులు పాల్గొన్నారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరిగింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుమహిళల రక్షణకే షీ టీంలు.

కమాన్ పూర్ (పాలకుర్తి ) ప్రజా క్రాంతి ఏప్రిల్ 24. మహిళల రక్షణకే షీ టీంలు పనిచేస్తున్నాయని ఎస్సై లావణ్య అన్నారు. గురువారం

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో పాలకుర్తి లోని వంద రోజుల పని చేసే మహిళలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు సీనియర్ మెట్ కనుకయ్య మరియు మహిళలు పాల్గొన్నారు. సరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలన చేసారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించారు.

# మున్సిపల్ ప్రజాధనాన్ని వృధా చేయకండి. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ

అమలాపురం

పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలు చేసే ప్రయత్నంలో ఉన్న సందర్భంలో అమలాపురం పురపాలక సంఘ నిధులతో ప్రస్తుత రోడ్డు ప్రక్కన ఉన్న డ్రైనేజీ నిర్మాణ పనులను తక్షణమే ఆపాలని.. ప్రజాధనం వృధా కాకుండా చూడాలనీ.. పట్టణంలో కబ్జాలకు గురైన ఏడు చెరువుల వద్ద నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు కోరారు.

# నాటకాల రాయుడికి చెక్...

శ్రీకాకుళం, ఏప్రిల్ 24

వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను ఆ పార్టీ నాయకత్వం సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ నాయకత్వం దువ్వాడ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తున్నట్లు వైసీపీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర కార్యాలయం నుంచి ఈ ఉత్తర్వులు రావడంతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని అర్థమవుతుంది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడినట్లు దువ్వాడపై వరసగా ఫిర్యాదులు రావడంతోనే శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసినట్లు ప్రకటనలో తెలిపింది. అయితే ఇది ఒక నాటకంగా ప్రత్యర్థి పార్టీలు చెబుతున్నాయి. ఎప్పుడో తీసుకోవాల్సిన నిర్ణయం ఇప్పుడు తీసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా ఎమ్మెల్సీ పదవి నుంచి కూడా దువ్వాడను తప్పిస్తేనే జనం నమ్ముతారంటున్నారు.. గతంలోనూ ఎమ్మెల్సీ అనంతబాబు విషయంలోనూ ఇదే జరిగిందన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఘటనలో నాడు అనంతబాబు జైలుకు వెళ్లారు. నిందితుడిగా చేర్చిన పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దళిత వ్యక్తిని చంపడమే కాకుండా తన కారులోనే పార్శిల్ చేసి ఇంటికి తీసుకు వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన వైనం అప్పట్లోనే సంచలనం కలిగించింది. అయితే అనంతబాబుపై పార్టీ పరంగా చర్యలు తీసుకున్న వైసీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ పదవి నుంచి మాత్రం వేటు వేయలేకపోయింది. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పనిచేయకపోవడంతో ఆ ఘటన పార్టీ ఓటమికి ఒక కారణంగా మారిందనే చెప్పాలి.ఇక దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం కొత్తగా జరగట్లేదు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న తంతు ఇది. దాదాపు ఏడాది కాలం నుంచి ఈ డ్రామా నడుస్తుంది.దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి, ఇద్దరు కుమార్తెలు ఆయన ఇంటివద్ద ఆందోళనకు దిగారు. .దువ్వాడ శ్రీనివాస్ తో వాణి వివాహమయింది. వారికి ఇద్దరు కుమార్తెలున్నారు. అయితే గత కొంత కాలం నుంచి ఇద్దరూ విడిపోయి ఉంటున్నారు. దువ్వాడ శ్రీనివాస్ గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అంతకు ముందు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేశారు. ఓటమి పాలు కావడంతో ఆయనకు వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తర్వాత 2024 ఎన్నికల్లో టెక్కలి సీటును కూడా దువ్వాడ శ్రీనివాస్ కే జగన్ కేటాయించారు. దీంతో పాటు మాధురి అనే మహిళతో బయట చక్కర్లు కొడుతున్నారు. అయినా సరే ఇప్పటి వరకూ పార్టీ చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీలో రచ్చ మొదలయింది. ఇది టెక్కలిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రచ్చ అయింది. పార్టీకి కూడా తలనొప్పిగా మారింది. ఒక ఎమ్మెల్సీగా ఉండి భార్యకు విడాకులు ఇవ్వకుండా దువ్వాడ శ్రీనివాస్ మరో మహిళతో సహజీవనం చేస్తున్నారని ఆయన భార్య వాణి ఆరోపిస్తున్నారు. ఆమె ట్రాప్ లో పడి తమను పూర్తిగా వదిలేశారంటున్నారు. గత కొంతకాలంగా దువ్వాడ శ్రీనివాస్, మాధురి కలసి టూర్లు చేస్తున్నారు. అయినా పార్టీ పట్టించుకోలేదు. తిరుమలలోనూ ఫొటో షూట్ వివాదంగా మారింది. అయినా చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు తాజాగా ఆయనపై సస్పెన్షన్ వేట వేయడం డ్రామాగానే చూడాల్సివస్తుందని, పార్టీకి ఉత్తరాంధ్రలో జరుగుతున్న డ్యామేజీని కాపాడుకోవడానికే ఇప్పుడు సస్పెన్షన్ వేటు వేశారంటూ కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. అందులో నిజం కూడా ఉంది కదా?

# ఏపీలో మండుతున్న సూరీడు

కర్నూలు, ఏప్రిల్ 24, (

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణం నిప్పుల కుంపటిని తలపిస్తోంది. ఈ సీజన్‌లో ఎన్నడూ లేని స్థాయిలో నంద్యాల జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం నంద్యాల జిల్లా గోనవరంలో 44 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధికమని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.వైఎస్సార్ జిల్లాలో 28, నంద్యాల 22, ప్రకాశం జిల్లాలో 17, పల్నాడు 14, కర్నూలు జిల్లాలోని పదిచోట్ల 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 135 ప్రాంతాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్‌లోని 30 మండలాల్లో తీవ్రవడగాలులు, 29 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉండటం, ఎండవేడిమి నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు.ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు పైగా నమోదవుతున్న నేపథ్యంలో వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ పనుల కోసం బయట తిరిగే వారు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర వడగాలుల నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. నిమ్మరసం, పండ్లరసాలు, మజ్జిగ, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ వంటివి తీసుకోవాలని చెప్తున్నారు. వేసవి సీజన్‌లో దొరికే పుచ్చకాయ, కర్బూజా వంటి పండ్లతో పాటుగా కీరదోస, బత్తాయి, ద్రాక్ష, పైనాపిల్ ఎక్కువగా తీసుకోవాలని చెప్తున్నారు. వీటిలో నీటిశాతం అధికంగా ఉంటుందని.. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా కాపాడతాయని వివరిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లడం మంచిది కాదని.. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు.

వడదెబ్బ ఎవరికి తగులుతుందంటే..

ఎండాకాలంలో వడదెబ్బ ఫలానా వయసు వారికే తగులుతుందని చెప్పడానికి వీలులేదు.ఎవరికైనా తగలవచ్చు. అయితే శిశువులు, చిన్నపిల్లలు, గర్భిణులతో పాటుగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. సెలవుల సీజన్ కావటంతో శుభకార్యాలు, విహార యాత్రలకు ఎక్కువగా వెళ్తుంటారని, ఈ సమయాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని.. వేపుళ్లు, జంక్‌ఫుడ్, మద్యం, మాంసాహారం తక్కువగా తీసుకుంటే మంచిదంటున్నారు. తీవ్రమైన తలనొప్పి, వికారం, వాంతులు, రక్తపోటులో తగ్గుదల వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# ఒంగోలులో బైక్ ట్రాక్టర్

ఒంగోలు, ఏప్రిల్ 24,

మనిషి తలుచుకుంటే సాధ్యం కానిది ఏది లేదంటారు. మానవ మెదడే అతి పెద్ద అద్భుతం.. మరి దానికి కాస్త పదును పెడితే.. అది సృష్టించే విజయాలు ఎన్నో. చరిత్ర సృష్టించాలంటే.. పెద్ద పెద్ద కాలేజీల్లో.. గొప్ప గొప్ప చదువులు చదవాల్సిన అవసరం లేదు. కాస్త బుర్రకు పదును పెడితే.. ఎన్నో అద్భుతాలు చేయవచ్చు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే బైక్ మెకానిక్ కూడా ఇలానే ఆలోచించి.. అద్భుతం చేశాడు. చిన్న ఆలోచనతో లక్షల రూపాయల ఖర్చు చేయాల్సిన అవసరాన్ని అధిగమించాడు. ఒకప్పుడు వ్యవసాయం చేయాలంటే ఎడ్లు కచ్చితంగా ఉండాల్సిందే. ఇప్పుడైతే ట్రాక్టర్ తప్పనిసరి అయ్యింది. మరి చిన్న, సన్నకారు రైతులు లక్షల రూపాయలు ఖర్చు చేసి ట్రాక్టర్ కొనాలంటే కష్టం. ఆ సమస్యను సదరు రైతు మెకానిక్ పరిష్కరించాడు.ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, ఎడ్లూరిపాడుకు చెందిన హజ్రత్ వలి అనే బైక్ మెకానిక్ కాస్త వినూత్నంగా ఆలోచించి.. ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్‌గా పనిచేసేలా మార్చి.. రైతులకు మేలు చేశాడు. వలి కనిపెట్టిన ఈ పరికరం ద్వారా.. రైతులు వ్యవసాయ పనులు చక్కబెట్టుకోవచ్చు. దీని తయారికి గాను వలికి అవసరమైన మొత్తం కేవలం 20 వేల రూపాయలు మాత్రమే.బైక్‌ను ట్రాక్టర్‌గా మార్చాలని భావించిన వలి.. ముందుగా తన ద్విచక్ర వాహనం టైర్లను తొలగించి.. వాటి స్థానంలో బురదలో దిగబడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా తయారుచేసిన బలమైన బటన్ చక్రాలను అమర్చాడు. దాని సామర్థ్యానికి అనుగుణంగా నాగలి, స్ప్రేయర్, విత్తనాలు వేసే పరికరంతో పాటుగా ట్రాలీని కూడా ఏర్పాటు చేశాడు. తమ అవసరానికి తగ్గట్టు రైతులు ఈ పరికరాలను సులభంగా అమర్చుకునేలా లాకింగ్ సిస్టమ్‌ని కూడా అభివృద్ధి చేశాడు.. దీని కోసం రూ. 20,000 ఖర్చు చేశానని వలి చెప్పుకొచ్చాడు. ఎవరైనా పాత బైక్ తీసుకువస్తే, వారి అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తానని చెబుతున్నాడు వలి. సాధారణ బైక్ మెకానిక్ సాధించిన ఈ విజయం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తుంది. రైతులకు ఎంతో మేలు చేశావని ప్రతి ఒక్కరు అతడిని ప్రశంసిస్తున్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర.**

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి

రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు సూచించారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంతో పాటు రవినగర్(జంగుపల్లి), గొల్లపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అదేవిధంగా, గత ప్రభుత్వంలో దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని.. ఇలాంటి అనేక హామీలను ఇచ్చి పదేళ్లు ప్రజలను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఇంతకీ ఇరవై ఐదేళ్ల ఉత్సవాలు టీఆర్ఎస్ పార్టీకా? తెలంగాణ పదాన్ని తీసేసిన బీఆర్ఎస్ పార్టీకా? అని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.బి

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర

మెట్ పల్లి (

జగిత్యాల జిల్లా, మెట్ పల్లి మండలంలో బండలింగాపూర్, రాజేశ్వర్రావుపేట, చెర్ల కొండాపూర్ గ్రామం లలో గురువారం జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ లో భాగంగా రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగం ఒక గొప్ప పవిత్ర గ్రంథమని, రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుని యొక్క బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరిమహేందర్ రెడ్డి, గండి హనుమాన్ చైర్మన్ ఏనుగు రామానుజన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు జంగ స్వామి, గుడూరు తిరుపతి, ఏ భూమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు జంగిట్ రాజేందర్ ,యూత్ జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల రాహుల్ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి విజయ్ , రాజు , మనోజ్, మల్లయ్య, విశ్వతేజ్ , సత్తయ్య, తుకారం , చిన్నారెడ్డి, మారు ప్రతాప్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయ మిల్క్ యూనిట్ లో మానవహారం

విజయవాడ

పహల్గం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ విజయవాడ లోని కృష్ణ మిల్క్ యూనియన్ (విజయ) మిల్క్ ఫ్యాక్టరీలో మానవహారం ఏర్పాటు చేసారు. ఈ మానవహారంలో పాల్గొని ఉగ్రవాదులు దాడిని ఎంపీ కేశినేని శివనాథ్ ఖండించారు.ఎంపి మాట్ఆడుతూ పహల్గం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఈ దాడి పాకిస్తాన్ ఆధ్వర్యంలోనే జరిగింది. ఉగ్రవాదులు దాడుల్లో గాయపడిన వారికి సానుభూతి తెలియజేయడంతోపాటు మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. ఇలాంటి అమానుషమైన దాడులకు పాల్పడిన వారిని ప్రేరేపించిన వారిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుంది. దేశ ప్రజలందరూ ఐక్యమత్యంగా ఒకటై ఉంటున్న సమయంలో విభేదాలు సృష్టించటానికి ఉగ్రవాదమూకలు ఈ దాడికి పాల్పడ్డారు. దేశ ప్రజల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న అరాచక శక్తుల్ని కఠినంగా శిక్షించాలని దేశ ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు.దేశాభివృద్ధిని చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఆధ్వర్యంలో ఉగ్రవాదులు ఈ ఉన్మాద చర్యకు పాల్పడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి పతావుల్లా, రాష్ట్ర తెలుగు మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు ఆషా, రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వర్ బాబు పాల్గొన్నారు.

# వైసీపికి కొత్త వ్యూహకర్త..రుషిరాజ్ సింగ్

విజయవాడ, ఏప్రిల్ 24,

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టారు. పార్టీ ఓటమిపాలై ఏడాది కావస్తున్న తరుణంలో పార్టీ ప్రక్షాళనకు దిగారు. ముందుగా పార్టీలో సమూల మార్పులు తీసుకురావాలని భావించారు. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. గత ఎన్నికల్లో అంతులేని ధీమాతో బరిలో దిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఏపీ ప్రజలు చావు దెబ్బ కొట్టారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలోకి దిగిన ఆ పార్టీకి ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురయింది. అయితే ఇప్పుడిప్పుడే తప్పిదాలను గమనించిన జగన్మోహన్ రెడ్డి దిద్దుబాటు చర్యలకు దిగుతున్నారు. పోయిన చోట వెతుక్కునే పనిలో పడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా 30 మంది సీనియర్ నేతలతో కూడిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీనిప్రకటించారు. సభ్యత్వ నమోదు చేపట్టనున్నారు. ఇంకోవైపు కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించే ఆలోచన చేస్తున్నారు. కార్యకర్తల పేరుతో సొంత నిధులతో ఈ బీమా సౌకర్యం కల్పించే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో దీనిపైనే ప్రధానంగా చర్చ నడిచింది. వీలైనంతవరకు నియోజకవర్గ ఇన్చార్జిలను మార్చుతూ జిల్లాల పర్యటనకు దిగాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. అయితే గత ఐదేళ్లలో వైఫల్యాలను గుర్తుచేసుకొని మరి ప్రజల్లోకి వెళ్లాలని ఒక అంచనాకు వచ్చారు.అయితే 2024 ఎన్నికల్లో సోషల్ ఇంజనీరింగ్ కు నమ్ముకున్న జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. ముఖ్యంగా ఐపాక్ టీం ఇచ్చిన నివేదికలను ఆధారంగా చేసుకుని పార్టీలో చేర్పులు మార్పులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 80 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చి చేతులు కాల్చుకున్నారు. అందుకే వారిని తిరిగి యథా స్థానాల్లో నియమించాలని చూస్తున్నారు. ఇప్పటికే చాలామందిని మార్చారు కూడా. అయితే ఉమ్మడి 13 జిల్లాల్లో.. ఎక్కడెక్కడ మార్పులు చేయాలి? ఎవరిని నియమించాలి? ఏ సామాజిక వర్గాన్ని పరిగణలోకి తీసుకోవాలి అన్నదానిపై వ్యూహకర్తలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్తగా సేవలు అందించారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన జగన్మోహన్ రెడ్డికి దూరమయ్యారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా పనిచేశారు. సలహాలతో పాటు సూచనలు అందించారు. అయితే ప్రశాంత్ కిషోర్ మరోసారి జగన్మోహన్ రెడ్డికి పనిచేసే పరిస్థితి లేదు. అలాగని జగన్మోహన్ రెడ్డి సైతం ప్రశాంత్ కిషోర్ ను పిలిచే పరిస్థితి కూడా కనిపించడం లేదు. ఈ తరుణంలో రుషిరాజ్ సింగ్ మరోసారి జగన్మోహన్ రెడ్డి కోసం రంగంలోకి దిగారు. గత కొద్ది రోజులుగా బెంగళూరులోని యలహంక ప్యాలెస్ లో రుషిరాజ్ సింగ్ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న చాలామంది వ్యూహకర్తలతో జగన్మోహన్ రెడ్డి సమావేశం అయ్యారని.. వారి సలహాలు సైతం తీసుకున్నారని ప్రచారం జరుగుతోంది. త్వరలో జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనకు వెళుతున్న తరుణంలో ఈ సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఒక్కో మార్కుతో లక్షా 85 వేల మంది ఫెయిల్

హైదరాబాద్, ఏప్రిల్ 24,

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఒక్క మార్కు తేడా అనేకమంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపింది. బోర్డు వర్గాల ప్రకారం, దాదాపు 1.85 లక్షల మంది విద్యార్థులు ఒక్క మార్కు తేడాతో ఉత్తీర్ణత సాధించలేకపోయారు. ఇది విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆవేదనను కలిగించింది. ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణత శాతం 71.37గా నమోదైంది. ఇందులో బలమైన ప్రదర్శన కనబర్చిన గురుకుల విద్యా సంస్థలు 83.17 శాతం ఉత్తీర్ణతతో ముందున్నాయి. అంతేకాకుండా, కొన్ని కళాశాలల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులు మెరిశారు. బైపీసీ స్ట్రీమ్‌లో ఓ విద్యార్థిని 997 మార్కులతో టాప్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఎంపీసీలో నలుగురు విద్యార్థులు 996 మార్కులు సాధించారు. దేవరకొండ గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివిన విద్యార్థిని కూడా బైపీసీలో 996 మార్కులు సాధించడం విశేషం.ఇదిలా ఉంటే..1.85 లక్షల మంది ఫెయిల్ కావడంపై విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు చెప్పినట్లు, గ్రేస్ మార్కులు, రీ?వెల్యూయేషన్ విధానాలపై స్పష్టత అవసరం. అలాగే, విద్యార్థుల మెరుగైన మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని, మరింత హృదయపూర్వక పరీక్షా విధానం అవసరమని సూచిస్తున్నారు. రీవాల్యువేషన్, రీకౌంటింగ్‌లో ఇందులో చాలా మంది పాస్ అయ్యే అవకాశం ఉంది.ఇక మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ మే మొదటి వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇందులో ఫెయిల్ అయిన విద్యార్థులు ఫాస్ అయ్యే అవకాశం ఉంది.

# ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: , రైతులుభూ భారతి చట్టం పై రైతులకు పలు అంశాల పై అవగాహన కల్పించిన అధికారులు.భూముల సమస్యల పరిష్కారానికి రైతుల సందేహాలు నివృతి చేసిన అధికారులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ

మీ భూములకు సంబంధించి ఈ ప్రభుత్వంలో రక్షణగా ఎలాంటి వివాదాలకు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహిస్తుందిభూమి అంటే అదొక గౌరవం గతంలో భూముల వివరాలు గ్రామాల వారిగా ఉండేవి హద్దులతో సహా చెప్పే పెద్దనుషులు ఉండేవారు.. అప్పట్లో మాటకు అంత విలువ ఉండేది.సాదా కాగితాల మీద రాసుకొని అదే పత్రంగా ఉండేది తరువాత రిజిస్ట్రేషన్ ల ద్వారా జరిగింది.భూముల విలువ పెరిగిన తర్వాత ఒక్కో భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకోవడం అన్నదమ్ముల పంచాయితీ భూముల మధ్య వివాదం గా మారింది.ధరణి వచ్చిన తరువాత భూముల పంచాయితీ పెరిగింది.భూ భారతి చట్టం ద్వారా భూమి ఎవరిదో సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తెచ్చాం. భూమి అమ్ముకోవాలన్న కొనాలన్నా పూర్తిగా వివరాలు ఉంటాయి.వారసత్వ భూముల్లో కూడా పంచాయతి ఉంది న్యాయబద్దంగా విచారణ జరిగిన తర్వాత భూమి సమస్యలు పరిష్కారం అవుతాయి.కోర్టుల వరకు పోవాల్సిన అవసరం లేదు. ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ ల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుంది.ధరణి ద్వారా 30-40 లక్షల సమస్యల పై అప్లికేషన్లు వచ్చాయి.

భూ భారతి ద్వారానే ప్రతి భూమికి సమస్య పరిష్కారం అవుతుంది.ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసిన కలెక్టర్ దృష్టికి తీసుకురండి. ఎవరు కబ్జా రాజకీయాలకు అతీతంగా వాటిని కాపాడుతాం

వాటిని అభివృద్ధి కొరకు వాడతాం.ఎక్కడైనా పేదలకు భూములు దానం చేసి ఉండి. దానం చేసిన వారు మళ్ళీ గుంజుకున్న అన్నిటికీ రికార్డులు ఉంటాయి.భవిష్యత్ లో భూ పంచాయితీ లు ఉండవు.ప్రభుత్వం అనేక రకాలుగా ఆలోచన చేసి భూ భారతి తీసుకొచ్చింది.మీకు ఏ సమస్య ఉన్న అప్లికేషన్ పెట్టుకోండి.జూన్ 2 నుండి క్షేత్ర స్థాయిలో అమలు అవుతుంది.మీ సమస్య ఏమున్నా అధికారుల దృష్టికి తీసుకురండి. సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకుంటారు.భవిషత్ లో సమస్యలు ఉండవు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పిఏసీ చైర్మన్ శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

ములుగు ప్రతినిధి :ఈ నెల 27న జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట చలో వరంగల్ బి.ఆర్.ఎస్ పార్టీ 25 వ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ ఆవిష్కరించారు.అనంతరం ఏటూరునాగారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో పాలకులంతా తెలంగాణను అన్ని రంగాల్లో అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరు కోలేక తనకున్న అన్ని పదవులకు రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 27.04.2001 తేదీన ఏర్పాటు చేసిన పార్టీయే బి ఆర్ ఎస్ పార్టీ అన్నారు. 14 సంవత్సరాల పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 10 సంవత్సరాల తెలంగాణ సుభిక్ష పాలన చేసిన నాయకుడు, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఈనెల 27 న ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వరంగల్ లో జరిగే 25 సంవత్సరాల రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు సబండ వర్గాల ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

# 11 పాకిస్తాన్ లో ట్రైనింగ్...

# టెక్నాలజీకి దూరం...

## ఉగ్రవాదుల ప్లానింగ్

శ్రీనగర్, ఏప్రిల్ 24,

మొత్తం ఏడుగురు ఉగ్రవాదులు పహల్గాం దాడికి పాల్పడినట్లు తెలుస్తుంది. దాడి చేసిన వారిలో ఇద్దరు స్థానిక ఉగ్రవాదులు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. విదేశీ ఉగ్రవాదులు మాట్లాడిన ఉర్దూ పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలకు చెందింది. వారితో ఇద్దరు స్థానిక ఉగ్రవాదులు ఉన్నట్లు అనుమానిస్తున్నట్లు భద్రతా సంస్థకు చెందిన ఓ అధికారి తెలిపారు. అధికారులు బుధవారం ముగ్గురు ఉగ్రవాదుల స్కెచ్‌లను విడుదల చేశారు. వారి గురించిన సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున రివార్డు కూడా ప్రకటించారు. నిందితుల్లో గతేడాది ఎంఈ కాన్వాయ్‌పై జరిగిన దాడిలోనూ ఓ అనుమానితుడి హస్తం ఉన్నట్లు ఉన్నత వర్గాలు భావిస్తున్నాయి. మిగతా ఇద్దరు కుల్గాంలోని బిజ్‌బెహారా, థోకెర్‌పోరాకు చెందినవారని భావిస్తున్నారు.వీరు 2017లో పాకిస్తాన్‌కు వెళ్లి గత ఏడాదే తిరిగి జమ్మూకి వచ్చారు. వారు పాకిస్తాన్‌లో శిక్షణ పొందారని సమాచారం. ఆ ఇద్దరు ఉగ్రసంస్థ జైష్-ఎ-మొహమ్మద్‌తో సంబంధం కలిగి ఉన్నారు. ఈ దాడి అమలు చేయడానికి లష్కరే-ఎ-తోయిబా, జైష్‌తో పొత్తు పెట్టుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు కేంద్ర నిఘా సంస్థ వెల్లడించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా అనేక ఉగ్రవాద దాడుల్లో భాగస్వామిగా ఉన్న లష్కరే అగ్ర కమాండర్ సైఫుల్లా కసూరి అలియాస్ సైఫుల్లా ఖలీద్ ప్రమేయంపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. అతను 26/11 ముంబై దాడుల సూత్రధారి హాఫీజ్ సయీద్‌కు సన్నిహితుడు. దాడి అనంతరం ఉగ్రవాదులంతా పిర్ పంజాల్ శ్రేణిలోని ఎత్తైన ప్రాంతాలకు పారిపోయారు. సైన్యం, కేంద్ర పారామిలిటరీ దళాలతోపాటు జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు.దాడి చేసిన వారు బాడీ కెమెరాలను చిత్రీకరించి ఉంటారని పోలీసులు తిలిపారు. గత మూడేళ్లలో జమ్మూలో జరిగిన అన్ని దాడుల్లోనూ బాడీ, గన్-మౌంటెడ్ కెమెరాల ద్వారా వీడియోలను చిత్రీకరించారు. ఈ వీడియోలను ప్రచార ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఫుటేజీని ఉపయోగించి ఒఖ ప్రచార సామగ్రిని విడుదల చేస్తున్నారు. దాడి చేసిన వ్యక్తులు కాశ్మీర్‌లోకి ఎలా ప్రవేశించారో, వారు ఎంతకాలంగా లోయలో ఉంటున్నారో ఇప్పటికీ తెలియరాలేదు. సరిహద్దుల్లో ఉన్న దుర్భర పరిస్థితులను ఆధారంగా చేసుకుని ముష్కరులు దేశంలోకి ప్రవేశించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. కానీ ఇందుకు సంబంధించి ఖచ్చిత ఆధారలు లభించలేదు. ఏజెన్సీలు వివరాలను ధృవీకరించేపనిలో పడ్డాయి. బుధవారం ఘటనా స్థలానికి ఔఎం అధికారుల బృందం చేరుకుంది. దర్యాప్తును స్థానిక పోలీసుల నుంచి ఏజెన్సీ స్వీకరించే అవకాశం ఉంది. స్థానిక పోలీసులు సహాయం అందించాలని, సాక్షులందరి వాంగ్మూలాలను పరిశీలించాలని ఓ అధికారి తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దాడి జరిగిన బైసారన్ మైదానాన్ని సందర్శించారు. శ్రీనగర్‌లో పోలీసులు, ఇంటెలిజెన్స్ బ్యూరో, సైన్యంలోని ఉన్నతాధికారులతో భద్రతా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. దాడి బాధితులను కూడా ఆయన కలిశారు. బాధితుల్లో ఎక్కువ మందిని తల, ఛాతీపై కాల్పులు జరిపారు. 12 మంది బాధితుల తలలకు బుల్లెట్ గాయాలున్నాయి. వీటిని 'కోల్డ్ బ్లడెడ్ హత్యలు' అని అంటారని ఓ అధికారి తెలిపారు. అడవి నుంచి వచ్చి.. మారణహోమం ముగిసిన తర్వాత తిరిగి అడవిలోకి వెళ్లారు. దాడి సమీపంలో నంబర్ ప్లేట్ లేని బైక్ కనిపించింది. కానీ ఉగ్రవాదులు పారిపోయే సమయంలో దీనిని ఉపయోగించలేదని దర్యాప్తు అధికారులు తెలిపారు.దాడి జరిగిన ప్రాంతంలో పర్యాటకుల సౌకర్యం కోసం టెంట్లు, ప్లాస్టిక్ కుర్చీలు ఉంటాయి. కొంతమంది స్థానిక విక్రేతలు తిను బండారాలు అమ్ముతుంటారు. ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యంలేనందున పర్యాటకులు కాలనడకన లేదంటే గుర్రంపై పహల్గామ్ మార్కెట్ నుంచి 5-6 కి.మీ దూరం ప్రయాణిస్తుంటారు. ఇక్కడికి నిత్యం వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. ఇది హపట్నార్‌ను మరోవైపు చందన్‌వారీకి అనుసంధానించే దట్టమైన అటవీ ప్రాంతం కూడా. ఈ అడవులనే ఉగ్రవాదులు ఆసరాగా చేసుకుని దాడికి తెగబడ్డారు. ఇలాంటి రద్దీ టూరిస్ట్ ప్లేస్‌లో భద్రతా చర్యలు ఎందుకు చేపట్టలేదనే విమర్శలు వస్తున్నాయి. నిజానికి, ఉగ్రవాదుల కదలికలు పసిగట్టడం అంత తేలికకాదు. ఈ ఉగ్రవాదులు చిన్న చిన్న సమూహాలుగా పనిచేస్తుంటారు. మైనస్ 10 డిగ్రీల సెల్సియస్ వద్ద కూడా అడవుల నుంచి వారు బయటకు రారు. ఎటువంటి గాడ్జెట్‌లను ఉపయోగించరు. అందుకే సాంకేతిక ద్వారా నిఘాను సేకరించే అవకాశం లేదు.అంతేకాకుండా వారు స్థిరంగా ఓ చోట ఉండరు. తమ స్థావరాలను ఎప్పటికప్పుడు మారుస్తూనే ఉంటారు. ఉదాహరణకు.. సోనార్గ్ శిఖరాలపై ఉగ్రవాదుల గుంపు ఉన్నట్లు సమాచారం అందితే అధికారులు స్పందించేలోపు ఉగ్రమూక వేరే ప్రాంతానికి తరలివెళ్లిపోతారు. ఇదంతా చేసేందుకు వారికి అడవులే ఆధారం. దాడి చేసిన వారు ఇటీవలే చొరబడినట్లు కనిపిస్తోందని మరో పోలీసు అధికారి తెలిపారు. బైసారన్ పర్వతాలు, దట్టమైన అడవులు ఉగ్రవాదులకు సహజ ఆశ్రయం కల్పిస్తుందని అన్నారు. అడవుల గుండా కోకర్నాగ్, కిష్త్వార్ వైపు గానీ లేదంటే బాలతాల్, సోనామార్గ్ వైపుగానీ వెళ్లే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాల స్థలాకృతి చూస్తే.. కిష్త్వార్ పర్వతాలు, దట్టమైన అడవుల ద్వారా జమ్మూలోని కథువాకు అనుసంధానించబడిన దోడా వరకు ఉన్నాయి. ఇటీవల కాలంలో కథువా ద్వారా చొరబాట్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# ఇంక పాకిస్తాన్ కు నీటి కష్టాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24,

పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మరోసారి పాకిస్థాన్ కుట్ర బయటపడుతోంది. రహస్య సమాచార వర్గాల ప్రకారం, ఉగ్రవాద దాడి పాకిస్థాన్‌లోనే స్కెచ్ వేశారని తెలుస్తోంది. దాడి వెనుక హఫీజ్ సయీద్‌కు అత్యంత సన్నిహితుడైన సైఫుల్లా కసూరి చేయి ఉందని చెబుతున్నారు. అందుకే పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడానికి భారతదేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో అత్యంత ముఖ్యమైన నిర్ణయం సింధు జల ఒప్పందాన్ని రద్దు చేయడం. భారతదేశం తీసుకున్న ఈ నిర్ణయంతో పాకిస్థాన్ నీటి కోసం దిక్కుతోచని స్థితిలో పడే ప్రమాదం ఉంది. పహల్గాం ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలను బలిగొన్నారు. అప్పటి నుంచి యావత్ భారతం ఆగ్రహంతో ఊగిపోతోంది. పాకిస్థాన్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే ఆసక్తితో కేంద్రంవై? ప్రజలంతా ఎదురు చూశారు. ప్రధానమంత్రి మోడీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 1960లో జరిగిన సింధు జల ఒప్పందాన్ని రద్దు చేయాలని నిర్ణయించారు. భారతదేశం తీసుకున్న ఈ నిర్ణయం ఒక్కసారిగా పాకిస్థాన్ మొత్తం దాహం కేకలతో అల్లాడిపోనుంది. ఇంతకీ సింధు జల ఒప్పందం గురించి పూర్తి వివరాలు ఏంటో చూద్దాం. భారత-పాకిస్థాన్ విభజన తరువాత రెండు దేశాల నీటి అవసరాలను తీర్చడానికి ఈ ఒప్పందం కుదిరింది. 1960 సెప్టెంబర్ 19న అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయుబ్ ఖాన్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు. దీని ప్రకారం, బ్యాస్, రావి, సట్లెజ్, సింధు, చినాబ్, జీలం అనే ఆరు నదుల నీటి వినియోగానికి సంబంధించిన నియమాలు నిర్ణయించారు. ఈ ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు చినాబ్, జీలం, సింధు అనే మూడు పశ్చిమ నదుల నుంచి పూర్తిగా నీరు లభిస్తుంది. అదే సమయంలో భారతదేశానికి సట్లెజ్, బియాస్, రావి నదుల నీరు లభిస్తుంది.స్వాతంత్ర్యం తరువాత పాకిస్థాన్‌తో అనేక యుద్ధాలు చేసిన భారతదేశం ఎప్పుడూ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించలేదు. పాకిస్థాన్‌కు నీటి సమస్య రాకుండా చేసింది. అయితే, దీర్ఘకాలంగా భారతదేశంలో ఈ జల ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్లు వస్తున్నాయి. ఇప్పుడు భారతదేశం ఆ నిర్ణయాన్ని తీసుకుంది. ప్రపంచ బ్యాంకు దీర్ఘకాలిక మధ్యవర్తిత్వం తరువాత భారతదేశం, పాకిస్థాన్ మధ్య సింధు జల ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం అమలులోకి రాకముందు 1948 ఏప్రిల్ 1న భారతదేశం నీటిని ఆపివేసింది. దీని వల్ల పాకిస్థాన్ పంజాబ్‌లోని 17 లక్షల ఎకరాల భూమి నీరు లేక బీడుగా మారింది. ఇప్పుడు ఈ ఒప్పందాన్ని పూర్తిగా రద్దు చేయడం ద్వారా భారతదేశం పాకిస్థాన్‌ను కుంగదీసింది. నిజానికి, పాకిస్థాన్‌లోని పంజాబ్, సింధ్ ప్రాంతాలు వాటి నీటి అవసరాలను తీర్చుకోవడానికి చినాబ్, జీలం, సింధు వంటి నదుల నీటిపై పూర్తిగా ఆధారపడి ఉన్నాయి. కానీ ఇప్పుడు పాకిస్థాన్‌కు ఈ నదుల నీరు లభించదు.

# కొండగట్టులో కోతులు

కరీంనగర్, ఏప్రిల్ 24,

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వాం దేవస్థానానికి ప్రతి రోజూ పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. ఇతర రాష్ట్రాల నుంచీ.. ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ఇక్కడ కొండపైన కొలువై ఉన్న అంజనేయస్వామి ఆలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఇక్కడ చాలా యేళ్లుగా కోతులు ఉన్నాయి. అయితే.. గతంలో.. కొండపైన భారీ వృక్షాలు.. వివిధ రకాల పండ్ల చెట్లు ఉండటంతో.. ఎలాంటి సమస్య రాలేదు. అయితే అటవీ విస్తీర్ణం తగ్గడంతో పాటు పండ్ల చెట్లు కనుమరుగువుతున్నాయి. దీంతో కోతులన్నీ ఇక ఆలయానికి చేరుకుంటున్నాయి. మొత్తం ఆలయ పరిసర ప్రాంతాల్లోనే కోతులు సంచరిస్తున్నాయి. 15 యేళ్లుగా కోతులు భక్తులను ముప్పితిప్పలు పెడుతున్నాయిఈ నేపథ్యంలోనే కోతుల ఆహారం కోసం గతంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. కొండ కింద.. మంకీ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేశారు. ఇందులో వివిధ రకాల పండ్ల మొక్కలు పెంచి.. వాటిని అక్కడికి తరలిస్తామని నిర్ణయం తీసుకున్నారు. కానీ, కేవలం బోర్డు మాత్రమే ఏర్పాటు చేశారు. తరువాత ఇక్కడ ఎలాంటి పండ్ల మొక్కలు నాటలేదు. ఆహారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో కోతులన్నీ కొండపైన తిష్ట వేస్తున్నాయి. కొండ సమీపంలో చెట్లు ఉన్నా.. అధికంగా కలప చెట్లు ఉంటాయి. పండ్ల చెట్లు లేవు. దీని కారణంగా భక్తులను వానరాలు టార్గెట్ చేస్తున్నాయి. కడుపు నింపుకోవడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నాయి. భక్తుల చేతిలో ఏం ఉంటే.. అవి ఎత్తుకొని వెళు తున్నాయి.ఇక్కడ ప్రసాదం తీసుకోవాలంటే.. భక్తులు భయపడుతున్నారు. అంతేకాకుండా చాలా మంది భక్తులు స్వామి వారి సన్నిధిలో గడుపుతారు. వంట చేసుకోవడం కూడా ఇబ్బందిగా ఉంది. ఆహార పదార్థాలు ఎత్తుకొని వెళ్తున్నాయి. భక్తులు చేతిలో కర్ర పట్టుకొని కాపాలా ఉంటున్నారు. ముఖ్యంగా కొండగట్టులో ఎలాంటి పండ్ల చెట్లు లేకపోవడంతో భక్తులు ఇచ్చే ఆహారంపై ఆధారపడి జీవిస్తున్నాయి. ఎండకాలంలో.. ఆహారం కోసం మరింత ఇబ్బంది పడుతున్నాయి.అయితే, కొంత మంది భక్తులు.. ఇక్కడికి వచ్చి వివిధ రకాల పండ్లు ఇక్కడికి వచ్చి కోతులకు పెడుతున్నారు. కానీ.. అ ఏమాత్రం సరిపోవడం లేదు. సహజంగానే హనుమాన్ ఆలయాల వద్ద ఎక్కువగా కోతులు ఉంటాయి. వాటికి కడుపు నింపేందుకు అధికారులు ఎలాంటి ఆలోచన చేయడం లేదని భక్తులు మండిపడుతున్నారు. పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటి.. కోతుల జోన్ ఏర్పాటు చేసి వాటికి ఆహారాన్ని అందించాలని భక్తులు కోరుతున్నారు. ప్రతి రోజూ ఇక్కడ కోతులు రంగం చేస్తున్నాయి. ఒక్కసారి కోతి పైకి వస్తే.. చేతిలో ఏం ఉన్న వదిలిపెట్టి వెళ్తారు. గతంలో చేతిలో ఉన్న బ్యాగ్‌లు, సెల్‌ఫోన్లు ఎత్తుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. వాటిని మళ్లీ కోతుల నుంచీ తీసుకోవడానికి భక్తులు నానా తంటాలు పడాల్సి వస్తుంది.అయితే.. మంకీ ఫుడ్ కోర్టును అభివృద్ధి చేసి, భారీగా పండ్ల మొక్కలు పెంచితే తప్ప కొంత మేరకు భక్తులకు బాధలు తప్పేలా లేవు. లేదంటే.. భయం.. భయంగానే భక్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడ కోతులు ఎక్కువగా ఉన్నాయని, చేతిలో ప్రసాదం పట్టుకుంటే ఎత్తుకొని వెళ్తున్నాయని భక్తులు అంటున్నారు. చాలా జాగ్రత్తగా తీసుకొని వెళ్తున్నామని చెబుతున్నారు. పిల్లలు భయపడుతున్నారని అంటున్నారు. కోతుల కోసం.. పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటి, వాటికి ఆహారాన్ని అందించాలని భక్తులు కోరుతున్నారు.

# పహల్గాంలో ఉగ్రదాడి ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది...

## మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలో ట్రెక్కింగ్‌లో ఉన్న పర్యాటకులపై ఉగ్రమూకలు దాడి చేసిన ఘటన కాశ్మీర్ నే గాక దేశాన్నే కుదిపేయడం పై గురువారం ఓ ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్య ఆయన ఖండించారు. ఈ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తనను బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు తెలియజేశారు.ఈ దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడం అభినందనీయమన్నారు. అలాగే ఉగ్రవాదం పై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# పహల్గాం మృతులకు సీఎం రేవంత్ నివాళులు

హైదరాబాద్‌జమ్ము కశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, తదితరులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# బీజేపీ కొవ్వోత్తి ర్యాలీ అనుచిత వ్యాఖ్యాలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

వరంగల్

పహల్గం ఘటనకు నిరసన చేసిన బీజేపీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై కేసు నమోదు అయింది. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం టెర్రరిస్ట్ మరణకాండపై వరంగల్ బిజెపి నేతలు కొవ్వొత్తి ర్యాలీనిర్వహించారు. కొవ్వత్తుల ర్యాలీ బీజేపీ నేత సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు. పోస్ట్ లో మహమ్మద్ ఇమ్రాన్ అనే వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేసాడు. దాంతో మహమ్మద్ ఇమ్రాన్ పై స్థానిక మాట్టేవాడ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది. .

# నెల్లూరులో పోలీసుల హై అలర్ట్

నెల్లూరు

నెల్లూరు జిల్లాలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. నెల్లూరు జిల్లాలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేసారు. అనుమానితులను విచారిస్తున్నారు. మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ బుచ్చికి చెందిన అహ్మద్ ఇటీవల నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు. ఈ నేపధ్యంలో పోలీసులు జిల్లాలో స్లీపర్ సెల్స్ పై ఆరా తీస్తున్నారు..

# పహల్గాం ఘటనపై జగన్ సంతాపం

విజయవాడజమ్మూ కశ్మీర్లోని పహల్గాం వద్ద ఉగ్ర ముష్కరుల ఆటవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు వైయస్ జగన్ సంతాపం ప్రకటించారు. గురువారం నాడు అయన కడప జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. =

## ఆర్ట్స్ కాలేజీకు గుర్తింపు

హైదరాబాద్, ఏప్రిల్ 24,

ఉస్మానియా విశ్వవిద్యాలయంకు సంబంధించి విశిష్టమైన చిహ్నంగా నిలిచిన ఆర్ట్స్ కళాశాల భవనం మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. దేశంలోని అత్యంత ప్రసిద్ధమైన ట్రేడ్‌మార్క్ భవనాల జాబితాలో ఈ చారిత్రాత్మక నిర్మాణం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ముంబైలోని తాజ్ హోటల్ , స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనాల తర్వాత.. ఈ ఘనత సాధించిన మూడవ కట్టడంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల నిలవడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం.మేరకు ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని ఓయూ పూర్వ విద్యార్థి , ప్రముఖ ట్రేడ్‌మార్క్ న్యాయవాది సుభజిత్ సాహా.. ఓయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ గారికి అందజేశారు. సుభజిత్ సాహా ఈ ప్రతిష్ఠాత్మక ట్రేడ్‌మార్క్ కోసం గత సంవత్సరం దరఖాస్తు చేశారు. ఈ ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ ద్వారా ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రత్యేక అనుమతి లేకుండా ఆర్ట్స్ కళాశాల భవనం యొక్క చిత్రాన్ని ఎలాంటి వాణిజ్య ప్రకటనలలో గానీ, ఇతర వ్యాపార అవసరాలలో గానీ ఉపయోగించడానికి వీలు లేదు.ఆర్ట్స్ కళాశాల భవనం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ అన్నారు. ఇప్పటికే ఎంతో గుర్తింపు , ప్రాధాన్యం కలిగిన ఈ భవనానికి ట్రేడ్‌మార్క్ రిజిస్ట్రేషన్ లభించడం మరింత గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. ఇది ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులందరికీ గర్వకారణమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం కేవలం ఒక నిర్మాణం కాదని, తరతరాల విద్యార్థుల జ్ఞాపకాలతో ముడిపడిన ఒక చారిత్రక సంపద అని ఆయన అభివర్ణించారు. భవిష్యత్తులో ఈ భవనం ప్రత్యేకతను కాపాడుకోవడానికి ఈ ట్రేడ్‌మార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మరోవైపు.. తెలంగాణ స్టార్టప్ వ్యవస్థకు ఊతమిచ్చే ౹-హబ్‌కు ప్రతిష్ఠాత్మకమైన 'బెస్ట్ కాన్సీవ్డ్ కోహోర్ట్ 2025' అవార్డు లభించింది. ఢిల్లీలో జరిగిన స్టార్టప్ మహాకుంభ్ 2025లో సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌కు ౹-హబ్ ఈ అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డు ౹-హబ్ విజన్ , స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో దానికున్న నిబద్ధతకు నిదర్శనం.

## భారీగా తగ్గిన ఉల్లిపాయల ధరలు

హైదరాబాద్, ఏప్రిల్ 24, (

రాష్ట్రంలోని మధ్య తరగతి ప్రజలకు శుభవార్త. ప్రతిఒక్కరి ఇంట్లో నిత్యావసరాల వస్తువుల జాబితాలో ఉల్లిపాయలు కూడా ఉంటాయి. అయితే, ఇటీవల కాలంలో ఉల్లిపాయ ధరలు భారీగా పెరిగాయి. గత నెలలో హోల్ సేల్ మార్కెట్లో కిలో ఉల్లిగడ్డలు రూ. 40 నుంచి రూ.50 వరకు విక్రయాలు చేశారు. దీంతో పేద వర్గాల ప్రజలు తమ వంటల్లో ఉల్లిపాయను దూరం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, ప్రస్తుతం ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి.కొత్త పంట మార్కెట్ కు వస్తుండటంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. ధరలు సగానికి తగ్గిపోయాయి. ప్రస్తుతం కిలో ఉల్లిగడ్డ ధర రూ. 15 నుంచి రూ.20 వరకు విక్రయాలు చేస్తున్నారు. ఈ నెలాఖరుకు ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ లోని మెయిన్ హోల్ సేల్ మార్కెట్లు అయిన ఉస్మాన్ గంజ్, మలక్ పేట, సికింద్రాబాద్ మోండా, బోయిన్ పల్లితోపాటు పలు రైతు బజార్లకు పెద్దెత్తున ఉల్లి వస్తుంది. దీంతో ధరలు పడిపోతున్నాయి.మహారాష్ట్ర, కర్నూల్ నుంచి ఉల్లి ఎక్కువగా దిగుమతి అవుతుంది. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూరు, మెదక్ జిల్లాలోని నారాయణఖేడ్, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్, అలంపూర్, నల్గొండ తదితర ప్రాంతాల్లో 40వేల ఎకరాల్లో ఉల్లి సాగవుతుంది. ప్రతీయేటా ఏప్రిల్, మే నెలల్లో పంట చేతికి వస్తుంది. దీంతో మార్కెట్లకు ఉల్లిగడ్డలు భారీగా వస్తున్నాయి. హైదరాబాద్ సిటీలోని మార్కెట్లకు రోజుకు 15వేల నుంచి 18వేల క్వింటాళ్లు ఉల్లిగడ్డలు వస్తున్నాయి. మరోవైపు ఉల్లిపై 20శాతం ఎక్స్ పోర్ట్ ట్యాక్స్ ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కారణంగానూ ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయి.

## భూ హక్కుల నమోదు ప్రక్రియ కోసం రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన భూభారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

గురువారం నాడు కలెక్టర్ నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ మండలం నేలకొండపల్లిలో రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా బుధవారం వరకు గ్రామాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు.ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు వివరాలు, ఏలాంటి భూ సమస్యలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కొత్త చట్టం ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ చట్టం అమలు పరిధిలో శాశ్వత పరిష్కారాలకు మార్గం సూచించారు. నేలకొండపల్లి మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. గత చట్టం కంటే కొత్త చట్టం లో మెరుగైన అంశాలు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు.

# బాహుబలి సభకు భారీ ఏర్పాట్లు

వరంగల్, ఏప్రిల్ 24

25 ఏళ్ల వైభవాన్ని చాటిచెప్పేలా అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తోంది గులాబీ పార్టీ. బాహుబలి వేదిక.. ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసేలా ప్రదర్శనలు.. ఇలా చెప్పుకుంటే పోతే ఎన్ని విశిష్టతలు ఉండబోతున్నాయని భారతీయ రాష్ట్ర సమితి పార్టీ సంకేతాలు ఇస్తోంది. పోరాటాల పురిటిగడ్డ వరంగల్ వేదికగా కనీవినీ ఎరుగని రీతిలో జనసమీకరణ చేసి తమ సత్తా చాటుతామంటోంది కారు పార్టీ. ఇంతకీ ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయి.వరంగల్‌ను సెంటిమెంట్‌గా భావిస్తున్న గులాబీ పార్టీ.. మూడు జిల్లాల సరిహద్దు అయిన ఎల్కతుర్తి దగ్గర రజతోత్సవ మహాసభ నిర్వహించేందుకు పార్టీ ప్లాన్ చేసింది. ఏప్రిల్ 27వ తేదీన జరగబోయే ఈ మహాసభకు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల సరిహద్దు ప్రాంతం వేదికైంది. తమ సత్తా ఏంటో ఈ సభ ద్వారా చాటుతామంటోంది కారు పార్టీ కేడర్. సభకు సుమారు పది లక్షల మంది కార్యకర్తలు వస్తారని పార్టీ అంచనా వేస్తోంది. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చే జనాలకు ఏ మాత్రం ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్లాన్ ప్రకారం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సమయం దగ్గర పడుతుండటంతో పనులు వేగవంతంగా సాగుతున్నాయి.మొత్తం 1213 ఎకరాల్లో బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో 159 ఎకరాల్లో సభా ప్రాంగణం. 5 ఎకరాల విస్తీర్ణంలో సభా వేదిక ఉంటుంది. ఐదు వందల మంది కూర్చునేలా బాహుబలి వేదిక నిర్మాణమవుతోంది. సభకు వెనుకాలే 4 ఎకరాలు వీఐపీ పార్కింగ్‌కు కేటాయించారు. ఇక 150 ఎకరాల్లో పబ్లిక్, ఎఎఖ, ప్రెస్ సహా ఉద్యమకారులకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన స్థలాన్ని భోజన వసతి, పార్కింగ్ కోసం కేటాయించారు. ఎటువైపు నుంచి వచ్చే వాహనాలు అటువైపే పార్క్ చేసేలా.. ఐదు ప్రాంతాల్లో పార్కింగ్‌కు ఏర్పాటు చేస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పది లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచనున్నారు.రాజకీయ పార్టీలు పెట్టే బహిరంగ సభలకు కొంత డబ్బులు ఖర్చు అవ్వడం కామన్ విషయమే. ఇక ఎన్నికల సమయంలో పెట్టే భారీ బహిరంగ సభలకు అయితే కోట్లల్లో ఖర్చు అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ బహిరంగ సభలకు కేరాఫ్ అడ్రస్ కచ్చితంగా భారత రాష్ట్ర సమితినే. ఉద్యమ కాలం నుంచి అధికారంలో ఉన్న ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చున్న బహిరంగ సభలు నిర్వహించడంలో ఆ పార్టీ ప్రత్యేకత వేరు. మిగతా రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలోనే బహిరంగ సభలో నిర్వహిస్తే బీఆర్ఎస్ మాత్రం కనీసం ఏడాదికి ఒకటి రెండు బహిరంగ సభలో నిర్వహిస్తూ వస్తుంది. అధికారంలో ఉండగా కొంగర కలాన్‌లో ఐదు లక్షల మందితో పెద్ద ఎత్తున సభ నిర్వహించి సక్సెస్ చేసింది. అధికారంలో ఉండగానే రైతు మహాసభ నిర్వహించింది. ఇక వరంగల్లో ఉద్యమ కాలంలో పోరుగర్జన, సింహ గర్జన లాంటి సభలను లక్షలాది మందితో సక్సెస్ చేసుకుంది. కానీ ఇప్పుడు అంతకు మించి అంటూ మరోసారి గులాబీ సత్తా చాటేందుకు ముందుకు వస్తుంది బీఆర్ఎస్.తనకు అచ్చి వచ్చిన వరంగల్‌లోనే మరో అతి భారీ బహిరంగ సభకు తెరలేపింది. ఏప్రిల్ 27వ తేదీన పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా ఈ బాహుబలి బహిరంగ సభ జరగనుంది. ఇందుకోసం 10 లక్షల మందిని సమీకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది గులాబీ పార్టీ. అయితే జన సమీకరణం పక్కన పెడితే ఖర్చు కూడా బాహుబలి స్థాయిలోనే కనిపిస్తుంది. ఇప్పటికే అధికారికంగా ప్రతి నియోజకవర్గానికి 25 లక్షల రూపాయలు పార్టీ తరపున చెక్కులు విడుదల చేశారు. ఈ అమౌంట్ దాదాపుగా రూ. 30 కోట్లు. దీంతోపాటు 1200 ఎకరాలను రైతుల దగ్గర లీజుకు తీసుకుంది పార్టీ. ఈ 1200 ఎకరాల్లో చదును చేయడం, బారికేడ్లు వేయడం, రోడ్లు వేయడం, స్టేజ్, గెస్ట్ ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఇలా కేవలం సభాస్థల వద్ద మరొక 20 నుంచి 25 కోట్ల రూపాయలు ఖర్చే అవకాశం కనిపిస్తుంది.వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా 500 మంది ఆర్టిస్టులతో వాల్ రైటింగ్ నిర్వహిస్తుంది పార్టీ. ఏప్రిల్ 20వ తేదీన మొదలుపెట్టి వారం రోజులపాటు అంటే బహిరంగ సభ జరిగే 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా గులాబీ జెండాలు ఫ్లెక్సీలు, హోర్డింగులు పెట్టించనుంది. వీటితోపాటు పేపర్లు టీవీల్లో అడ్వర్టైజ్మెంట్ లు కూడా.. వీటి కోసం మరొక 20 ? 25 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇక జన సమీకరణ కోసం ఇప్పటికే ఆర్టీసీకి రూ. 9 కోట్లు చెల్లించింది భారత రాష్ట్ర సమితి. వీటితోపాటు ప్రైవేటు వాహనాలు. మధ్యలో వారికి భోజనాలు, సభా స్థలం వద్ద పది లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ ప్యాకెట్లు, కూలర్లు ఇలా వీటన్నింటికీ మరో పాతి కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇలా గులాబీ బాహుబలి బహిరంగ సభ కోసం దాదాపు రూ. 100 కోట్ల దాకా ఖర్చు పెట్టనుంది పార్టీ. ఈ లెక్కన తెలుగు రాష్ట్రాల్లో జన సమీకరణ పరంగా చూసిన, ఖర్చుపరంగా చూసిన ఇదే భారీ బహిరంగ సభ.ఈ బహుబలి సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేతలంతా ఏర్పాట్లలో బిజీ బిజీగా ఉన్నారు. సభా ఏర్పాట్ల దగ్గర నుంచి జనసమీకరణ వరకు అనేక కమిటీలు ఏర్పాటు చేసుకుని సమన్వయంతో పనిచేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ నేతలు సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# ప్రాణాలు తీస్తున్న కల్తీ కల్లు

నిజామాబాద్, ఏప్రిల్ 24,

తెలంగాణలో కల్తీ కల్లు ప్రవాహం.. విచ్చలవిడిగా సాగుతోంది. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నా కొన్ని ప్రాంతాల్లో అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.తెలంగాణలో ప్రధానంగా మూడు రకాల కల్లు అందుబాటులో ఉంటుంది. తాటి, ఈత, ఖర్జూర చెట్ల నుంచి కల్లు తీస్తారు. చెట్ల నుంచి సహజంగా ఉత్పత్తయ్యే కల్లుతో సమస్య ఏం లేదు. కానీ కొందరు రసాయనాలు ఉపయోగించి.. కృత్రిమంగా కల్లు తయారు చేస్తున్నారు. ముఖ్యంగా పెద్దగా నగదు ఖర్చు పెట్టలేని పేదలే కల్లు తాగుతూ ఉంటారు. అలాంటివారు కల్తీ కల్లు తాగి చిత్రవిచిత్రమైన లక్షణాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో జోరుగా 'కల్తీ' కల్లు మాఫియా రెచ్చిపోతోంది. మోతాదుకు మించి రసాయనాలు కలిపి తయారు చేస్తున్న ఈ కల్లును తాగుతున్న అమాయక కూలీలు, పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కల్లు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన తెలంగాణ అబ్కారీ శాఖలో కొందరు అధికారులు వారిచ్చే ముడుపులు పుచ్చుకుని నోరు మెదపడం లేదనే ఆరోపణలున్నాయి.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 30కి పైగా కల్లు దుకాణాలు నడుపుతున్నారు. కొంత మంది వ్యాపారులు.. రసాయనాలతో కల్లు తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో క్లోరోహైడ్రేట్, డైజోఫామ్, ఆల్ఫాజోలమ్, వైట్ పేస్ట్ వంటి ప్రమాదకరమైన రసాయణాలను వినియోగించి కల్తీ కల్లును తయారు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఈ కల్తీ కల్లు తాగి శేరిలింగంపల్లి పరిధిలో వందల సంఖ్యలో అనారోగ్యానికి గురయ్యారు.ఇటీవల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు తాగి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై మీడియాలో వరుస కథనాలు రావడంతో.. రాష్ట్రవ్యాప్తంగా కల్తీకల్లు మూలాలపై యాక్షన్ మొదలు పెట్టింది అధికార యంత్రాంగం. అయితే రాష్ట్రమంతా కల్లు దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు శాంపిల్స్ సేకరించినా.. శేరిలింగంపల్లి ఎక్సైజ్ అధికారులు మాత్రం ఇంత పెద్ద అంశాన్ని లైట్‌గా తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్టేషన్ సీఐ సెలవులో ఉండటంతో ఎస్ఐలే బాసులుగా మారిపోయారు. తాము చెప్పిందే చట్టం అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఇంచార్జ్ సీఐను సైతం పక్కనబెట్టి వారే పెత్తనం సాగిస్తున్నారని ఎక్సైజ్ శాఖలోనే చర్చ జరుగుతుంది.ఇంతమంది ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా శేరిలింగంపల్లి ఎక్సైజ్ అధికారులు కల్తీ కల్లును ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదు..? తరచుగా తాము శాంపిళ్లు సేకరిస్తామని చెబుతున్న అధికారులు.. ఎన్ని షాపులపై కేసులు పెట్టారో తెలుపమంటే మాత్రం.. తప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఈ అంశంపై కలగజేసుకుని.. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకుని.. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మాజీ మంత్రి విడుదల రజనికి షాక్

## హైదరాబాద్ లో మరిది గోపీ అరెస్టు

## విశాఖ ఎయిర్ పోర్టులో రజని అడ్డగింత

మాజీమంత్రి విడదల రజిని మరిది విడదల గోపీని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని విప్రో సర్కిల్ వద్ద గురువారం తెల్లవారుజామున ఏసీబీ అధికారులు గోపిని అరెస్ట్ చేసి గచ్చిబౌలి స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి ఆయన్ను విజయవాడ తరలించారు. వైసీపీ పాలన హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషన్ నిర్వాహకులను బెదిరించి రూ.2. 20 కోట్లు వసూలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో మాజీమంత్రి విడుదల రజనితోపాటు ఆమె మరిది గోపిపైనా కేసు నమోదైంది. వీరికి సహకరించిన ఐసీఎస్ అధికారి జాషూవా సహా మాజీ మంత్రి రజని పీఏ రామకృష్ణపైనా కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం మాజీమంత్రి రజనీతోపాటు ఆమె మరిది గోపి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ హైకోర్టులో విచారణ దశలో ఉండగానే ఏసీబీ అధికారులు గోపిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ కేసు కొట్టివేయాలంటూ విజిలెన్స్ అధికారి జాషువా సైతం క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సైతం విచారణ దశలోనే ఉంది. ఈ కేసులో సహ నిందితురాలిగా ఉన్న విడదల రజనీ విదేశాలకు వెళ్లకుండా రెడ్ అలర్ట్ జారీ చేశారు. ప్రస్తుతం ఆమెను విశాఖపట్నం ఎయిర్ పోర్టులో నిర్బంధించినట్టు సమాచారం.

# మాస్టారు... మాస్టార్ మీరు సూపర్

మహబూబాబాద్, ఏప్రిల్ 24, (

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఒకప్పుడు విద్యా కేంద్రాలుగా వెలుగొందిన ఈ బడులు, నేడు తల్లిదండ్రుల ప్రైవేట్ మోజుతో కళ తప్పిపోతున్నాయి. గ్రామంలో ఒకరు తమ పిల్లలను ఆంగ్ల మాధ్యమం పేరుతో లక్షలు గుమ్మరిస్తుంటే, మిగిలిన వారు కూడా అదే బాటలో పరుగెడుతున్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతున్నా.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. పక్కింటి వారిని చూసి తమ పిల్లలను ప్రైవేట్ పరం చేసే ధోరణి సమాజంలో వేళ్లూనుకుపోయింది.నెలనెలా లక్షల జీతం తీసుకునే వారికి ఇది పెద్ద భారం కాకపోయినా, రోజువారీ కూలీ చేసుకునే పేద తల్లిదండ్రులకు ఇది పెను భారంగా అవుతుంది. అయినా.. సమాజంలో తమ స్థాయిని నిలబెట్టుకోవడం కోసం వారు అప్పులు చేసి మరీ ప్రైవేట్ బడులకు తమ పిల్లలను పంపుతున్నారు. "ఒక గొర్రె బాయిలో పడితే మిగతా గొర్రెలు కూడా దాని వెంటే వెళ్తాయి" అన్న చందంగా.. ఊరైనా పట్టణమైనా ఇదే పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. ఎలాగైనా తమ బడిని నిలబెట్టుకోవాలనే తపనతో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళ్లెం వీరారెడ్డి చేసిన ప్రయత్నం మాత్రం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఆయన తన ఉపాధ్యాయ బృందంతో కలిసి ఉపాధి హామీ పనులకు వెళ్లారు. అక్కడ కూలీ చేస్తున్న తల్లిదండ్రులను కలుసుకొని.. చేతులు జోడించి వేడుకున్నారు. "అయ్యా, అమ్మా.. ప్రభుత్వ బడుల్లో ఎంతో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. మీరు కష్టపడి సంపాదించిన డబ్బును ప్రైవేట్ బడులకు వృథా చేయకండి. మీ పిల్లలను మా బడిలో చేర్పించండి. ఒకవేళ మా చదువులో లోపం ఉంటే మమ్మల్ని నిలదీయండి'' అని ఆయన ఆవేదనగా విన్నవించారు.ప్రధానోపాధ్యాయుడి ప్రయత్నం.. ఆ మాటల్లోని నిజాయితీ కూలీల హృదయాలను తాకింది. వారిలో చలనం వచ్చింది. తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివిస్తామని వారు హామీ ఇచ్చారు. మొదటి రోజు 14 మంది విద్యార్థులు చేరగా.. రెండో రోజు మరో 17 మంది బడిలో అడుగుపెట్టారు. ఒక ఉపాధ్యాయుడు తలచుకుంటే ప్రభుత్వ బడుల రూపురేఖలు ఎలా మార్చవచ్చో వీరారెడ్డి నిరూపించారు. మిగిలిన ఉపాధ్యాయులు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తే.. తెలంగాణలోని ఏ ప్రభుత్వ పాఠశాల కూడా విద్యార్థులు లేకుండా వెలవెలబోదు. పిల్లల నవ్వులు, చదువుల సందడితో ఆ బడులన్నీ కళకళలాడుతాయి

## సంక్షోభంలో పహల్గాం పర్యాటకం.. జీవనాధారం కోల్పోయిన స్థానికులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 24

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు.పహల్గాంలో పర్యాటక పరిశ్రమే స్థానికులకు బతుకుదెరువు. అక్కడి స్థానికుల్లో వివిధ దుకాణాల ద్వారా పర్యాటకులకు అవసరమైన వస్తువులను విక్రయిస్తూ కొందరు, హోటల్‌లు, రెస్టారెంట్‌ల ద్వారా పర్యాటకులకు భోజనం, బస సౌకర్యాలు కల్పిస్తూ మరి కొందరు జీవిస్తున్నారు. వారి దగ్గర వివిధ పనులు చేస్తూ పలువురు కూలీలు, కార్మికులు ఉపాధి పొందుతున్నారు.ఉగ్రవాదుల దాడితో అక్కడ భయానక వాతావరణం నెలకొంది.

# కాళేశ్వరం..రెండో దశ విచారణ...

కరీంనగర్, ఏప్రిల్ 24,

ఆసియాలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రచారం చేశారు. అయితే నిర్మించిన మూడేళ్లకే ప్రాజెక్టులోని లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు కుంగాయి. అన్నారం బ్యారేజీ పిల్లర్ల వద్ద బుంగ పడింది. ఈ నేపథ్యంలో 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో విచారణకు ఆదేవించింది. విచారణకు కమిషన్‌ను నియమించింది.కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ రేపటి నుంచి రెండో దశ దర్యాప్తును చేపడుతోంది. మొదటి దశలో ప్రాథమిక విచారణ పూర్తి చేసిన కమిషన్, ఇప్పుడు మరింత లోతైన పరిశీలనకు సిద్ధమైంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడంతో సంబంధిత అంశాలపై దష్టి కేంద్రీకరించిన ఈ విచారణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి నీటిపారుదల మంత్రి హరీశ్‌రావులకు నోటీసులు జారీ కానున్నాయి.ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తీసుకున్న నిర్ణయాలు, ఖర్చులు, ఒప్పందాలు, పనుల నాణ్యతను కమిషన్ సమగ్రంగా పరిశీలించనుంది. కోట్లాది రూపాయల బడ్జెట్‌తో నిర్మితమైన ఈ ప్రాజెక్టులో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో, కమిషన్ గడువు మరో రెండు నెలలు పొడిగించే అవకాశం ఉంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది.కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్), విజిలెన్స్ విభాగం నివేదికలు ప్రభుత్వానికి అందాయి. ఈ నివేదికలను అధ్యయనం చేసిన తర్వాత, ఇంజనీర్లు, అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. ఈ ప్రక్రియ అనంతరం కేసీఆర్, హరీశ్‌రావులను విచారణకు పిలిచే అవకాశం ఉంది.కాళేశ్వరం విచారణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారనుంది. ప్రజలలో నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు ఈ దర్యాప్తు కీలకమని ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి. విచారణ ఫలితాల ఆధారంగా తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉంది.తాజాగా కాళేశ్వరం కమిషన్ విచారణతో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ సభకు బ్రేక్ పడే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. విచారణ నేపథ్యంలో కేసీఆర్, హరీశ్‌రావు కమిషన్ ఎదుట హాజరయ్యే అవకాశం ఉంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ పాతికేళ్ల సభకోసం విస్తృతంగా ఏర్పాటు చేస్తోంది. ఈ తరుణంలో విచారణ కమిషన్ రంగంలోకి దిగడం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. మరి కమిషన్ నిర్ణయాలు ఎలా ఉంటాయో చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ తదుపరి దశలో కీలక నిర్ణయాలు, బాధ్యుల గుర్తింపు రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వాతావరణంపై గణనీయ ప్రభావం చూపనున్నాయి.

భారత శక్తి



# పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న సింధూ జలాల ఒప్పందం రద్దు నీటి యుద్ధం మొదలైందా?.. పాకిస్థాన్‌కు జరిగే నష్టం ఏంటి?

న్యూఢిల్లీ ఏప్రిల్ 24

జమ్మూకశ్మీర్‌లోని పెహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను కాల్చి చంపిన నేపథ్యంలో.. భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకున్నది. పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న సింధూ జలాల ఒప్పందాన్నిరద్దు చేసింది. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పాకిస్థాన్‌ను ఏ రకంగా ఇబ్బంది పెడుతుందో. తుపాకులతో చెలరేగిన ఉగ్రవాదుల చర్యలకు నిరసనగా నీటి ఒప్పందాన్ని రద్దు చేయడం ఎంత వరకు సమంజసం అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరుగుతాయన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. నిజానికి వందల.. వేలఏళ్ల సింధూ పరివాహక ప్రాంతం ఎన్నో నాగరికతలకు ప్రాణం పోసింది. కానీ ఇప్పుడు అణ్వాయుధ సామర్థ్యం కలిగిన రెండు దేశాల మధ్య వైరం ఆ నదీ జలాల అంశాన్ని కొత్త దశకు తీసుకెళ్తున్నది. 1960లో కుదిరిన సింధూ జలాల ఒప్పందానికి కట్టుబడి ఉండబోమని భారత్ ప్రకటించిన నేపథ్యంలో పాకిస్థాన్‌కు ఆ నిర్ణయం వల్ల జరిగే నష్టం ఏంటో తెలుసుకుందాం. గత 60 ఏళ్లుగా రెండు దేశాల మధ్య పలుమార్లు యుద్ధాలు జరిగాయి. అనేక సందర్భాల్లో దౌత్య సంబంధాలు తెగిపోయాయి. భారత్ తీసుకున్న తాజా నిర్ణయం రెండు దేశాలను ఎలా ముందుకు తీసుకెళ్తుందన్నది ఆసక్తిగా మారింది. అత్యంత విలువైన నీటి వనరుల ఒప్పందాన్ని రద్దు చేయడం అంటే పాకిస్థాన్‌ను మరింత ప్రమాదంలోకి నెట్టివేయడమే అవుతుంది. సింధూ నీటి ఒప్పందం రద్దు వల్ల పాకిస్థాన్ నదులు, పంటలు, ప్రజలు, విధానకర్తలు ఎటువంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో ఇప్పుడే అంచనా వేయడం కష్టం.భారత్ ఒక్కసారిగా పాకిస్థాన్‌కు నీటి సరఫరాను ఆపేయగలుగుతుందా. ఈ ప్రశ్నకు తక్షణమే సమాధానం దొరకదు. కానీ క్రమంగా నీటి వ్యవస్థ సన్నగిల్లుతుంటే, అప్పుడు ప్రతి రోజూ ఆ నీటిపై ఆధారపడే లక్షలాది మంది మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

1960 నాటి ఒప్పందంతో సింధూ నదికి చెందిన ఆరు ఉపనదుల్లో మూడు పాకిస్థాన్, మూడు భారత్‌కు దక్కాయి. రావి, బీస్, సట్లజ్ నదుల వాటా ఇండియాకు, ఇండస్, జీలం, చీనాబ్ నదలు వాటా పాకిస్థాన్‌కు వెళ్తుంది.సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం అంటే నీటిని తక్షణమే ఆపేస్తారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ వాస్తవానికి ఇది పరిస్థితి కాదు. రేపటి నుంచే నీటి ప్రవాహం ఆగిపోతుందన్న ఉద్దేశం కాదు. సిందూ, జీలం, చీనాబ్ నది నీరు పాకిస్థాన్‌కు వెన్నుముక వంటిది. పాక్‌లోని వ్యవసాయ రంగానికి, పట్టణాలకు, విద్యుత్తు వ్యవస్థకు ఈ నీరే జీవాధారం. అయితే ఒకవేళ ఆ నీరుకు ఏదైనా సమస్య వస్తే మాత్రం ఇబ్బందే. ఎందుకంటే ఈ నీటికి మరో ప్రత్యామ్నయం లేదు కాబట్టి.పాకిస్థాన్‌లో వ్యవసాయం విస్తీర్ణంగా జరుగుతుంది. ప్రపంచ దేశాల్లో పాక్ ఇరిగేషన్ సిస్టమ్ కూడా ముఖ్యమైందే. అక్కడ వ్యవసాయం దాదాపు పశ్చిమ నదులైన సిందూ, జీలం, చీనాబ్ నీటిపైనే ఆధారపడి ఉంటుంది. ఆ నీటి ప్రవాహ మార్గాల్లోనే రైతులు తమ వ్యవసాయ పనులు చేస్తుంటారు. దశాబ్ధాల క్రితమే కెనాల్ వ్యవస్థను అక్కడ రూపొందించారు. అయితే సిందూ నది ఒప్పందం రద్దు వల్ల నీటి ప్రవాహంలో ఏదైనా చిన్న తేడా వచ్చినా..అప్పుడు నీటి వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు.వాస్తవానికి ఒకేసారి నీటిని ఆపడం కుదరదు. కానీ నీటి ప్రవాహంలో చిన్న మార్పులు చేస్తే సమస్యలు స్టార్ట్ అయ్యే అవకాశాలు ఉంటాయి. గోధుమ పంట వేసిన సమయంలో ఆలస్యంగా నీరు అందితే అప్పుడు సమస్య ఉత్పన్నం కావొచ్చు. నీటి ప్రవాహం తగ్గే డ్రై వింటర్ సీజన్‌లో.. మరింత నీటి కొరత ఏర్పడితే అప్పుడు రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సమయానికి నీరు అందకపోతే పంట దిగుబడి తగ్గుతుంది, దాంతో ధరలు పెరిగే అవకాశం ఉంటుంది.నిజానికి సింధూ డెల్టాలో తాజానీటి ప్రవాహం తగ్గింది. ఒకవేళ నీరు మరింత తగ్గితే అప్పుడు ఆ నీటి ప్రవాహంపై ఆధారపడే వారు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మత్స్య విధానం కూడా దెబ్బతింటుంది. నీటి ప్రవాహం కొంత తగ్గినా, అప్పుడు ఆ నీటిని ఎలా కేటాయించాలన్న అంశం పెద్ద సమస్యగా మారుతుంది. దీంతో రాష్ట్రాల మధ్య తగాదాలు ముదిరే ఛాన్సు ఉంటుంది. ముఖ్యంగా పంజాబ్, సింధు ప్రావిన్సుల్లో ఈ సమస్య తీవ్రం అయ్యే అవకాశం ఉన్నది.పాకిస్థాన్ జలవిద్యుత్తును కూడా అధికంగా వినియోగిస్తుంది. మూడో వంద విద్యుత్తు ఆ దేశానికి హైడ్రోపవర్ ద్వారా అందుతుంది. తర్బేలా, మంగల రిజర్వాయర్లకు నీరు తగ్గితే అప్పుడు విద్యుత్తు ఉత్పత్తి కూడా తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి పాకిస్థాన్‌లో ముందు నుంచీ నీటి సమస్య ఉన్నది. ఇప్పుడు ఈ ట్రీటీ రద్దుతో ఆ సమస్య మరింత అధికమయ్యే అవకాశాలు ఉన్నాయి. సింధూ జలాల ఒప్పందం రద్దు చేయడాన్ని యుద్ధ చర్యగా భావిస్తున్నట్లు పాకిస్తాన్ ప్రధాని అడ్వైజర్ సర్తాజ్ అజీజ్ తెలిపారు.

## తిరుమలలో భద్రత కట్టుదిట్టం

తిరుమల

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడితో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అలిపిరి తనిఖీ కేంద్రంతో పాటు ఘాట్‌రోడ్డులో పలు చోట్ల భద్రతా సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను, అందులోని లగేజ్‌లను తనిఖీ చేస్తున్నారు. ఉగ్రముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో సోదాలు ముమ్మరం చేశారు. పహల్గామ్ దాడి నేపథ్యంలో తిరుమలలో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముష్కరులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని కేంద్ర ఇంటలిజెన్స్ హెచ్చరిక చేసిన నేపథ్యంలో తిరుమలకు వస్తున్న భక్తులను అందరినీ కూడా భద్రతా సిబ్బంది తనిఖీ చేస్తోంది. అలిపిరి వద్ద నుంచే భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, భక్తులను కూడా సెర్చ్ చేసిన తర్వాతే తిరుమలకు అనుమతిస్తున్నారు.మరోవైపు తిరుమల ఘాట్ రోడ్డు, తిరుమలలో కూడా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పలు చోట్ల సోదాలు చేపడుతున్నారు.

# మేఘ జాబ్ మేళా కు సకల సౌకర్యాలు కల్పించాలి: ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి

ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఏర్పాట్లుపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, పరిశ్రమ లు, వైద్య, విద్య, ఆర్టిఓ, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేల మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సత్యనారాయణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏర్పాట్లుపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటి వరకు ఆన్లైన్ ద్వారా 7,624 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు తో పాటు మంచి నీరు, మజ్జిగ, అల్పాహారం తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీరు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా భావించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉపాధి లభించక చదువుకున్న యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని వారిని సన్మార్గంలో నడిపంచాల్సిన భాద్యత మనందరిపై ఉందని, యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు. వేసవి దృష్ట్యా అత్యవసర మందులు,

ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర బెడ్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకి సూచించారు. కొంతమంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అందుకు కంపెనీల వారీగా ఖాళీలను తెలిపే విధంగా పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. టాస్క్ కంపెనీ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్కో అధికారులు వారికి వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు.

87 కంపెనీలు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారని, పెరిగే అవకాశముందని తగినట్లు ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జాబ్ మేళా విజయవంతానికి గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కన్వీనర్ గా ఉంటారన్నారు. మనందరం సమష్టి బాధ్యతగా సమన్వయం చేసుకుంటూ ఇట్టి జాబ్ మేళాను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, జెన్కో సీఈ శ్రీ ప్రకాశ్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, పరిశ్రమల జిఎం సిద్దార్థ, క్రీడల అధికారి రఘు,ఆర్టిఓ సంధాని, డీఈవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి పై రైతు అవగాహన సదస్సు కార్యక్రమం:

### 41అక్రమ భూములపై ఆరోపణలు నిరాధారమైనవే

### బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



బద్వేలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆయన తమ్ముడు, కాశినాయన మండల జడ్పిటిసి సభ్యుడు సత్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమపై వస్తున్న భూమి ఆక్రమణ ఆరోపణలను వారు ఖండించారు.

"చర్యలకు సిద్ధంగా ఉన్నాం"

"నా తమ్ముడు నాయనపల్లె పంచాయతీలో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేశారని ఎవరికైనా నమ్మకమైతే, నిరూపిస్తే ఆ భూమిని వారికి వదిలేస్తాం," అని గోవిందరెడ్డి స్పష్టం చేశారు. అధికారులు విచారణ చేయాలన్న డిమాండ్ చేస్తూ, "జిల్లా కలెక్టర్ బద్వేలు, ఆర్డీవో ఎంక్వయిరీ జరిపి అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు" అని తెలిపారు.

"రాజకీయ ప్రస్థానం, నిస్వార్థ సేవే మా బలం"

తన రాజకీయ జీవితాన్ని గుర్తుచేసుకున్న గోవిందరెడ్డి గారు, "మేము 20 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నాం. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నా ఆధ్వర్యంలో 20 వేల ఎకరాల భూమి పంపిణీ జరిగింది. అందులో ఒక్క ఎకరా కూడా నా బంధువులకు గానీ, తమ్ముడికి గానీ ఇవ్వలేదు" అని తెలిపారు.

"మీడియా కథనాలు అసత్యం"

కొంతమంది మీడియా ప్రతినిధులు తప్పుడు కథనాలు ప్రచురించడం బాధాకరమని గోవిందరెడ్డి గారు అభిప్రాయపడ్డారు. "ఆంధ్రప్రభ విలేకరి మా తమ్ముడిని కలిసి '15 ఎకరాలు భూమి కావాలి' అని అడిగారు. మా తమ్ముడు ఆ అభ్యర్థనను తిరస్కరించడంతో, కక్షపూరితంగా కథనాలు రాస్తున్నారు," అని ఆరోపించారు.మా తమ్ముడు 300 ఎకరాలు ఆక్రమించాడని కొన్ని కథనాల్లో వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. ఎంక్వయిరీకి మేము సిద్ధంగా ఉన్నాం. నిజాయితీగానే ముందుకు సాగుతాం," అని గోవిందరెడ్డి స్పష్టం చేశారు

"నాకు ఒక ఎకరా డీకే టి భూమి కూడా లేదు"

"నాకు ఆక్రమించాలనే మతి ఉంటే, మా అన్నయ్య ఎమ్మెల్యేగా ఉన్న టైమ్‌లోనే చేసేవాడిని. కానీ నేడు నాకు ఒక డికెట్టు భూమి కూడా లేదు," అని సత్యనారాయణ రెడ్డి తేల్చిచెప్పారు.

# రామయ్య పల్లెలో జై బాపు జై భీమ్ జై సంహిదాన్

కమాన్ పూర్

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామయ్య పల్లి గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ నినదించారు..

రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న మరియు రామయ్య పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీలో ×మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ....

కేంద్ర బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాస్తు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ గారు పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అంటే ప్రధాని మోదీకి ఏమాత్రం విలువ లేదని, అందుకే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను కించపర్చే విధంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారని మంథని బ్లాక్ అధ్యకులు తొట్ల తిరుపతి యాదవ్ మండిపడ్డారు. భారత రాజ్యాంగం అంటే బీజేపీ దృష్టిలో పుస్తకం మాత్రమేనని, కానీ తమ దృష్టిలో రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథం అని పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పేదలంటే మోదీకి పట్టింపే లేదని, ఆయన ధ్యాసంతా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడంపైనే ఉందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ధ్వజమెత్తారు.

# వరంగల్ జిల్లాలో 14 మంది మావోయిస్టులు లొంగుబాటు

వరంగల్

వరంగల్ జిల్లా కేంద్రంలో 14 మంది మావోయిస్టులు గురువారం లొంగిపో యారు. పోలీసులు ఎదుట లొంగిపోయిన వారిని ఐజి చంద్రశేఖర్ రెడ్డి, మీడియా ముందుకు తీసుకువచ్చారు. ఒక్కొక్క మావోయిస్టు కు రూపాయలు 25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ.

నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఆయన సూచిం చారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలి వేసేలా చేయడమే మా ఉద్దేశం ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయిన సహకారం అందిస్తాం జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఐజి చంద్రశేఖర్ రెడ్డి, తెలిపారు.

లొంగిపోయిన వారి పేర్లు:

ఏవో బిఎస్ జెడ్ సి, డివిజన్ గాలికొండ ఏరియా కమిటీ సభ్యుడు మడవి అంద రాజేష్, మరియు కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి, ఉదయ్ కి చెందిన ప్రొటెక్షన్ టీం ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి, డివిజన్ కమిటీ సభ్యులు మరకం హిడుమే, మడకం జోగి, కోవాసి జోగి, పోడియం భూమిక, సోడి కోసి వెన్నెల, సోడి బుద్రి బద్రి, మడవి పూజే, హేమ్లా సోను, సోడి రమేష్ భీమా మిలిషియా సభ్యులు అట్టం బుద్ర, కోవాసి ఇడుమ, కోర్సా లాలు, హేమ్లా సుక్కు అర్జున్, కోర్సా సుక్కు లొంగిపోయినవారు.

ఛత్తీసగఢ్, ఒరిస్సా రాష్ట్రల లో పలు విధ్వంసకర సంఘటనలలో, పోలీసు లపై దాడి చేసిన ఘటనల లో, ఇన్ఫార్మర్ల నెపంతో హత్య చేసిన సంఘట నలలో పాల్గొన్నారు.

## యాదేచ్చగా ఓపెన్ టెన్త్ పరీక్షల్లో అక్రమాలు

మిర్యాలగూడ

నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ పరీక్ష కేంద్రాలలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. పగడ్బందీగా పరీక్షలు జరిగేలా చూడాల్సిన ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులే బాహాటంగా మాస్ కాపీయింగ్ కు తెర లేపారు. మిర్యాలగూడ టౌన్ లో ఏర్పాటుచేసిన మొత్తం నాలుగు సెంటర్లలో ఇదే తంతు కొనసాగుతుంది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు అందడంతో అధికారులు స్పందించారు. బాలికల ఉన్నత పాఠశాలలో రూమ్ నెంబర్ 8 లో 166 నెంబర్ హాల్ టికెట్ పై గువ్వల శ్రీనివాస్ కు బదులుగా పరీక్ష రాస్తున్న ఏ శ్రీనివాసులు అనే విద్యార్థిని అధికారులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగాఎంఈఓ బాలునాయక్ మాట్లాడుతూ.. పరీక్షల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా పగడ్బందీగా నిర్వహిస్తున్నమన్నారు. నాలుగు సెంటర్లలో ఎప్పటికప్పుడు తనిఖీలు జరుపుతున్నామని చెప్పారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించామని తెలిపారు. ఓపెన్ పరీక్షల్లో అక్రమాలు జరిగితే సహించమన్నారు.

## రామగిరి మండలం లో జై బాపు జై భీమ్ కార్యక్రమం.

రామగిరి మండలంలోనీ రామయ్య పల్లెలో గురువారం జై బాపూ జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయి అని కూలంకషంగా తెలుసుకుని రాబోవు కాలాలకు రేషన్ కార్డులు గాని రైతు సంబంధం ఆర్థిక విషయాలను కాంగ్రెస్ పార్టీ అన్నిటిని ప్రజలకు చేరువ తీసుకొస్తుందని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 16 నెలల కాలం లో రైతులకు రుణమాఫీ,సన్నవడ్లకు రైతులకు 500,బోనస్, తెల్ల రేషన్ కార్డ్ గల కుటుంబాలకు గృహ జ్యోతి, గ్యాస్ పథకం, సన్నబియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవు రోజులలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు బాధ్యత వహిస్తూ ప్రతి పథకాన్ని అంచలవారిగా తెలంగాణ ప్రజలకు కుల,మాత,ప్రాంత, పార్టీ భేదాలు లేకుండా లబ్ధిదారులకు పూర్తిగా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పక్షాన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ ప్రజలకు సవివరంగా తెలియజేయడం జరిగింది.ఇందులో రామగిరి మండల రామయ్య పల్లె మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు మాజీ ఎంపీటీసీలు జిల్లా యూత్ నాయకులు రామగిరి సంబంధించినటువంటి ముఖ్య నాయకులు అంతా వచ్చి కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాబు జై భీమ్ జై సమిధన కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.

# అందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ఉద్దేశ్యం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, ఏప్రిల్ 24(భారత శక్తి) : సమాజంలో ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే "ఉల్లాస్" కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్ వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన.. జిల్లాలో రెండవ విడత "ఉల్లాస్" కార్యక్రమం నిర్వహణపై.. జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నిరక్షరాస్యతను సమూలంగా నిర్మూలించాలి అన్న ఉద్దేశ్యంతో ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతో ముందుకు నడిపిస్తోందన్నారు. ఇప్పటికే ఒక విడత ఈ కార్యక్రమం పూర్తికాగా 2వ విడత కార్యక్రమాన్ని గత నెల మార్చి నుండి సెప్టెంబర్ మాసం వరకు 6 నెలల.పాటు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా మార్చడంలో భాగంగా వివిధ సామాజిక వర్గాల ప్రజలను ఎంపిక చేసి వారికి 6 నెలల పాటు ఆయా గ్రామాలు, వార్డుల లోనే అక్షర జ్ఞానాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. ఇందులో స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమాత్నంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26లో



జిల్లాలో మొత్తం 33,132 మందికి అక్షరాస్యత లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని, వారు సంతకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఆరు రోజుల పాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, అదిశేషారెడ్డి, జిల్లా వయోజన విద్య డిడి వెంకట సుబ్బా రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, డీఈవో షాంసుద్దీన్, ఐసిడిఎస్, జిఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశు పోషణతో రైతులకు ఆర్థిక బలం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఏప్రిల్ 24(భారత శక్తి) : గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జేడీ డా.శారదమ్మ అధ్యక్షతన పశుసంవర్ధక శాఖ జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై ఆ శాఖలో విభాగాల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం అంతా పాడి, పశు సంపద పైనే ఆధారపడి జీవిస్తోందని పశుపక్షాదులు, పెంపుడు జంతువుల సంరక్షణతోనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. పశుసంవర్ధక %ు% పాడిపరిశ్రమ శాఖలను మరింత పటిష్టం చేసే దిశగా భారత ప్రభుత్వం నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పాడి, పశు సంవర్ధక శాఖల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఎన్.ఎల్.ఎం. పథకంను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు పశు సంవర్ధక శాఖ కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లాలో పశుపోషణ, జంతు సంరక్షణ చాలా చక్కగా జరుగుతోందని, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసారు. జిల్లాలో కోడి గుడ్ల ఉత్పత్తి చాలా తక్కువ ఉందని, అలాగే మాంసం ఉత్పత్తులను కూడా జిల్లాలో అధికంగా పెంచాలన్నారు. మాంసం ఉత్పత్తికి జిల్లాలో అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్నాయని ఆ దిశగా రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహించాలన్నారు. లైవ్ స్టాక్ మిషన్ ద్వారా.. జిల్లాలో మేలు రకమైన అనిమల్స్ జాతులు ఉత్పత్తి చేయాలన్నారు. జిల్లాలో పలు ఉత్పత్తికి అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్నాయని పాల ఉత్పత్తిలో జిల్లా ముందంజలో ఉందని పాడిరైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ఔత్సాహిక పాడి, పాల ఉత్పత్తి దారులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించాలన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా ప్రభుత్వం అందించే రాయితీలతో యువతకు పారిశ్రామిక పశుసంవర్ధక రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. జిల్లాలో పౌల్ట్రీ, షీప్, గోట్ పెంపకాలను అభివృద్ధి చేయాలన్నారు. అవసరం ఉన్నచోట గోకులాలను ఏర్పాటు చేయాలన్నారు.

అధికారులు కేవలం ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు అందించడమే కాకుండా... ప్రొఫైషనల్ గా ఆలోచించి తాము పనిచేసే మండలాల్లో అన్ని రకాలుగా ఆయా రంగాల అభివృద్ధికి కావాల్సిన సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్.ఎల్.ఎం.) పథకం యొక్క అవశ్యకతపై పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకం దార్లు, పెంపుడు జంతువులను పెంచేవారికి పూర్తిస్థాయి అవగాహన పెంచాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా ఆర్థిక పురోగతి కొరకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా గొర్రెలు మరియు మేకల పెంపకం, కోళ్ళ పెంపకం, పందుల పెంపకం మరియు పశుగ్రాస, దాణా తయారీ లో శాస్త్రీయ యాజమాన్య పద్దతులను పాటించడం వంటి ప్రక్రియలను చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా అసంఘటితంగా ఉన్న పశు సంవర్ధక రంగాన్ని వ్యవస్థీకృత రంగంలోకి తీసుకువచ్చి పాలు, గ్రుడ్లు, మాంసం ఉత్పత్తిని పెంచడం జరుగుతోందన్నారు. ఆయా ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మినీ గోకులాలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసం అవసరం అయిన అనుకూలతలను నివేదించాలన్నారు. త్వరలో జిల్లా లెవెల్ కాంక్లేవ్ కూడా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ పథకం ద్వారా ఉపాధి కల్పన, వ్యవస్థాపకత అభివృద్ధి, ప్రతి జంతు ఉత్పాదకతను పెంచడం మరియు గొడుగు పథకం అభివృద్ధి కార్యక్రమం కింద మాంసం, మేక పాలు, గుడ్డు మరియు ఉన్ని ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదనపు ఉత్పత్తి, దేశీయ డిమాండ్లను తీర్చిన తర్వాత ఎగుమతి ఆదాయానికి కూడా సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, డ్వామా పీడీలు ఆనంద్ నాయక్, ఆదిశేషారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి, పశుసంవర్ధక శాఖ డిడిలు, ఏడీలు, పశు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, ఏప్రిల్ 24(భారత శక్తి) : దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలాని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ అశోక్ కుమార్, ఇంచార్జి డిఆర్వో వెంకటపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. దళితుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో నమోదైన కేసుల స్థితిని కూడా ఒకసారి తిరిగేయాలని జిల్లా కలెక్టర్ కమైటీ సభ్యులకు సూచించారు. సామాజిక రుగ్మతలను దూరం చేసి అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు అన్ని మండలాల్లోని ఆయా ప్రాంతాల్లోని ప్రజప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా అవగాహనా పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గత సమావేశంలో సంబంధిత కేసుల యాక్షన్ టెకెన్ రిపోర్టును అంశాలను.. సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి చదివి వినిపించగా ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కడప, జమ్మలమడుగు, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సంబందిత డివిజన్ల డిఎస్పీలు, ఎస్సి కార్పొరేషన్, కమిటీ సభ్యులైన సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఏప్రిల్24: భూభారతి చట్టం ద్వారా వివిధ రకాల భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో భూభారతి చట్టం -రైతుల చుట్టం




అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అవగాహన సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లోని రైతులు ప్రజలకు చట్టంలోని అంశాలను తెలియజేయాలన్నారు. చాలావరకు పొజిషన్, విస్తీర్ణం, ఇలాంటి భూ సమస్యలను పరిష్కరించుకునేం దుకు సర్వే స్కెచ్ అంశం కొత్త చట్టంలో ఉందన్నారు. భూ సమస్యలు, రికార్డుల్లో తప్పులను తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిల్లో సవరించుకునే అవకాశాన్ని భూభారతి చట్టం కల్పించిందన్నారు. సాదా బైనామా దరఖాస్తులపై ఆర్డిఓ విచారించి, పంచనామా చేసిన అనంతరం పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విరాసత్ అనేది 30 రోజుల్లో తహసిల్దార్ చేయాలని చట్టంలో ఉందన్నారు. భూములకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్ ఇచ్చిన ఆర్డర్ పై ఆర్డీవో, కలెక్టర్, సిసిఎల్ఏ స్థాయిల్లో తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. పది రోజుల్లో ప్రారంభం కానున్న భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. వచ్చిన దరఖాస్తులను విచారించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా భూభారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు.

చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో రాథోడ్ రమేష్ రైతులు ప్రజలకు చదివి వినిపించారు. భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన కరపత్రాలను రైతులు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా తమ భూ సమస్యలను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు కలెక్టర్,అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ , తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, పీఏ సీఎస్ ఛైర్మన్ సంపత్ రావు, పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఏప్రియల్ 24: భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా గురువారం బిర్కూర్, నసురుల్లాబాద్ రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి








హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి %ష్ట్ర%లో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు.

తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చుని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చుని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చుని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చుని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు.

అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. బీర్కూర్ గ్రామస్తుడు రవి మాట్లాడుతూ, తమ గ్రామంలో సర్వే నెంబర్ 228 లోని సమస్యను పరిష్కరించాలని కోరారు. సాయిబాబా మాట్లాడుతూ, పట్టాలు ఉండి భూమి లేదని, భూ భారతి ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరారు. రైతులకు చట్టాల గురించి ఈ ప్రభుత్వం తెలియజేయడం హర్షణీయం అని కిషోర్ తెలిపారు. నస్రుల్లబాద్ గ్రామ రైతు నగేష్ మాట్లాడుతూ, ప్రజల వద్దకు అధికారులు రావడం ప్రజాపాలన ప్రభుత్వమని అన్నారు. రైతుల సమస్యలు భూ భారతి తో పరిష్కరించాలని తెలిపారు. గంగారం మాట్లాడుతూ, ధరణీ వలన పరిష్కారం.కానీ సమస్యలు భూ భారతి చట్టం తో పరిష్కరించాలని కోరారు. నసురుల్లాబాద్ మండల ప్రత్యేక అధికారి దయానంద్ మాట్లాడుతూ, రైతుకు భూమి యొక్క రికార్డు లు బాగుంటే రైతు ధైర్యంగా ఉంటాడని తెలిపారు. ధరణీ వలన ఎన్నో కేసులు పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అక్షయను అభినందించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 24: సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం ముత్తంగి లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి పూర్తిచేసి ఇటీవల విడుదలైన ఫలితాలలో 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిన మంగలి అక్షయను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం అభినందించారు. సంగారెడ్డిలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి పద్మ శ్రీశైలం దంపతుల అక్షయ ఇంటర్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్షయను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అభినందించి స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అక్షయకు కలెక్టర్/ డాక్టర్ కావాలని సూచించారు. ఈ సందర్భంగా అక్షయ మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 977 మార్కులు రావడం సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ మార్కులు రావడానికి లెక్చరర్లు, ప్రిన్సిపల్ కృషి చేసినట్లు తెలిపారు. ఇంటి కి దూరంగా ఉన్న పట్టుదలతో చదువుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో డాక్టర్ కావాలని అనుకుంటున్నాట్లు ఎంబిబిఎస్ చదవడానికి ప్రభుత్వం కూడా సహకరిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, కార్యదర్శి శ్రీశైలం యువత ప్రధాన కార్యదర్శి రాము యువత అధ్యక్షుడు ఆంజనేయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలోని ఎస్సీ కాలనిలో ప్రజలను కలిసిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఏప్రియల్ 24: నియోజకవర్గ పర్యటనలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని ఎస్సీ కాలని లో ప్రజలను కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కలిసారు. ఈ సందర్భంగా కాలని వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కాలని వాసులు తాగు నీటి సమస్య, వివిధ సమస్యల విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత తొందరలో సమస్య తీరుతుందని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తూ పేషంట్ల ప్రాణాలతో చెలగాటం

**-భవిష్యత్తులో మళ్లీ ఎలాంటి క్లినిక్లు పెట్టకుండా చర్యలు తీసుకున్న చరిత్ర సూర్యపేట జిల్లాలోనే లేదు.**

**-మెడికల్ కౌన్సిల్ జిల్లాలోని అన్ని మండలాలలో సమగ్ర విచారణ జరిపి నకిలీ డాక్టర్లను నిర్మూలించాలి**









సూర్యపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 24:సూర్యాపేట జిల్లాలో యదేచ్ఛగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా ధనార్జనే ధ్యేయంగా 100 శాతం గ్యారెంటీ వైద్యం అంటూ నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తుంటే జిల్లా స్థాయి అధికారి ప్రతి మండలంలో మండల వైద్యాధికారి చేత విచారణ జరిపించి నకిలీ వైద్యులను నియంత్రించేలా చర్యలు తీసుకోవచ్చు. కానీ సూర్యపేట జిల్లాలో నకిలీ వైద్యులు పక్కన పెట్టు ప్రథమ చికిత్సల పేరుతో నర్సింగ్ హోమ్ లో పెట్టి స్వయంగా ఆర్ఎంపీలు , పీఎంపీలు సెలన్ బాటిల్స్ పెట్టి మరియు వైద్యం చేస్తుంటే చర్యలు తీసుకున్న దాఖలాలే లేవు వారి వైద్యానికి నిండు ప్రాణాలు బలైపోయిన వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో మళ్లీ ఎలాంటి క్లినిక్లు పెట్టకుండా చూసిన చరిత్ర సూర్యపేట జిల్లాలోనే లేదు.

గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేయడంతో అర్హత లేకుండానే 15 ఏళ్లుగా రేడియాలజిస్టుగా చలామణి అవుతున్న వారికి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయకుండానే స్కానింగ్ సెంటర్ల పర్మిషన్లను స్వయంగా డీఎంహెచ్ ఓ రెన్యువల్ చేయడం చర్చనీయాంశమైంది. ఫోర్జరీల సంతకాలతో మరో డాక్టర్ బాగోతం కూడా బయటపడ్డట్టు సమాచారం.

ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రాలలో అధిక సంఖ్యలో నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తూ పేషంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడటంతో పాటు వారిని ఉన్న కాడికి దోచుకోవడం పరిపాటిగా మారింది. మేనేజ్మెంట్ వ్యవస్థ పేరుతో డాక్టర్లను పిలిపించి క్లినిక్ లో పెట్టి అట్టి డాక్టర్లు ఉన్నా లేకున్నా స్వయంగా మేనేజ్మెంట్ వారే వైద్యం అందిస్తూ కనీసం బీఎస్సీ నర్సింగ్, జిఎన్ఎమ్ , ఏఎన్ఎం లాంటి కోర్సులను కూడా పూర్తి చేయని వారిని హాస్పటల్లో నియమించుకొని డాక్టర్ కంటే ముందే వీరే వైద్యం అందించి వైద్యం చేస్తున్న ఘటనలు చాలా జరుగుతున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాలలో సమగ్ర విచారణ జరిపి నకిలీ డాక్టర్లను నిర్మూలించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలని ప్రజల కోరుతున్నారు.

# సూర్యాపేటలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్



సూర్యాపేట జిల్లా యూరో (భారత శక్తి) ఏప్రిల్ 24:డ్రగ్స్, ధూమపానం, మద్యం, వినియోగం ప్రాణాంతకమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ, సమాజంలో మార్పులు తీసుకురావడానికి తన వంతు గా కృషి చేస్తున్నట్లు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ గురువారం తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సముదాయం వద్ద దినసరి కూలీలకువిస్తృతంగా మైకు ద్వారా ప్రచారం చేస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, బ్యానర్ తో నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అనే నినాదంతో అవగాహన కల్పించి మాట్లాడారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాలు, ప్రమాదకరమని వాటి నిర్మూలించాలని విస్తృతంగా ఇటీవల జరిగిన దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతరలో, మేళ్లచెరువు స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి, సమ్మక్క సారక్క జాతరలో ప్రచారం నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వలన ఇటీవలి కాలంలో ఎంతో మంది అనారోగ్యానికి గురై ఎంతోమంది మరణిస్తున్నారని చెప్పారు. వీటి వలన యువత పెడదారిన పడుతున్నారని వారిలో మార్పు రావడానికి తన వంతుగా కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తప్పవు : డి ఎం హెచ్వో గోపాల్ రావు



ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (భారత శక్తి) : జిల్లాలో నిబంధనలను పాటించని ప్రైవేటు హాస్పిటల్స్ పై చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రైవేట్ హాస్పిటల్స్ యజమాన్యంతో డి ఎం హెచ్వో సమావేశం నిర్వహించి మాట్లాడారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, నియమ నిబంధనలు పాటించాలని, హాస్పటల్ యందు ధరల పట్టికలు, సేవలందించే డాక్టర్ల పేర్లను వంటి బోర్డులను ఏర్పాటు చేయాలని, బయో- మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికెట్ లేని వారిపై ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్- 2010 ప్రకారం హాస్పిటల్స్ పై చర్య తీసుకోబడుతాయని, పది వేల రూపాయలు నుండి ఐదు లక్షల వరకు జరిమానా విధించబడతాయని తెలిపారు. పి.సి.పి.యన్.డి.టి ఆక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేయకూడదని పేర్కొన్నారు. ఏవైతే ప్రైవేట్ హాస్పిటల్స్ లింగ నిర్ధారణ చేసినట్లు తెలుస్తే వారిపై కఠిన చర్యలు తప్పన్నారు. ఎస్ ఓ స్వరూప రాణి: ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ లో చేసిన వైద్య సేవలను , హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో ప్రతి నెల 5 లోపు నమోదు చేయాలని అన్నారు . అనంతరం ప్రైవేట్ హాస్పిటల్ యజమాన్యానికి హెచ్. ఎం. ఐ .ఎస్ పోర్టల్ గురించి అవగాహన కల్పించారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసినప్పుడు పాజిటివ్ కేసెస్ నిర్ధారించేటప్పుడు తప్పనిసరిగా జిల్లా వైద్య కార్యాలయానికి సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి, తల్లి ఆరోగ్యం పోషణాధికారి డాక్టర్. శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం శిశు ఆరోగ్యం,వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్. రణధీర్ ,డెమో. సంపత్, కమ్యూనిటీ హెల్త్ అధికారి. పూర్ణ సంపత్ రావు, మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, డి ఈ ఓ నిఖిల్ ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ ఛలో వరంగల్ పిలుపునిచ్చిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 24: సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రజతోత్సవ సభ ఛలో వరంగల్ కార్ స్టిక్కర్ లను కార్యకర్తల వాహనాలకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అంటించారు. నియోజకవర్గం నుంచి వరంగల్ రజతోత్సవ సభకు వెళ్ళే ప్రతి వాహనానికి ఛలో వరంగల్ స్టిక్కర్ ఉండాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సభకు జనాలను తరలించాలని సంబంధిత కార్యకర్తలకు ఆదేశించారు.సభకు వెళ్ళే వాహనాలు, వాటి ఇంచార్జి లతో ఫోన్ లో మాట్లాడారు. కార్యకర్తలతో పాటే అదే బస్సు లో ఇంచార్జీలు వెళ్లాలి సూచించారు.కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, ఆర్ వెంకటేశ్వర్లు, పెరమళ్ళ నర్సింలు, గోవర్ధన్ నాయక్, సాబెర్,మల్లేశం, విఠల్, శ్రవణ్, విఠల్, జీవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# నిల్వ వున్న ఆహార పదార్థాలను ఉపయోగించు రెస్టారెంట్ ,ఫాస్ట్ ఫుడ్,బేకరీ లకు పెనాల్టీలు వేసిన మున్సిపల్ అధికారులు



సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి )ఏప్రిల్ 24:పురపాలక సంఘము పట్టణంలోని డీమార్ట్ సమీపంలో గల కావేరి రెస్టారెంట్ వారు నిల్వ వున్న మాంసం, చికెన్ ను మూతలు లేకుండా ఫ్రిజులో పెట్టి అట్టి వాటిని మరుసటి రోజు ఉపయోగించు చున్నందున మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది గురువారం స్పెషల్ డ్రైవ్ లో రెస్టారెంట్ ను తనిఖీ చేసి రూ 5000/- లు పెనాల్టీ వేయడం జరిగింది. అదే విధంగా రెస్టారెంట్ ప్రక్కన గల దిల్ కుష్ బేకరీ వారు పరిసరాలను పరిశుభ్రంగా వుంచనందున రూ 500/- పెనాల్టీ వేయడంతో పాటు రాఘవ ప్లాజా సమీపంలో గల గాయత్రి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ,స్పైసి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వారు గత రాత్రి నిల్వ వున్న ఆహారం (అన్నం ) ను ఫ్రిజ్ లో ఉంచి అట్టి దానిని ఫాస్ట్ ఫుడ్ చేసి విక్రయించుట డ్యామేజ్ ఆయిన గ్రుడ్లను బహిరంగంగా ఉంచి ఫాస్ట్ ఫుడ్ లో ఉపయోగించు చున్నందున గాయత్రి ఫాస్ట్ ఫుడ్ వారికి రూ 1000/- స్పైసీ ఫాస్ట్ ఫుడ్ వారికీ రూ 1000/- పెనాల్టీ వేయడం జరిగిందని సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అస్సిటెంట్ మస్కా పురం సురేష్, సిబ్బంది బాషుమియా, యాదగిరి,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలు

%అమరావతి, ఏప్రిల్ 24: పాలనలో ఏఐని వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు సచివాలయంలో నిర్వహించిన ఏఐ వర్క్‌షాప్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లో సేవలను డెలివరీ చేయొచ్చన్నారు. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఉంటుందని, త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని చెప్పుకొచ్చారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని చెప్పారు. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టాలన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలన్నారు. రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని తెలిపారు.

'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. 2 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామన్నారు. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలని వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

కాగా.. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు వర్క్‌షాప్‌కు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చించనున్నారు. గ్రామ స్థాయి నుంచి



రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలించనున్నారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ ఏర్పాటు చేశారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. అలాగే వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యూజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు పాల్గొన్నారు.



# భారాస రజతోత్సవ సభకు సమాయత్తం

వరంగల్: ఏప్రిల్ 234

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభకు ఉమ్మడి వరంగల్ భారాస శ్రేణులు సమాయత్తమవుతున్నాయి. భారీ జనసమీకరణపై దృష్టి పెట్టాలని అధినేత కేసీఆర్ సూచించిన నేపథ్యంలో.. క్షేత్రస్థాయిలో ఇప్పటికే కార్యకర్తలు, ముఖ్య నాయకులతో నియోజకవర్గాలు, మండలాల వారీగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సమీక్షలు నిర్వహించారు.

భారీగా ఏర్పాట్లు

అతిథుల ఆహ్వానం, ప్రొటోకాల్, పార్కింగ్, నీటి సరఫరా తదితరాలకు సంబంధించి మొత్తం 50 విభాగాలకు నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశారు. వాడవాడలా వాల్‌రైటింగ్‌లు రాయిస్తూ సభకు ఇంటికొకరు తరలివచ్చేలా కార్యకర్తలు, నాయకులు ప్రజలను కార్యోన్ముఖులను చేయాలని ముఖ్య నాయకులు సూచిస్తున్నారు. రోజుకో ముఖ్య నేత సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండగా నేతలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, సతీష్‌కుమార్ వారిని సమన్వయం చేస్తున్నారు.

రేపు కేటీఆర్ పర్యటన!

పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం ఎల్కతుర్తిలో సభ ఏర్పాట్లను పరిశీలించనున్నారు. ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే జిల్లాలు, నియోజకవర్గాల వారీగా సమీక్షలు జరపగా.. వాటి నివేదికలను పరిశీలించి తగిన సూచనలు చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రజలు సభకు తరలిరావడానికి వాహనాల కొరత లేకుండా ఆర్టీసీ, ప్రైవేటు పాఠశాలల బస్సులు, ఇతర వాహనాలను సమకూర్చుకునే దిశగా నాయకులతో ఆయన చర్చిస్తారని మాజీ ఎమ్మెల్యే ఒకరు వెల్లడించారు.

# పోక్సో కేసులో 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

వరంగల్ ఏప్రిల్ 24

ప్రేమ, పెళ్లి పేరుతో ఓ బాలికకు మాయమాటలు చెప్పి లొంగదీసుకొని, లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ హనుమకొండ జిల్లా మొదటి అదనపు జిల్లా కోర్టు, పోక్సో కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి బి.అపర్ణాదేవి సోమవారం తీర్పు చెప్పారు. బాధిత బాలికకు పరిహారం కింద ప్రభుత్వం నుంచి రూ.4 లక్షలు ఇప్పించాలంటూ జిల్లా న్యాయసేవాధికార సంస్థను ఆదేశించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని రవినగర్‌కు చెందిన ఆకుల సాంబ (29) హనుమకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి చర్చి వద్ద గల ఓ పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అదే పాఠశాలలో చదువుతున్న హసన్‌పర్తి మండలంలోని ఓ గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలికతో సాంబ పరిచయం పెంచుకొని ప్రేమ, పెళ్లి అంటూ దగ్గరయ్యాడు. 2019 అక్టోబరులో బాలిక దసరా సెలవులకు స్వగ్రామానికి వెళ్లగా.. అదే నెల 7న సాంబ కూడా వెళ్లి బాలికను బయటకు పిలిపించుకున్నాడు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బస్టాండుకు వచ్చిన బాలికను వేములవాడకు తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. తరవాత ఇంటికి చేరిన బాలిక.. జరిగిన విషయాన్ని ఇంట్లో చెప్పడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పట్లో హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అప్పటి కాజీపేట ఏసీపీ బి.రవీంద్రకుమార్ దర్యాప్తు చేసి, న్యాయస్థానంలో నేరారోపణ పత్రాన్ని దాఖలు చేశారు. కేసు విచారణలో నేరం రుజువు కావటంతో న్యాయస్థానం నిందితునికి పైవిధంగా శిక్ష విధించింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.రాజమల్లారెడ్డి వాదించగా.. కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై కె.పరమేశ్వరి, కానిస్టేబుల్ రవీందర్ పలువురు సాక్షులను న్యాయస్థానంలో హాజరు పర్చారు.

# ఇంటింటా సూర్య శక్తి.. భూతాపానికి విముక్తి

ఏటూరునాగారం,ఏప్రిల్ 24

బాలసముద్రం: కర్బన ఉద్గారాలు పెరిగిపోయి, వనాలు తరిగిపోయి, భూమి వేడెక్కుతోంది. భూతాపం పెరిగిపోతోంది. పర్యావరణం దెబ్బ తింటోంది. ఈ పెనుముప్పును ఎదుర్కొనేందుకు సూరీడే మన శక్తి కావాలి. సూరీడు సుర్రుమనకుండా చూడాలంటే ఆయన శక్తిని వినియోగించుకుందాం. నేడు ధరిత్రీ దినోత్సవం. మన శక్తి.. మన గ్రహం ప్రధాన అంశంగా సౌర విద్యుత్తు శక్తిని గణనీయంగా పెంచాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలో చూస్తే సౌర శక్తి వినియోగం తక్కువే. భూతాపం పెరగడంలో విద్యుత్తు వినియోగం పెరిగిపోవడం ఒక ప్రధానకారణం. మన వద్ద బొగ్గు ద్వారా అధికంగా ఉత్పత్తవుతోంది. ఉమ్మడి జిల్లాలో రోజువారీ వినియోగం సుమారు రెండు లక్షల యూనిట్లు ఉండగా ఇందులో ఎక్కువ థర్మల్ విదుత్తే ఉంటుంది. విద్యుదుత్పత్తికి బొగ్గు వినియోగం వల్ల కర్బన ఉద్గారాలు పెరిగిపోతున్నాయి. వాతావరణ కాలుష్యం ఏర్పడి భూమి వేడెక్కుతోంది. దీని నివారణకు సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటును ప్రోత్సహిస్తూ కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుం పథకాన్ని ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు నాంది పలికింది. సౌర విద్యుత్తును ప్రతి ఇంటా వినియోగిస్తే చాలా ఉపయుక్తంగా ఉంటుందని రెడ్కో ములుగు జిల్లా మేనేజరు మహేందర్ రెడ్డి తెలిపారు.



తరిగిపోతున్న వనాలతోనూ ముప్పు

భూతాపం పెరగడం వల్ల వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అకాల వానలకు, పెనుగాలులకు ఇదే ప్రధాన కారణం. గత ఏడాది ములుగు జిల్లాలో పెనుగాలులకు 332 ఎకరాల్లో 85 వేల చెట్లు నేలకూలాయి. ఇది మనకో గుణపాఠం కావాలి. భూతాపం పెరగడానికి మరో కారణం అడవుల నరికివేత ప్రధాన కారణం. ములుగులో 7,27,821 ఎకరాల్లో అడవులు విస్తరించి ఉన్నాయి. ఇందులో సుమారు 2.50 లక్షల ఎకరాల్లో అడవులు పోడైనట్లు అంచనా. ఇలా తరిగిపోతున్న వనాలతో పెనుముప్పు పొంచి ఉంది.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఆర్ఐ

చిల్పూర్, తండ్రి పేరిట ఉన్న భూమిని ఇద్దరు కుమారులకు మ్యుటేషన్ చేసే విషయంలో ఓ రైతు నుంచి రూ.26 వేలు తీసుకుంటూ ఆర్ఐ చీకటి వినీత్‌కుమార్ ఏసీబీ అధికారులకు చిక్కిన సంఘటన జనగామ జిల్లా చిల్పూర్‌లో సోమవారం చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చిల్పూర్‌కు చెందిన ఆవుల బుచ్చయ్య గతేడాది ఆగష్టులో మృతి చెందాడు. ఆయన పేరిట ఉన్న ఒక ఎకరం 23 గుంటల భూమిని తమ పేరిట మార్చుకునేందుకు ఆయన కుమారులు రాజయ్య, లింగయ్యలు ఫిబ్రవరిలో స్లాట్ బుక్ చేసుకున్నారు. ఈ మేరకు ఈ నెల 17న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వినీత్‌కుమార్ సదరు భూమిని పరిశీలించారు. దీనిపై తహసీల్దార్‌కు నివేదిక ఇచ్చేందుకు రూ.35 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.30 వేలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్న రాజయ్య, లింగయ్యలు గతంలో ఆర్ఐకి రూ.4 వేలు ఇచ్చారు. అనంతరం వారు ఈ నెల 19న ఏసీబీ అధికారులను కలిసి విషయాన్ని వివరించారు. ఏసీబీ అధికారుల సూచన ప్రకారం.. సోమవారం లింగయ్య ఆర్ఐకి రూ.26 వేలు ఇస్తుండగా అనిశా అధికారులు పట్టుకున్నారు. ఆర్ఐ విధుల్లో చేరిన ఆర్నెల్లలోనే ఏసీబీ అధికారులకు చిక్కడం గమనార్హం. వినీత్‌కుమార్‌ను మంగళవారం ఏసీబీ కోర్టులో హాజరు పర్చనున్నట్లు డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు.





# రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు..

మహబూబాబాద్, ఏప్రిల్ 24ఎద్దవంగర: జిల్లాలో ఐకేపీ, పీఏసీఎస్, జీసీసీ, మెప్మా ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పలు చోట్ల కాంటాలు వేసే సమయంలో రైతుల కష్టాన్ని నిర్వాహకులు దోచుకుంటున్నారు. ఒక్కో కేంద్రం వద్ద ఒక్కో విధంగా నిబంధనలను అమలు చేస్తూనే అధికంగా తూకం పెడుతున్నారు. ఒక బస్తాను 40.700 కిలోలు తూకం వేయాల్సింది. ఒక్కో చోట 41..మరో చోట 41.300 చొప్పున తూకం వేస్తున్నారు. అడ్డగోలు కాంటాలతో 50 కిలోల నుంచి క్వింటాలుకు పైగా నష్టపోతున్నామని.. ముఖ్యంగా సన్నాల విషయానికొస్తే ఆ ధాన్యానికి వచ్చే డబ్బులతో పాటు బోనస్‌ను కూడా కోల్పోవాల్సి వస్తుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిర్వాహకులు ఏమంటున్నారంటే: నిబంధనల ప్రకారం కాంటా వేసిన వెంటనే బస్తాలు మిల్లులకు తరలిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కనీసం రెండు రోజుల సమయం పడుతుండడంతో ఎండలకు బస్తాలోని ధాన్యం బరువు తగ్గి కేంద్రాల్లో తూకం వేసిన లెక్కల్లో తేడాలు వస్తున్నందున అధిక తూకం వేయాల్సి వస్తుందని చెబుతున్నారు

నిబంధనల ప్రకారం బస్తాలు తూకం వేసిన తర్వాత రైతులకు బాధ్యత ఉండదు. కొనుగోలు చేసిన నిర్వాహకులదే పూర్తి బాధ్యత. కానీ, కేంద్రాల నుంచి మిల్లుకు తరలేవరకు రైతునే బాధ్యుడిని చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ రెక్కల కష్టాన్ని దోచుకుంటున్నారు.

అధికారులు దృష్టిసారిస్తేనే: పౌరసరఫరాలశాఖ అధికారులు, ఆయా కేంద్రాల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో కేంద్రాల్లో జరుగుతున్న తూకాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. అదనపు తూకాలపై ప్రత్యేక దృష్టిసారించి వాటిని అరికట్టి తమకు ప్రయోజనం కలిగేలా చూడాలని కర్షకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ విషయమై పౌరసఫరాలశాఖ మేనేజర్ కృష్ణవేణిని వివరణ కోరగా అధిక తూకాలపై డీఎస్‌వోకు ఫిర్యాదు చేస్తే సంబంధిత కేంద్రాల్లో విచారణ చేసి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు.

2.10 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని యాసంగి వరిసాగు చేశాను.చేతికొచ్చిన ధాన్యాన్ని పెద్దవ్వగరలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో పోశాను. నిబంధనల ప్రకారం తేమశాతం ఉండడంతో నిర్వాహకులు ఒక్కోబస్తాను 41.300 చొప్పున కాంటా వేశారు. బస్తాకు 600 గ్రాముల ఎక్కువ తూకం ఎందుకు వేస్తున్నారని అడిగితే పట్టించుకోలేదు. 210 బస్తాల ధాన్యంలో అధిక తూకం వల్ల సుమారు క్వింటాలు వరకు నష్టపోవాల్సి వస్తుందని లచ్చు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇక్కడ తూకం యంత్రంలో 41.300 కిలోలో చూపిస్తున్నది పెద్దవంగర ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలోనిది. నిబంధనల ప్రకారం బస్తా బరువును కలుపుకొని ఒక్కో బస్తాను 40.700 కిలోలు తూకం వేయాలి. నిర్వాహకులు ఒక బస్తాకు 600 గ్రాములు చొప్పున అధికంగా కాంటా పెడుతున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నర్సింహులపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనూ నిర్వాహకులు 41.300 చొప్పున ఒక్కో బస్తా తూకం వేస్తున్నారు. అధిక తూకం ఎందుకు వేస్తున్నారని అడిగితే పొంతన లేని సమాధానం చెబుతున్నారని కర్షకులు వాపోతున్నారు.

# ఆస్తి పన్ను వసూళ్లలో భేష్



భూపాలపల్లి, : ప్రతి మున్సిపాలిటీకి ఆస్తి పన్ను వసూలు ద్వారా సమకూరే నిధులతోనే పలు అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్యం, తదితర నిర్వహణకు నిధులు ఉపయోగిస్తారు. అయితే ఆస్తి పన్ను వసూలు ద్వారా జమవుతున్న నిధులు సరిపోక అనేక మున్సిపాలిటీల్లో ఆశించిన మేరకు సదుపాయాలు కల్పించలేకపోతుంటారు. మరికొన్ని పురపాలికల్లో నిధులు కొరత కారణంగా పారిశుధ్య కార్మికుల వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదు. ప్రధాన ఆదాయ వనరులైన ఆస్తి పన్ను వసూలుకు అధికారులు ప్రత్యేక దృష్టిసారిస్తుంటారు. భూపాలపల్లి పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్ను వసూలు ఐదేళ్లుగా పరిశీలిస్తే.. గత ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా 75 శాతం వరకు వసూలు చేసి రికార్డు సృష్టించారు. ముఖ్యంగా మున్సిపాలిటీ కమిషనర్ బి.శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, బిల్లు కలెక్టర్ల చొరవ కారణంగానే గతంలో ఎప్పుడూ వసూలు చేయని విధంగా గత(2024-25) ఆర్థిక సంవత్సరంలో రూ.4.08 కోట్ల వరకు ఆస్తి పన్ను వసూలైంది. సింగరేణి అందించే నష్టపరిహారం కోసం వెలసిన కొన్ని అక్రమ కట్టడాలకు గతంలో ఇచ్చిన ఇంటి నంబర్లను రద్దు చేయడంతో అసెస్‌మెంట్ల సంఖ్య తగ్గింది.

# అక్రమ పునాదులపై అదనపు అంతస్తులు

నర్సంపేట(వరంగల్),ఏప్రిల్ 24

మున్సిపల్ నిబంధనలు తుంగలో తొక్కి నర్సంపేట పట్టణంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు తాఖీదులు ఇస్తూ.. మీనమేషాలు లెక్కిస్తున్నారు. రాజకీయ నాయకులు, పలుకుబడి ఉన్న వ్యక్తులు కనీస ప్రమాణాలు పాటించకుండా సెట్బ్యాక్ వదలకుండా జోరుగా నిర్మాణాలు చేస్తున్నా.. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నర్సంపేటకు చెందిన వారు మాదన్నపేట రోడ్డులోని అసైన్డ్ భూమిలో కొనుగోలు చేసిన స్థలంలో గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణానికి పిల్లర్లు కట్టారు. 2023 నవంబరు 11న దీనికి అనుమతులు లేవని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కూల్చివేశారు.

అధికారులు ముడుపులకు ఆశపడి అక్రమ కట్టడాల జోలికి వెళ్లడం లేదనే ఆరోపణలున్నాయి. 2023లో మాదన్నపేట మార్గంలోని అసైన్డ్ భూమిలో అనుమతి లేకుండా పెద్ద భవనం నిర్మించినా.. పట్టించుకోలేదు. కొందరు ఆన్‌లైన్‌లో నామమాత్రంగా అనుమతులు పొంది తర్వాత అదనపు అంతస్తులు కడుతున్నారు.

కన్నెత్తి చూడని అధికారులు..

నర్సంపేట పట్టణంలోని 17వ వార్డు పరిధిలో గతేడాది పురపాలక సంఘం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా రాజకీయ నాయకుల అండతో నిర్మాణం చేపట్టారు. దీనికి తాఖీదులిచ్చామని అక్రమ కట్టడాలను తొలగిస్తామని చెప్పిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు.నర్సంపేట పట్టణం 17వ వార్డులో అనుమతులు లేకుండా ఇళ్లు నిర్మించినా.. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇదే అదనుగా భావించి ఇటీవల మరో నలుగురు నిర్మాణాలు చేపట్టారు. రెడ్డి వేడుకల మందిరం సమీపంలో ఒకరు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసినా.. స్పందించడం లేదు. అసైన్డ్ భూములు, గ్రీన్‌ల్యాండ్స్, ఏజెన్సీ సర్వే నంబర్లలో నిర్మాణాలు నిషేధం ఉన్నా.. గృహ, వాణిజ్య సముదాయాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.

అక్రమ నిర్మాణాల కట్టడికి ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ జాడ లేకుండా పోయింది. ఈ విషయమై పట్టణ ప్రణాళికాధికారి (టీపీవో) వీరస్వామిని వివరణ కోరగా.. ఇద్దరికి తాఖీదులు ఇచ్చామని వారి సమాధానంతో తదుపరి చర్యలు ఉంటాయన్నారు. వీటిపై టాస్క్‌ఫోర్స్ కమిటీకి నివేదించినట్లు పేర్కొన్నారు.

# భారీగా దిగొచ్చిన బంగారం ధరలు..
## దాదాపు రూ.3వేలు తగ్గిన పసిడి



దిల్లీ: అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర (%+శీశ్రీస్రాతీఅషెవ%) రూ.98,700గా ఉంది. అటు వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది.మంగళవారం నాటి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది.చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు లాభాలను ద్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. "వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చు" అని కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ కేడియా అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.


# మధ్యస్థాయి టెక్ కంపెనీల జీసీసీల్లో
## బెంగళూరు, హైదరాబాద్ జోరు



హైదరాబాద్: మనదేశంలో టెక్నాలజీ పరిశ్రమ విస్తరణలో మధ్య స్థాయి కంపెనీల జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)లు క్రియాశీలక పాత్ర పోషించనున్నట్లు నాస్కామ్-జిన్నోవా నివేదిక అభిప్రాయపడింది. ఏటా 100 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల (సుమారు రూ.860-8600 కోట్ల) టర్నోవర్ ఉన్న మధ్యస్థాయి టెక్ కంపెనీలు ఏర్పాటు చేసే గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాలను మధ్యస్థాయి మార్కెట్ జీసీసీలుగా గుర్తిస్తున్నారు. ఈ తరహా జీసీసీలు అధిక విలువ కలిగిన సేవలు, ప్రత్యేక కార్యకలాపాలపై దృష్టి కేంద్రీకరిస్తాయి. ఈ కేంద్రాల నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 480 మధ్యస్థాయి కంపెనీల జీసీసీలు ఉన్నాయి. ఈ కంపెనీలకు ఉన్న 680 కేంద్రాల్లో 2.10 లక్షల మంది నిపుణులు పనిచేస్తున్నారు. రెండేళ్లలోనే కొత్తగా 45 మధ్య స్థాయి కంపెనీల జీసీసీలు మనదేశంలో ఏర్పాటయ్యాయి. 74% ఈ నగరాలకే: ప్రధానంగా బెంగళూరు, హైదరాబాద్, ఎన్‌సీఆర్ దిల్లీ, చెన్నై నగరాల్లో ఇవి అధికంగా ఏర్పాటవుతున్నాయి. కొత్తగా ఏర్పాటయ్యే కేంద్రాల్లో 74% ఈ నగరాలకే వస్తున్నాయి. బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో టెక్నాలజీ నిపుణుల లభ్యత అధికంగా ఉండటంతో, అధిక సంఖ్యలో కొత్త కేంద్రాలను ఈ రెండు నగరాలు ఆకర్షించగలుగుతున్నాయి. ఈ అంశాలు కీలకం: తీసుకున్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం, ప్రత్యేక నైపుణ్యాలు, అధిక ప్రభావాన్ని చూపించడం వంటివి భవిష్యత్తులో జీసీసీల విస్తరణను నిర్దేశిస్తాయి కానీ, జీసీసీ ఎంత పెద్దదనేది ముఖ్యమైన అంశం కాదని నాస్కామ్ అధ్యక్షుడు రాజేష్ నంబియార్ పేర్కొన్నారు. నైపుణ్యం కల మానవ వనరులను ఆకట్టుకోవడంలో మధ్యస్థాయి కంపెనీల జీసీసీలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ఈ నివేదిక విశ్లేషించింది. అంకుర సంస్థలు, విద్యా సంస్థలు, టెక్నాలజీ సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకోవడంలోనూ ఈ జీసీసీలు క్రియాశీలకంగా వ్యవహరించలేని పరిస్థితి ఉన్నట్లు పేర్కొంది. ఈ పరిమితులున్నా, ఈ విభాగం మనదేశంలో అధిక వృద్ధి సాధిస్తోంది. భవిష్యత్తు వృద్ధి అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మధ్యస్థాయి మార్కెట్ విభాగానికి చెందిన టెక్ కంపెనీలు 1.30 - 1.50 లక్షలున్నాయి. అమెరికా, బ్రిటన్, జర్మనీ, జపాన్ దేశాలకు చెందిన సాఫ్ట్‌వేర్, ఇంటర్నెట్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్ కంపెనీలు ఇందులో ఎక్కువ. ఎ

# ఏఐ ఆధారిత ఉద్యోగాలకు గిరాకీ

ముంబయి: దేశీయ ఉద్యోగ విపణిలో కృత్రిమ మేధ (ఏఐ)కు ప్రాధాన్యం పెరుగుతోందని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ నివేదిక వెల్లడించింది. ఏఐ సంబంధిత ఉద్యోగాలకు తాజా ఉత్తీర్ణుల (ఫ్రెషర్స్)ను ఎంపిక చేసుకునేందుకు ఉద్యోగ సంస్థలు ముందుకొస్తున్నాయని పేర్కొంది. 2025 జనవరి-జూన్‌లో 74 శాతానికి పైగా కంపెనీలు ఫ్రెషర్స్‌ను నియమించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని 'కెరీర్ అవుట్‌లుక్' నివేదికలో టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ తెలిపింది. దేశ వ్యాప్తంగా 649 యజమాన్య సంస్థలను సర్వే చేసి ఈ నివేదికను రూపొందించినట్లు వివరించింది. పట్టా కాదు.. నైపుణ్యమే కీలకంకంపెనీల నిర్వాహకులు డిగ్రీ పట్టాల ఆధారంగా నియామకాలు చేయదలచుకోవడం లేదు. డేటా విజువలైజేషన్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్ వంటి రంగాల్లో నైపుణ్యాలున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నారు. 'ఫ్రెషర్లు అధిక ప్రభావవంత ఉద్యోగాల్లోకి అడుగుపెట్టడానికి, పరిశ్రమల్లో ఆవిష్కరణలకు కీలక చోదకులుగా మారడానికి ఈ మార్పు అద్భుతంగా ఉపయోగ పడుతుంద'ని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ హెడ్ ఆఫ్ ఎంప్లాయిబిలిటీ బిజినెస్ అండ్ సీఓఓ జైదీప్ కేవాల్‌రమణి వెల్లడించారు. ఇ-కామర్స్, టెక్నాలజీ అంకురాల నిర్వాహకుల్లో 70% మంది కూడా తాజా ఉత్తీర్ణులను నియమించుకోవాలని యోచిస్తున్నారు. తయారీ రంగంలో 66%, ఇంజినీరింగ్-మౌలిక సదుపాయాల రంగంలో 62% మంది నిర్వాహకులూ ఫ్రెషర్స్‌ను నియమించుకోవాలని చూస్తున్నారని




నివేదిక వెల్లడించింది.

బెంగళూరు, ముంబయి, చెన్నై వంటి నగరాలు కీలక ఉపాధి కేంద్రాలుగా ఉన్నాయి. ఈ నగరాల్లో నియామక అవకాశాలు వరుసగా 78%, 65%, 57 శాతంగా ఉన్నాయి.రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, పర్ఫార్మెన్స్ మార్కెటింగ్, నెట్‌వర్క్ సెక్యూరిటీ, ఫైనాన్షియల్ రిస్క్ అనాలిసిస్‌ను అర్థం చేసుకునే ప్రతిభను కంపెనీలు కోరుకుంటున్నాయి.అవసరమైన టెక్నాలజీ టూల్స్‌లో ప్రొడక్టివిటీ అండ్ కొలాబరేషన్ టూల్స్ (83%), ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ (73%), డేటా విజువలైజేషన్ టూల్స్ (64%)కు యజమానులు ప్రాధాన్యం ఇస్తున్నారు.

# రూ. కోటి సంపాదించాలంటే..

క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్)లో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో మంచి లాభాలు వస్తాయి. ఇది ఎప్పుడూ వినే మాటే ఇది. ఆర్థిక ప్రణాళికలో సిప్ ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. ఇది కొంతమేరకు నిజమే.క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్)లో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో మంచి లాభాలు వస్తాయి. ఇది ఎప్పుడూ వినే మాటే ఇది. ఆర్థిక ప్రణాళికలో సిప్ ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. ఇది కొంతమేరకు నిజమే. కానీ, ఇక్కడ ముఖ్యమైన ప్రశ్న మరోటి ఉంది. నెలకు ఎంత మొత్తం సిప్ చేస్తే మంచిది? దీనికి సమాధానం అందరికీ ఒకటిగా ఉండదు. అవసరాన్ని బట్టి, దీర్ఘకాలిక లక్ష్యంతో, తగిన మొత్తాన్ని పెట్టుబడి పెట్టినప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. మీరు కోటీశ్వరులు కావాలనుకుంటున్నారా? ఇది ఏమంత కష్టం కాదు. ఉండాల్సిందల్లా కాస్త ఆర్థిక క్రమశిక్షణ. మంచి పథకాలను ఎంచుకోవడం, వీలైనంత దీర్ఘకాలం కొనసాగడం ఇదే మనం చేయాల్సింది. ఉదాహరణకు నెలకు రూ.20,000 పెట్టుబడి పెట్టాలని అనుకున్నారనుకోండి. అప్పుడు 12 శాతం వార్షిక సగటు రాబడి అంచనాతో 16 ఏళ్లలో రూ.1,09,16,193 జమ చేయొచ్చు.ఇంత మొత్తం మదుపు చేయలేం అనుకున్నారనుకోండి.. ముందుగా రూ.10వేలతో పెట్టుబడి ప్రారంభించండి. దీన్ని ఏటా 10 శాతం చొప్పున పెంచుకుంటూ వెళ్లండి. అప్పుడు సగటు రాబడి 12 శాతం అంచనాతో 17 ఏళ్లలో రూ.1,15,63,706 మీ చేతిలో ఉండే అవకాశాలున్నాయి. చాలామంది సిప్‌ను రూ.2,000 లేదా



రూ.3,000లతోనూ ప్రారంభిస్తుంటారు. తక్కువ ఆదాయం ఉన్నవారు కనీసం ఇలానైనా పెట్టుబడులు ప్రారంభించాలి. కానీ, ఆదాయం రూ.50వేలు దాటిన వారు కచ్చితంగా నెలకు రూ.8,000-రూ.10,000 వరకూ సిప్ ద్వారా మదుపు చేయాలనే నియమం పెట్టుకోవాలి. ఆదాయం పెరిగినప్పుడల్లా ఆ మేరకు సిప్ పెట్టుబడులు పెంచుకోవాలి.ఎంత మదుపు చేయాలి అనేది మన నియంత్రణలో ఉంటుంది. ఎంత రాబడి వస్తుందనేది మన చేతుల్లో ఉండదు. అది పూర్తిగా మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది. స్వల్పకాలంలో మార్కెట్ హెచ్చుతగ్గులు అధికంగా ఉంటాయి. వీటికి భయపడితే.. దీర్ఘకాలంలో వచ్చే రాబడి ఫలాలను కోల్పోతాం.

# అమెరికాకే కాదు అంతర్జాతీయ ఆర్థికానికీ దెబ్బే

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవలంబిస్తున్న టారిఫ్ విధానంతో ఏర్పడిన అనిశ్చితి కారణంగా అమెరికా, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ వృద్ధి అధ్వానంగా మారే ప్రమాదం ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎమ్ఎఫ్) అంచనా వేసింది. ప్రపంచ వృద్ధి అంచనాలివీ: ఈ ఏడాదిలో ప్రపంచ ఆర్థిక వృద్ధి 2.8 శాతానికి పరిమితం కావొచ్చని 'వరల్డ్ ఎకనమిక్ అవుట్‌లుక్'లో ఐఎమ్ఎఫ్ పేర్కొంది. జనవరిలో అంచనా వేసిన 3.3 శాతంతో పోలిస్తే ఇది 0.5% తక్కువ. 2026లో 3.3% వృద్ధి లభిస్తుందని గతంలో అంచనా వేయగా, ఇప్పుడు 3 శాతానికి సవరించింది. అమెరికాలో మాంద్యం రాకపోయినా..: అమెరికా ఆర్థిక వృద్ధి ఈ ఏడాది 1.8 శాతమే ఉంటుందని తెలిపింది. అంతక్రితం అంచనా 2.7 శాతంగా ఉంది. 2024 వృద్ధి రేటుతో పోల్చినా తాజా అంచనా 1% తక్కువే. అయితే అమెరికా మాంద్యంలోకి వెళుతుందని మాత్రం ఐఎమ్ఎఫ్ భావించడం లేదు. కరోనా సమయం మాదిరి సరఫరా వైపు ఇబ్బందులను ఆ దేశం ఎదుర్కోవచ్చని తెలిపింది. ద్రవ్యోల్బణం ఈ ఏడాది చివరకు 3 శాతానికి చేరొచ్చనీ అంచనా వేసింది. జేపీ మోర్గాన్ ఆర్థికవేత్తలు మాత్రం అమెరికా మాంద్యంలోకి వెళ్లడానికి అవకాశాలు 60 శాతంగా ఉన్నాయని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఫెడరల్ రిజర్వ్ సైతం ఈ ఏడాది అమెరికా వృద్ధి 1.7 శాతానికి బలహీనపడుతుందని అంచనా వేసింది. మనం సరికొత్త శకంలోకి మనం అడుగుపెడుతున్నామని



ఐఎమ్ఎఫ్ ముఖ్య ఆర్థికవేత్త పియర్రీ-ఒలివర్ గోరించాస్ పేర్కొన్నారు. భారత్ సహా ఇతర దేశాలపై ఐఎమ్ఎఫ్ అంచనాలివీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధిరేటు 6.2 శాతంగా ఉండొచ్చని సంస్థ పేర్కొంది. గత అంచనా 6.5%. 2026-27లోనూ 6.2 శాతం వృద్ధితో సాగొచ్చు. ప్రైవేటు వినియోగం, గ్రామీణ గిరాకీ ఇందుకు దోహద పడనున్నాయి. చైనా మరింత మందగమనంలోకి వెళ్లనుంది. ఈ ఏడాది, వచ్చే ఏడాది 4% వృద్ధినే నమోదు చేయొచ్చు. అంతక్రితం అంచనాలతో పోలిస్తే ఇవి 0.5% తక్కువ. ఐరోపా ప్రాంతం(ఈయూ) ఈ ఏడాది 0.8%, వచ్చే ఏడాది 1.2% వృద్ధి చెందొచ్చు.

# ఆస్తులపై రుణం , వ్యక్తిగత రుణం

జీవితం అనూహ్యమైంది. కొన్నిసార్లు అవసరాలు, ఖర్చులు మన అంచనాలకు మించి అవుతుంటాయి. అటువంటి సందర్భాల్లో రుణం తీసుకోక తప్పదు. ప్రస్తుతం రుణాలకు సంబంధించి మార్కెట్లో అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. బ్యాంకులు ఇప్పుడు వినియోగదారుల విభిన్న అవసరాలు, ప్రాధాన్యతలు గుర్తించి వివిధ రకాల రుణాలను అందిస్తున్నాయి. రుణం కోసం ఆలోచించేటప్పుడు సెక్యూరిటీల(ఆస్తుల)పై రుణం తీసుకోవాలా లేదా వ్యక్తిగత రుణం తీసుకోవాలా అనేది మీకు ఆ సమయంలో ఉండే పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మీ అవసరాలకు ఏ క్రెడిట్ సౌకర్యం సరిపోతుందో నిర్ణయించడంలో వాటి వ్యత్యాసాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మీకు తగిన రుణాన్ని ఎంపిక చేసుకోవడానికి ఈ రెండు రుణాలపై కొన్ని ముఖ్యమైన విషయాలను తప్పక తెలుసుకోవాలి. అవేంటో ఇక్కడ చూద్దాం.

సెక్యూరిటీలపై రుణంమీ ఆర్థికపరమైన ఆస్తులను తాకట్టు పెట్టడం ద్వారా రుణం తీసుకోవచ్చు. ఉదాహరణకు, స్టాక్స్, బాండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు లేదా ఇతర ఆస్తులను హామీగా ఉంచి రుణం తీసుకోవచ్చు. మీరు వాటిని విక్రయించకుండా/రద్దు చేయకుండా తాత్కాలికంగా ఏదైనా ఆర్థిక సంస్థ/బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం తీసుకోవచ్చు. అయితే, మీరు ఆ రుణాన్ని పూర్తిగా చెల్లించే వరకు బ్యాంకు ఈ సెక్యూరిటీలను తన వద్ద భద్రపరుస్తుందని మీరు గుర్తుంచుకోవాలి. మీరు హామీగా ఉంచిన ఆస్తి విలువపై 50% నుంచి 90% మధ్య రుణాన్ని పొందే అవకాశం ఉంటుంది. రుణ మొత్తం అనేది బ్యాంకును బట్టి కూడా ఆధారపడి ఉంటుంది. ఈ రుణాలపై కొన్ని ప్రముఖ బ్యాంకులు 8 శాతం నుంచి 14 శాతం వరకు వడ్డీ వసూలుజేస్తున్నాయి.

వ్యక్తిగత రుణాల వడ్డీ రేట్లతో పోలిస్తే బ్యాంకులు ఈ రుణాలపై తక్కువ వడ్డీ రేట్లను విధిస్తాయి. అంతేకాకుండా, వివిధ సెక్యూరిటీలకు..అంటే మ్యూచువల్ ఫండ్లు, షేర్లపై లాభ/నష్టాలు యథాతదంగా అమలవుతూనే ఉంటాయి. మన సెక్యూరిటీలు తాకట్టులో ఉన్నప్పటికీ, స్టాక్స్‌పై డివిడెండ్లు వచ్చినప్పుడు అవి మన బ్యాంకు ఖాతాకు క్రెడిట్ అవుతుంటాయి. అంటే, వివిధ సెక్యూరిటీలు తాకట్టుగా ఉన్నప్పటికీ, మార్కెట్లకనుగుణంగా హెచ్చుతగ్గులకు గురవుతుంటాయి. మీకు నగదు అవసరం పడినప్పుడు బలమైన పోర్ట్‌ఫోలియో ఉండి కూడా, దాన్ని రద్దు చేయకూడదనుకుంటే సెక్యూరిటీలపై రుణం మంచి ఎంపిక కావచ్చు. ఈ రుణంతో, మీ పెట్టుబడులను అలాగే కొనసాగిస్తూ రుణాన్ని పొందవచ్చు. ఈ రుణానికి అర్హత పొందడానికి మీ క్రెడిట్ స్కోరు అంత ముఖ్యమైన అంశం కాదు. రుణాన్ని ముందస్తుగా చెల్లించినప్పుడు బ్యాంకులు ఎటువంటి జరిమాన, ఛార్జీలు వసూలు చేయవు. %జువీ×% చెల్లించే కాలవ్యవధి చాలా సరళంగా ఉంటుంది.ఇబ్బందులు

సెక్యూరిటీలపై రుణం మొత్తం..తాకట్టు పెట్టిన ఆస్తుల విలువను బట్టి ఆధారపడి ఉంటుంది. ఒకవేళ మార్కెట్లో హెచ్చు, తగ్గులు ఉన్నప్పుడు వీటిని విక్రయించాలనుకుంటే వీలుపడదు. ఎందుకంటే రుణం తీరేవరకు సెక్యూరిటీ పత్రాలు బ్యాంకుల వద్ద లాక్ అయి ఉంటాయి. ఈ సెక్యూరిటీలపై మార్కెట్లకు అనుగుణంగా లాభాలొస్తే పర్వాలేదు. నష్టాలు వచ్చినప్పుడు వాటిని రుణగ్రహీత ఏం చేయలేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో రుణగ్రహీత ఆర్థికంగా నష్టపోవచ్చు. రుణ మొత్తం సెక్యూరిటీ విలువపై ఆధారపడి ఉన్నందున, డాక్యుమెంటేషన్ ప్రక్రియ ఎక్కువగానే ఉంటుంది. వివిధ పత్రాలు తనిఖీ చేయాల్సి ఉంటుంది కాబట్టి, రుణ ప్రక్రియకు కాస్త ఎక్కువ సమయం పడుతుంది.వ్యక్తిగత రుణంఈ రుణంపై ఎటువంటి పూచీకత్తును అందించాల్సిన అవసరం లేదు. కానీ, మెరుగైన క్రెడిట్ స్కోరు తప్పనిసరి. పూచీకత్తుకు బదులుగా, బ్యాంకులు దరఖాస్తుదారుడి రుణ అర్హతను అంచనా వేస్తాయి. ఇది దరఖాస్తుదారుడి క్రెడిట్ చరిత్ర, ఆదాయం, తిరిగి చెల్లించే సామర్థ్యం ఆధారంగా జరుగుతుంది. మీరు వివిధ వ్యక్తిగత ఆర్థిక అవసరాల కోసం వ్యక్తిగత రుణాన్ని ఖర్చు పెట్టవచ్చు. ఉదాహరణకు, మీరు అత్యవసర వైద్య అత్యవసర పరిస్థితిలో ఉన్నప్పుడు, మీ ఇంటిని పునరుద్ధరించాలనుకున్నా, విద్యకు ఖర్చుపెట్టాలనుకున్నా, ఏవైనా వినియోగ వస్తువుల కొనుగోలు, వివాహం కోసం, ఇప్పటికే ఉన్న రుణాన్ని ఏకీకృతం చేయడం, ప్రయాణాలు, వివిధ వేడుకల ఖర్చులకు వ్యక్తిగత రుణం మీకు ఉపయోగపడుతుంది. రుణ మొత్తం రూ.20 వేల నుంచి సుమారు రూ.40 లక్షల వరకు కూడా పొందే అవకాశం ఉంది. రుణాన్ని చెల్లించే కాలవ్యవధి 12 నెలల నుంచి 60 నెలల వరకు ఉంటుంది. ఈ రుణాలపై కొన్ని ప్రముఖ బ్యాంకులు 10 శాతం నుంచి 18 శాతం వరకు వడ్డీ వసూలుజేస్తున్నాయి.

ప్రయోజనాలువ్యక్తిగత రుణాలు పొందడానికి ఎటువంటి పూచీకత్తును అందించాల్సిన అవసరం లేదు.

# ఏథర్ ఎనర్జీ రూ.2,981 కోట్ల
## ఐపీఓ.. ధరల శ్రేణి వివరాలు ఇవే



ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపీఓ ధరల శ్రేణిని ప్రకటించింది. రూ.2,981 కోట్ల ఐపీఓకు సంబంధించి ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.304-321గా పేర్కొంది. ఏప్రిల్ 28 నుంచి 30 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 25న విండో తెరుచుకోనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెయిన్ బోర్డు నుంచి పబ్లిక్ ఆఫర్‌కు వస్తున్న తొలి ఐపీఓ ఇదే కావడం గమనార్హం.ఏథర్ ఎనర్జీ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూలో తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,626 కోట్లు సమీకరించనుంది. దీంతోపాటు 1.1 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ప్రమోటర్లు, వాటాదారులు తమ వాటాలను ఆ మేర తగ్గించుకోనున్నారు. రూ.11,956 కోట్ల విలువ వద్ద మొత్తం రూ.2,981 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించేందుకు కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను మహారాష్ట్రలోని ద్విచక్ర వాహన ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రుణాన్ని తగ్గించుకునేందుకు కంపెనీ వినియోగించుకోనుంది. కొంత మొత్తాన్ని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సామర్థ్యాలు పెంచుకోవడానికి వినియోగించబోతోంది.ఐపీలో భాగంగా 75 శాతం షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కంపెనీ కేటాయించింది. 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు (, 10 శాతం షేర్లను రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేసింది. యాక్సిస్ క్యాపిటల్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్, జేఎం ఫైనాన్షియల్, నొమురా బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మరో విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. గతేడాది రూ.రూ.6,415 కోట్లను ఐపీఓ ద్వారా సమీకరించింది.

# నేను పాకిస్థానీని కాదు.. ప్రభాస్ హీరోయిన్ పోస్ట్



: కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని ( యావద్భారతం ఖండించింది. ఈ దాడి నేపథ్యంలో దాయాది పాకిస్థాన్‌తో సంబంధాలపై భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోన్న విషయం తెలిసిందే. అయితే పాకిస్థాన్ నటీనటులు మన సినిమాల్లో నటించడానికి వీల్లేదంటూ నెట్టింట పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. దీంతో ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో హీరోయిన్ ఇమాన్వీ ఎస్మాయిల్ ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారారు. ఆమె పాకిస్థానీ అంటూ.. ఆమెను తీసుకోవద్దంటూ పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. ఈ విషయంపై ఇమాన్వీ క్లారిటీ ఇచ్చారు. తాను పాకిస్థానీ నటిని కాదని స్పష్టంచేస్తూ పోస్ట్ పెట్టారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

''నాకు, నా కుటుంబానికి సంబంధించిన కొన్ని తప్పుడు వార్తలు నెట్టింట ప్రచారం అవుతున్నాయి. నేను పాకిస్థానీని కాదు. నాకు, నా కుటుంబంలోని ఎవరికీ ఆ దేశంతో సంబంధాలు లేవు. నాపై ద్వేషాన్ని కలిగించాలనే ఏకైక ఉద్దేశంతో ఇలాంటి వార్తలు ప్రచారం చేస్తున్నారు. కొన్ని పేరున్న వార్తా సంస్థలు కూడా నా విషయంలో కనీస పరిశోధనలు చేయకుండా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయి" అని పేర్కొన్నారు.

''నేను భారత అమెరికన్‌ని అని గర్వంగా చెబుతాను. హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లిష్ మాట్లాడగలను. లాస్ ఏంజెలెస్‌లో పుట్టాను. నా తల్లిదండ్రులు అమెరికాకు వలసవెళ్లి.. అక్కడి పౌరులుగా మారారు. నేను చదివింది కూడా అక్కడే. చదువు పూర్తయిన తర్వాత నటిగా, కొరియోగ్రాఫర్‌గా, డ్యాన్సర్‌గా కెరీర్‌ను ప్రారంభించాను. ఈ రంగంలో ఎంతోకాలం కొనసాగిన తర్వాత భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పనిచేసే అవకాశాలను అందుకున్నాను. ఈ విషయంలో ఎంతో ఆనందంగా ఉన్నాను. సినిమా నా జీవితంపై గొప్ప ప్రభావాన్ని చూపింది. భారతీయత, భారత సంస్కృతి నా రక్తంలోనే ఉంది. సోషల్ మీడియాను మంచి కోసం ఉపయోగించండి'' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఉగ్రదాడి ఘటన దారుణమని మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

తన డ్యాన్స్, స్టైల్‌తో సోషల్ మీడియాలో ఎంతోమంది ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్నారు ఇమాన్వీ. దీంతో ప్రభాస్– హను రాఘవపూడి కాంబోలో రానున్న సినిమాలో అవకాశాన్ని అందుకున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమంలోనూ ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది.



# మహేశ్ - రాజమౌళి సినిమా లీక్స్.. స్పందించిన హీరో

స్టార్ హీరో మహేశ్ బాబు ప్రధాన పాత్రలో దర్శక ధీరుడు రాజమౌళి ఓ సినిమాను () తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. భారీ స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇటీవల ఒడిశాలో దీని షూటింగ్ జరుగుతోన్న సమయంలో కొన్ని విజువల్స్ నెట్టింట లీక్ అయ్యాయి. ఈ లీక్స్‌పై తాజాగా హీరో నాని మాట్లాడారు. ఇలాంటి పనులు చేయడానికి ఎన్నో అడ్డదారులు ఉన్నాయన్నారు.

"రాజమౌళి లాంటి గొప్ప దర్శకుడి చిత్రమంటే వేల మంది జూనియర్ ఆర్టిస్టులు వర్క్ చేస్తుంటారు. ప్రతి విభాగంలోనూ వందల మంది ఉంటారు. అన్ని విషయాలను పరిశీలిస్తుంటారు. షూటింగ్ ప్రదేశానికి సెల్‌ఫోన్లు అనుమతించరు. కానీ.. కొందరు చిత్రబృందం కళ్లుకప్పి ఫోన్ తీసుకెళ్తారు. ఒక ఫోన్ తనిఖీ సిబ్బందికి ఇచ్చి.. మరొకదాన్ని ఎవరికీ కనిపించకుండా షూటింగ్ స్పాట్‌కు తీసుకెళ్తారు. ఎవరికీ కనిపించకుండా ఫొటోలు తీస్తారు. లీక్ చేయాలని భావించినప్పుడు ఎన్నో అడ్డదారులు ఉంటాయి. దీని గురించి మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. రాజమౌళి ఎంతో రహస్యంగా తెరకెక్కిద్దాం అని ప్రయత్నించినప్పటికీ కొన్ని విజువల్స్ లీక్ అయ్యాయి. మనం కచ్చితంగా వీటికి అడ్డుకట్ట వేయాలి. ఇలాంటివి జరగకుండా ఎదుర్కోవాలి" అని నాని చెప్పారు.

ఇటీవల ఒడిశాలో షూటింగ్ జరుగుతోన్న సమయంలో మహేశ్‌కు సంబంధించిన కొన్ని విజువల్స్ బయటకు వచ్చాయి. చాలామంది షేర్, లైక్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై అప్రమత్తమైన చిత్రబృందం వెంటనే చర్యలకు దిగింది. నెటిజన్లు షేర్ చేసిన వీడియోలను తొలగించింది. ఆ ఘటనతో 'ఎస్ఎస్ఎంబీ 29' టీమ్ తదుపరి షెడ్యూల్ భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్టు సమాచారం. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో మహేశ్‌తో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంకా చోప్రా (%భాతీఅఖుఅఖు ఏఫ్రశీజూతీఖు%) తదితరులు పాల్గొన్నారు. ఇందులో ప్రియాంక కొన్ని యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలుస్తోంది.

# ఆ హీరోయిన్ అంటే ఎంత ఇష్టమో.. ఆమెను ఆరాధించా: నాని



తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాని ఎప్పుడూ ముందుంటారు. ఆయన నటించిన తాజా సినిమా 'హిట్ 3'. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా గడపుతున్నారు నాని. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన హీరోయిన్ గురించి చెప్పారు.

"నాకు శ్రీదేవి అంటే ఎంతో ఇష్టం. ఆమెను ఆరాధించాను. 'క్షణ క్షణం' సినిమా ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. లక్షల సార్లు చూడగలిగిన చిత్రమది. ఆమె అంత అందంగా ఎలా ఉన్నారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. ఆ సినిమాకే శ్రీదేవి అందాన్ని తెచ్చారు'' అని తెలిపారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో 'హిట్ 3', అజయ్ దేవ్‌గణ్ 'రైడ్ 2' ఒకే రోజు విడుదలవుతున్నాయి కదా.. పోటీ తప్పదా అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానమిచ్చారు. ''రైడ్ 2'కు ప్రాధాన్యమివ్వండి. అజయ్ సర్‌తో నాకు పోటీ లేదు. మీకు వీలుంటే 'హిట్ 3'ను థియేటర్‌లో చూడండి" అని చెప్పారు. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. నానికథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఇందులో నాని సరసన శ్రీనిధి శెట్టి ( నటించారు.

అభిమాని స్క్రిప్ట్ తీసుకున్న నాని..

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు నాని. తాజాగా ఆయన ఓ అభిమానిని ప్రోత్సహించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. 'హిట్ 3' ప్రమోషన్‌లో భాగంగా ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన ఓ అభిమాని తన వద్ద మంచి కథ ఉందని చెప్పారు. దీంతో నాని అతడిని స్టేజ్ పైకి పిలిచి మాట్లాడారు. కథకు సంబంధించిన స్క్రిప్ట్ పేపర్‌ను తీసుకున్నారు. తప్పకుండా దాన్ని చదివి రిప్లై ఇస్తానని చెప్పారు. "మిమ్మల్ని చూస్తుంటే సినిమాపై మీకున్న అభిమానం కనిపిస్తుంది. ఇలానే ఉండండి. ఏదో ఒకరోజు గొప్ప దర్శకుడు అవుతారు" అని ప్రోత్సహించారు. అతడిని ప్రేమగా హత్తుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# ఏడాది తర్వాత ఓటీటీలోకి హారర్ థ్రిల్లర్.. స్ట్రీమింగ్ ఎక్కడంటే


ǂ: నటి హన్సిక ప్రధాన పాత్రలో సబరి, గురు సరవనన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గార్డియన్'. హారర్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చింది. గతేడాది రిలీజ్ అయిన ఈ సినిమా తమిళంలో హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ చిత్రం తెలుగు వెర్షన్ ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.



ఆత్మ కథ చుట్టూ తిరిగే కథతో దీన్ని రూపొందించారు. కొందరి కారణంగా అన్యాయానికి గురైన ఓ యువతి (హన్సిక) ఆత్మగా మారుతుంది. వారిపై పగ తీర్చుకోవడానికి ఆ ఆత్మ ఆవహించిన యువతికి హీరో, హీరోయిన్లు సాయం చేస్తారు. అయితే ఆ యువతి ఎవరు? ఆమెకు జరిగిన అన్యాయం ఏంటనే కథాంశంతో 'గార్డియన్' తెరకెక్కింది. ఇందులోని విజువల్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సామ్ సీఎస్ అందించిన మ్యూజిక్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# నో ఎలా చెప్పాలో తెలిసేది కాదు

పాత్రల ఎంపికలో ఆచితూచి అడుగులేయాల్సిన సమయం వచ్చేసిందని అంటోంది కథానాయిక పూజా హెగ్డే ( కొన్నేళ్లుగా తెలుగులో ఈమె సందడి తక్కువైనా.. తమిళంలో మాత్రం వరుస అవకాశాలతో జోరు చూపిస్తోంది భామ. ఆమె, సూర్య జంటగా నటించిన చిత్రం 'రెట్రో' . కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా వచ్చే నెల 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజ.. తన సినీ ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.



"త్వరలో రాబోయే 'రెట్రో' సినిమా నన్ను పూర్తి భిన్నంగా చూపిస్తుంది. నా సామర్థ్యాన్ని పరీక్షించింది. యాక్షన్, డ్యాన్స్, భావోద్వేగాల కలయికతో రూపొందిన ఈ చిత్రం కచ్చితంగా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందనే నమ్మకంతో ఉన్నా. ఈ సినిమా దర్శకుడు మొదటి రోజు స్క్రిప్ట్ కోసం కలవబోతున్నప్పుడు.. నన్ను మేకప్ లేకుండా రమ్మని చెప్పారు. నాకు మేకప్ లేకుండా సహజంగా కనిపించే సినిమాల్లో పనిచేయడమంటే చాలా ఇష్టం. 'రాధే శ్యామ్' )సినిమాలో నా నటనలో భావోద్వేగాల్ని చూసి 'రెట్రో'కు సరిగ్గా సరిపోతానని నన్ను తీసుకున్నారట దర్శకుడు".

యోధుల కథల్లో నటించాలనుకుంటున్నా

"ఎన్నో విజయవంతమైన చిత్రాలు, వాణిజ్యపరమైన కథలలో భాగమయ్యాను. కానీ ఇప్పటి వరకు బయోపిక్‌లో నటించలేదు. నేను ఇంతక ముందు ఎప్పుడూ చేయని జానర్ ఇది. నాకు ప్రముఖ వ్యక్తుల జీవితాల్లో కంటే.. స్వాతంత్ర్య పోరాట యోధుల కథలలో భాగమవ్వాలని ఉంది. దీంతో పాటు క్రీడా నేపథ్య చిత్రాలలో కూడా నటించాలనుకుంటున్నా. వీటన్నింటితో పాటు మరిన్ని మహిళా ప్రాతినిధ్య కథలు.. స్ఫూర్తిదాయక చిత్రాలను తీసుకురావడానికి దర్శకనిర్మాతలు ప్రయత్నించాలని కోరుకుంటున్నా".

ఆ పరిస్థితుల నుంచి బయటికొచ్చేశా

''పదేళ్లకు పైగా చిత్రపరిశ్రమలో రాణిస్తున్న నాకు తమిళ పరిశ్రమ మొదటి చిత్రం ఇచ్చింది. తెలుగు సినిమా నన్ను నటిగా తీర్చిదిద్దింది. ఈ క్రమంలోనే హిందీలో వైవిధ్యమైన పాత్రల్ని ఎంచుకొనే అవకాశం వచ్చింది. ఈ ప్రయాణంలో ఎన్నో అనుభవాలు కొత్త పాఠాలు నేర్చుకున్నా. కానీ కెరీర్ ప్రారంభంలో నాకు ఎలా నో చెప్పాలో తెలియదు. కొంచెం అసౌకర్యంగా అనిపించినా సినిమా చేయడానికి అంగీకరించేదాన్ని. నా అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పడానికి భయపడేదాన్ని. ఇప్పుడా పరిస్థితుల నుంచి బయటికొచ్చేశాను. నేను పోషించగల పాత్రల్ని ధైర్యంగా ఎంచుకోగలుగుతున్నా. ఎంచుకున్న పాత్రలతోనే నేనెంటో తెలుసుకుంటున్నా. ఇంకా ఎన్నో తెలియని కథలలో భాగం కావాలనుంది".

అప్పుడే తృప్తి

''ఈ చిత్రపరిశ్రమలో నేనెంటో నిరూపించుకోవడానికి పోరాటే ఓ యోధురాలిని నేను. ఎంచుకున్న వృత్తిలో రాణించడానికి నేను చేయగలిగినదంతా చేస్తాను. సినిమాకు ప్రాణాలను కాపాడే శక్తి ఉందనేది నా అభిప్రాయం. ఓ రోజు మీ మనసు బాగాలేకపోవచ్చు. అలాంటి సమయంలో ఓ స్ఫూర్తిదాయకమైన సినిమా చూస్తే.. అది మీ ఆలోచనల్ని పూర్తిగా మార్చవచ్చు. నేను కూడా నా సినిమాల ద్వారా ఒక్క వ్యక్తిని ప్రేరేపించినా.. తృప్తిగా ఉంటుంది''.

భారత శక్తి



# మహా మెగ్నీషియం

మెగ్నీషియం గొప్ప పోషకం. ఇది గుండె లయ, కండరాల సంకోచాలు, రక్తపోటు అదుపు, ఎముక పుష్టి, శక్తిని పుట్టించటం వంటి 300కు పైగా అత్యవసర పనుల్లో పాలు పంచుకుంటుంది. అయినా చాలామందిలో మెగ్నీషియం మోతాదులు తక్కువగానే ఉంటుండటం గమనార్హం. దీన్ని తగినంత లభించేలా చూసుకోవటం పెద్ద కష్టమేమీ కాదు.



మెగ్నీషియం చాలా ఆహార పదార్థాలతో సహజంగానే లభిస్తుంది. వయసు, లింగ భేదాన్ని బట్టి మనకు సగటున రోజుకు 310 నుంచి 420 మి.గ్రా. మెగ్నీషియం కావాలి. అలాగని మరీ కొలుచుకొని పదార్థాలను తినాల్సిన అవసరమేమీ లేదు. మెగ్నీషియంతో కూడిన పదార్థాల ఎంపికలో కాస్త జాగ్రత్తగా ఉంటే చాలు.

గింజ పప్పులు, గింజలు: గింజ పప్పులు (నట్స్), గింజలు చిన్నవే గానీ మంచి పోషకాల గనులు. వీటిల్లో ప్రొటీన్లు, పీచు, ఆరోగ్యకర కొవ్వులతో పాటు మెగ్నీషియం వంటి ఖనిజాలూ దండిగా ఉంటాయి. సుమారు 30 గ్రాముల బాదంతో 80 మి.గ్రా., జీడిపప్పుతో 72 మి.గ్రా., వేరుశనగలతో 49 మి.గ్రా., గుమ్మడి గింజలతో 150 మి.గ్రా. మెగ్నీషియం లభిస్తుంది. చెంచాడు అవిసె గింజలు తీసుకుంటే 40 మి.గ్రా. అందినట్టే. అరకప్పు మొక్కజొన్న గింజలు తింటే 27 మి.గ్రా. లభిస్తుంది.

పప్పులు: పప్పు దినుసులూ తక్కువేమీ కాదు. కంది, పెసర, శనగ, మినప వంటి పప్పుల న్నింటిలోనూ మెగ్నీషయం బాగా ఉంటుంది. అరకప్పు ఉడికించిన శనగలతో 60 మి.గ్రా., అనపగింజలతో 40 మి.గ్రా. లభిస్తుంది.

పాలు, పెరుగు: పాలు, పెరుగు అనగానే క్యాల్షియమే గుర్తుకొస్తుంది. వీటిల్లో మెగ్నీషియం పాలూ ఎక్కువే. ఒక కప్పు పాలలో 27 మి.గ్రా., పావు కిలో పెరుగులో 42 మి.గ్రా. ఉంటుంది.

కూరగాయలు, ఆకు కూరలు: మెగ్నీషియం విషయంలో ముదురు రంగు ఆకు కూరలూ గొప్పవే. అరకప్పు ఉడికించిన పాలకూరతో 78 మి.గ్రా. లభిస్తుంది. అలాగే కూరగాయల్లో అరకప్పు బఠానీల్లో 31 మి.గ్రా., బంగాళా దుంపల్లో 48 మి.గ్రా. ఉంటుంది.

# బరువు తగ్గేందుకు వ్యాయామం, డైట్ సరిపోవు.. అది కూడా కావాలి..!

రానురాను సమాజంలో ఊబకాయుల సంఖ్య బాగా పెరిగిపోతోంది. ప్రతి 10 మందిలో ఒకరు ఊబకాయంతో బాధపడుతున్నారు. దాంతో శరీర బరువును తగ్గించుకునేందుకు చాలామంది, చాలా కసరత్తులు చేస్తుంటారు. రకరకాల ఆహార నియమాలు పాటిస్తుంటారు. అయినా బరువు తగ్గక అవస్థలు పడుతుంటారు. అయితే బరువు తగ్గేందుకు వ్యాయామం, డైట్ మాత్రమే సరిపోవని, వాటికితోడు కంటి నిండా నిద్రపోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



చాలినంత నిద్రపోతే శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారని నిపుణుల సూచిస్తున్నారు. నిద్రలేమి అనేది బరువు పెరగడానికి కారణమవుతుందంటున్నారు. నిద్రకు, బరువుకు మధ్య ఉన్న సంబంధం గురించి ఎన్‌మామి అగర్వాల్ అనే న్యూట్రిషనిస్ట్ తన ఇన్‌స్టా హ్యాండిల్ ద్వారా వెల్లడించారు. రోజూ వ్యాయామం చేసినా, బరువు పెరగడానికి కారణమయ్యే ఆహార పదార్థాలను దూరం పెట్టినా.. మీరు బరువు తగ్గడం లేదంటే అందుకు కారణం సరైన నిద్ర లేకపోవడమేనని అగర్వాల్ చెప్పారు.

నిద్రలేమి దుష్ప్రభావాలు 1. అధికంగా కొవ్వు నిలువ

న్యూట్రిషనిస్ట్ అగర్వాల్ చెప్పిన ప్రకారం.. నిద్రలేమి కారణంగా శక్తి ఉత్పత్తి కోసం కొవ్వు కరగడానికి బదులుగా ఒంట్లో పేరుకుపోతుంది. మీ శరీరం కొవ్వులను కరిగించే శక్తిని కోల్పోతుంది.

2. కార్టిసాల్ స్థాయిల పెంపు

నిద్రలేమి ఒంట్లో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) స్థాయిలు పెరిగేలా చేస్తుంది. ఒంట్లో కార్టిసాల్ స్థాయిలు ఎక్కువైతే బరువు తగ్గే ప్రక్రియకు ఆటంకం కలుగుతుంది. ఎందుకంటే కార్టిసాల్ ఎక్కువైతే మనం అవసరానికి మించి క్యాలరీలు తీసుకుంటాం. దాంతో బరువు పెరుగుతాం.

3. నిదాన జీవక్రియ రేటు

మనం తీసుకునే క్యాలరీలను కరిగించే శక్తి స్థాయినే జీవక్రియ రేటు అంటారు. జీవక్రియ రేటు ఎంత వేగంగా ఉంటే అంత సులువుగా బరువు తగ్గవచ్చు. నిద్రలేమి మన జీవక్రియ వేగాన్ని తగ్గిస్తుంది. దాంతో బరువు తగ్గడం చాలా కష్టతరం అవుతుంది.

# మధుమేహం లక్షణాలివి...

మధుమేహం ఇంటింటి సమస్యగా మారింది. ఇందులో కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించవు. దీంతో గ్లూకోజు కణాల్లోకి అంతగా వెళ్లదు. అప్పుడు రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరుగుతాయి. ఇది క్రమంగా గుండెజబ్బు, చూపు పోవటం, నాడులు దెబ్బతినటం వంటి తీవ్ర సమస్యలకూ దారితీస్తుంది. ఇటీవల మధుమేహం మీద అవగాహన పెరిగినా చాలామందిలో తీవ్రమయ్యేవరకూ బయటపడటం లేదు. ప్రతి ముగ్గురిలో ఒకరికి సమస్య ఉన్నట్టయినా తెలియటం లేదు. మధుమేహంలో మొదట్లో పెద్దగా లక్షణాలు కనిపించకపోవటమే దీనికి కారణం. సమస్య తీవ్రమవుతున్నకొద్దీ కొన్ని హెచ్చరికలు పొడసూపుతుంటాయి.




మొదట్లో: మధుమేహం ఎక్కువవుతున్నప్పుడు ముందుగా కనిపించే ప్రధాన లక్షణం అతిగా దాహం వేయటం. అలాగే నోరు ఎండిపోవటం, విపరీతంగా ఆకలి వేయటం, మూత్రం ఎక్కువగా రావటం, కొన్నిసార్లు గంటకోసారి మూత్రానికి వెళ్లటం, అసాధారణంగా బరువు తగ్గటం లేదా పెరగటం వంటివి కూడా కనిపిస్తాయి.

తర్వాతి లక్షణాలు: రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరుగుతూ వస్తున్నకొద్దీ తలనొప్పి, చూపు మసక బారటం, నిస్సత్తువ వంటివి తలెత్తుతాయి.

తీవ్ర సమస్యల్లో: చాలామందిలో ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీసేంతవరకూ మధుమేహం నిర్ధరణ కావటం లేదు. ఇలాంటివారిలో గాయాలు, పుండ్లు త్వరగా మానకపోవటం.. తరచూ మూత్రకోశ ఇన్‌ఫెక్షన్లు వస్తుండటం.. చర్మం.. ముఖ్యంగా గజ్జల్లో దురద పెట్టటం వంటి హెచ్చరికలు కనిపిస్తుంటాయి.

శృంగార ఆసక్తి తగ్గటం: మధుమేహంతో శృంగారం మీద ఆసక్తి తగ్గుతుంది. ఆడవారిలో యోని పొడిబారే అవకాశమూ ఉంది. మధుమేహంతో బాధపడుతున్న ప్రతి ముగ్గురిలో ఒకరికి ఏదో ఒక లైంగిక సమస్య ఉంటుండటం గమనార్హం. మగవారిలో 35 నుంచి 70% మందిలో కనీసం ఏదో ఒక స్థాయిలో స్తంభన లోపం కనిపిస్తుంటుంది.

కాబట్టి అధిక బరువు, బొజ్జ, అంతగా శ్రమ చేయకపోవటం, పొగ తాగే అలవాటు, కొవ్వు పదార్థాలు ఎక్కువగా తినటం, రక్తంలో కొలెస్ట్రాల్, ట్రైగిజరైడ్లు ఎక్కువగా ఉండటం వంటి మధుమేహ ముప్పు కారకాలు గలవారు అప్పుడప్పుడూ గ్లూకోజు పరీక్ష చేయించుకోవాలి. జబ్బును ముందుగానే గుర్తిస్తే ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవచ్చు.

# ఎలాంటి ఖర్చు లేకుండా శారీరక, మానసిక సమస్యలకు ఇలా చెక్ పెట్టేయొచ్చు

శారీరక ఆనందంతోపాటు మానసిక ఉల్లాసాన్ని అందించేది కళ. చక్కని సంగీతం హాయినిస్తుంది. అలాగే నృత్యం, చిత్రకళ, ఇతర లలిత కళలు మనిషి ఎదుగుదలకు దోహదం చేస్తాయి. జ్ఞానేంద్రియాలను ప్రేరేపించే ఈ కళలతో మనసుకు కూడా ప్రశాంతత చేకూర్చవచ్చంటున్నారు నిపుణులు. అందుకే వీటిని థెరపీలుగా కూడా ఉపయోగిస్తున్నారు. తద్వారా శారీరక, మానసిక సమస్యలకు చక్కని పరిష్కారం చూపుతున్నారు.



శ్రావ్యమైన సంగీతం వింటే తెలియకుండానే మనసు తేలికపడుతుంది. జర్నల్ ఆఫ్ మ్యూజిక్ థెరపీలో ప్రచురితమైన ఓ పరిశోధన ప్రకారం ఆందోళన, దీర్ఘకాలిక బాధలు, నొప్పుల నుంచి సంగీతంతో ఉపశమనం కలుగుతుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు నచ్చిన గాయకుల పాటలు వినడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది.

# హాట్ సమ్మర్‌లో మధుమేహులు ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవచ్చా..?



మండు వేసవిలో ఎండ వేడిమిని తట్టుకుని శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకునేందుకు పలు రకాల పానీయాలు తీసుకుంటారు. నీరు అధికంగా ఉండే పండ్లు, ఆహారాన్ని తీసుకునేందుకు మొగ్గుచూపుతుంటారు. వీటిలో ముఖ్యంగా తాజా పండ్ల రసాలను సమ్మర్‌లో ఆస్వాదించేందుకు ఇష్టపడతారు.

మధుమేహులు మాత్రం ఫ్రూట్ జ్యూస్‌ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. అయితే అలాగని మధుమేహులు వేసవిలో ఫ్రూట్ జ్యూస్‌ల జోలికి వెళ్లకుండా ఉండాల్సిన అవసరం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఏ జ్యూస్‌లను మధుమేహులు తీసుకోవాలి..ఏయే జ్యూస్‌లకు దూరంగా ఉండాలనే వివరాలను డైటీషియన్ శ్వేతా పాంచాల్ తన ఇన్‌స్టాగ్రాం పేజ్‌లో ఓ వీడియోలో వెల్లడించారు.

మధుమేహంతో బాధపడేవారు అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన మ్యాంగో జ్యూస్, వాటర్‌మెలన్ జ్యూస్, చెరకు రసం తీసుకోరాదని చెప్పారు. అయితే శరీరానికి తక్షణ శక్తిని అందించడంతో పాటు ఆరోగ్యానికి మేలు చేసే కొబ్బరి నీళ్లు, ఫ్రూట్ కూలర్స్, సబ్జా వాటర్, నిమ్మరసం వంటివి మధుమేహులు నిరభ్యంతరంగా తీసుకోవచ్చని ఆమె వివరించారు.

# రోజూ సోంపును ఇలా తీసుకుంటే మధుమేహం సులువుగా అదుపులోకి..!

మధుమేహం, అధిక రక్తపోటు సమస్యలు ఈ మధ్య కాలంలో బాగా పెరిగిపోయాయి. ఒకప్పుడు వయసు పైబడిన వారికి మాత్రమే దీర్ఘకాలిక వ్యాధులు వచ్చేవి. కానీ ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి మధుమేహం, బీపీ సమస్యలు వస్తున్నాయి. పది మందిలో నలుగురికి మధుమేహం వస్తోంది. ఈ మధుమేహం ఎక్కువైతే ప్రాణాంతకంగా మారుతుంది. మన శరీరంలోని అవయవాలను ఒక్కొక్కటిగా దెబ్బతీసి చివరకు ప్రాణాలను హరిస్తుంది.



అయితే ఒకసారి షుగర్ వచ్చిందంటే ఇక తగ్గించుకోవడం చాలా కష్టమని అనుకుంటారు. కానీ అది తప్పు. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆహార నియమాలు పాటిస్తే పూర్తిగా తగ్గించులేకోయినా అదుపులో మాత్రం ఉంచుకోవచ్చు. మధుమేహాన్ని సోంపు బాగా కంట్రోల్ చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి సోంపును ఎలా తీసుకోవాలో చూద్దాం..

సోంపు నీళ్లు

సోంపు వాటర్‌తో డయాబెటిక్‌ను అదుపులో పెట్టుకోవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో పెట్టడానికి క్రమం తప్పకుండా సోంపు వాటర్ తాగాలి. ఒక టేబుల్ స్పూన్ సోంపును ఒక గ్లాస్ నీటిలో కలుపుకుని తీసుకోవాలి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు సోంపు వాటర్ రెడీ చేసి పెట్టుకుని, ఉదయాన్నే పరిగడుపున తాగాలి. నీళ్లలో నానిన సోంపును కూడా నమిలి మింగేయాలి. ఇలా నిత్యం చేస్తే కచ్చితంగా షుగర్ కంట్రోల్ అవుతుంది.

సోంపు టీ

సోంపును నీటిలో కలిపి తాగడం ఇష్టంలేని వాళ్లు దాన్ని టీ రూపంలో కూడా తీసుకోవచ్చు. ఒక గ్లాస్ నీటిని వేడిచేసి అందులో ఒక చెంచా సోంపు వేయాలి. అనంతరం దాన్ని ఫిల్టర్ చేసుకుని వేడివేడిగా ఉన్నప్పుడే తాగేయాలి. రోజు ఇలా చేస్తే మధుమేహం అదుపులోకి రావడం ఖాయం.

సోంపును నేరుగా తినడం

చాలా మందికి సోంపు తినడం అలవాటే. షుగర్ ఉన్న వాళ్లు సోంపు తింటే త్వరగా అదుపులోకి వస్తుంది. రోజులో నాలుగు సార్లు ఏదైనా తిన్న తర్వాత సోంపును నమిలి మింగాలి. ఇలా తరచూ చేస్తే కచ్చితంగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దాంతో పాటే రక్తంలో షుగర్ స్థాయిలు కూడా కంట్రోల్ అవుతాయి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy